అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 17-09-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 209 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

21న హైదరాబాద్‌లో ఏచూరి సంస్మరణ సభ

రాఘవులు, రేవంత్‌రెడ్డి, కేటీఆర్, కూనంనేని, తమ్మినేని, కోదండరామ్ హాజరు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను ఈనెల 21న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్వహించనుంది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12న అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఏచూరి తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మరణం జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకు, ... 13లో



మహిళా భద్రతపై ప్రజాచైతన్యం పెంచాలి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వివరాలు 13లో



తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లు

వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్: తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లను సోమవారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం- సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖపట్నం, సికింద్రా బాద్ - విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పుడు దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును ప్రారంభించారు. ఇది విశాఖపట్నం నుంచి ప్రయా ణించే నాలుగో రైలు. రాయ్‌పూర్-విజయనగరం ... 5లో



తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహమా?

కేటీఆర్ ఆగ్రహం

నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలకు పిలుపు

వివరాలు 5లో



అక్టోబర్‌లో కొత్త రేషన్‌కార్డులు

హెల్త్‌కార్డులు కూడా అర్హతను ఖరారు చేసేందుకు త్వరలోనే మరో భేటీ : క్యాబినెట్ సబ్ కమిటీ

వివరాలు 5లో

చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

దేశంలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యుడు రాజీవ్‌గాంధీ

మాజీ ప్రధాని విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

తొలగిస్తామనేటోళ్ల ఫామ్‌హౌస్‌ల్లో జిల్లేళ్లు మొలిపిస్తామని హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశ సమగ్రత కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నెహ్రూ చరిత్ర తెలియని వారు ఆ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడు తున్నారని చెప్పారు. త్యాగం అంటే.. దేశం కోసం ప్రాణాలు త్యజించటం, అవకాశం వచ్చినా వదులుకుని మేధావులను ప్రధానమంత్రిని చేయటం అని సీఎం అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుటుంబ సభ్యులకు పదవులివ్వటం, కోట్లు సంపాదించటం త్యాగమెలా అవుతుందని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. రాజకీయాలు మాట్లాడేందుకు వేదిక కాకున్నా.. కొంత మందికి త్యాగం అంటే ఏమిటో చెప్పాల్సిన అవసరముందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. గడీల్లో గడ్డిమొలిపిస్తామని తెలంగాణ సాయుధ పోరాట సమయం లో చాకలి ఐలమ్మ అన్న మాటలను గుర్తు చేస్తూ .. ఫామ్‌హౌస్‌ల్లో జిల్లేళ్లు మొలిపించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించబోరని హెచ్చరించారు. పదేండ్లు అధికారంలో ఉండి వేల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, శత్రు దుర్భేధ్యమైన ప్రగతి భవన్, సచివాలయం, లక్షల కోట్లతో మేడిగడ్డ కట్టిన కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసే జిమ్మేదారి తనదేనని సీఎం చెప్పారు. నీడనిచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపునకు కూడా పోని దుర్మార్గుడు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు యూనివర్సిటీకి త్వరలోనే సురవరం ప్రతాపరెడ్డి పేరు



రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

పెడతామన్నారు. గ్రామాల్లో గడబిడ చేసేందుకు మిడతల దండు వస్తోందనీ, వాటిని పొలిమేరలు దాటించి తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గాడిదలకు, సన్నాసులకు గాంధీల ... 5లో

నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తం

ట్యాంక్ బండ్‌తో పాటు చెరువుల వద్ద నిఘా పెంచండి

పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణేశ్ నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. వినాయక నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై సోమవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. ట్యాంక్ ... 5లో



నేడు కేజ్రీవాల్ రాజీనామా

సాయంత్రం 4.30 గంటలకు ముహూర్తం ఖరారు

లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అపాయింట్‌మెంట్ కోరిన ఢిల్లీ సీఎం

ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీ

నేడు ఆప్ శాసనసభాపక్ష సమావేశం

ఈ భేటీలో సీఎం పేరు ఖరారు

కేజ్రీవాల్ బాటలోనే మనీశ్ సిసోడియా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయం వేడెక్కింది. అక్కడ అధికార ఆప్ రాజకీయాలు చకచకా మారుతున్నాయి. నేడు అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అపాయింట్‌మెంట్ కోరారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కలుసుకునేందుకు ఎల్జీ అనుమ తించినట్టు 'ఆప్' వెల్లడించింది. ఈ సమయంలోనే తన రాజీనామాను కేజ్రీవాల్ సమర్పించనున్నారు. దీంతో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. కాగా, ఎన్నికల వరకూ పార్టీ నేతల్లో ఒకరిని ముఖ్యమంత్రిని చేయనున్నట్టు పార్టీ సమావేశంలో కేజ్రీవాల్ వెల్లడించిన నేపథ్యంలో ఇందుకు సోమవారం నాడు కసరత్తు జరిగింది. కేజ్రీవాల్‌ను ఆప్ సీనియర్ నేతలు ... 13లో



ఏచూరికి నివాళి అర్పిస్తున్న ఎస్. వీరయ్య, తదితరులు

సెప్టెంబర్ 17 వారసులు కమ్యూనిస్టులే

ఆ పోరాట స్ఫూర్తిని ఈ తరం కొనసాగించాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సెప్టెంబర్ 17కు వారసులు కమ్యూనిస్టు లేనని, సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని, ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరంపై ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఎర్రజెండాను భుజాన వేసుకుని పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ ... 13లో



వివరాలు 5లో

సమర్థవంతమైన ఆదేశాలు జారీ చేయాలి

కోల్‌కతా హత్యాచారంపై సీజేఐకు ప్రముఖులు, సంస్థల లేఖ



వివరాలు 13లో

షాంఘైను తాకిన బెబింకా

వణుకుతున్న ఆర్థిక నగరం

75ఏండ్ల తర్వాత తీవ్ర తుఫాన్ ఇదే



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసింది సాయుధ పోరాటమే

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ మండలం అప్పాజిపేటలో పీఎన్ఎం శౌర్యయాత్ర

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

వెట్టి చాకిరీ నుంచి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులను స్మరిస్తూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్యయాత్ర ఆదివారం రాత్రి నల్ల గొండ జిల్లా నల్లగొండ మండలం అప్పాజి పేట గ్రామానికి చేరింది. సమరయోధులు ఎర్రబోతు రామిరెడ్డి స్థూపం వద్ద అరుణాంజలి ఘటించి.. ప్రదర్శనగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బహిరంగ ...13లో


ప్రాణాలు తీస్తున్న కాలుష్యం

లంగ్ క్యాన్సర్‌కు అదీ కారణమే | ధూమపానం అలవాటు లేని వారికీ సోకుతోంది

ధూమపాన ప్రియులకు లంగ్ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంటుందని పలు అధ్యయనాలు ఇప్పటికే హెచ్చరించాయి. పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని, అది మరణానికి దారితీస్తుందని చెబుతున్నాయి. అయితే దేశంలో లంగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారిలో సుమారు యాభై శాతం మందికి పొగ తాగే అలవాటే లేదట. ప్రస్తుత కాలంలో కాలుష్యం కారణంగానే ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని నిపుణులు తేల్చేశారు.

పట్టణాలలో పరిస్థితి మరింత దారుణం

యువతనూ వదలని భూతం



న్యూఢిల్లీ : మన బంధువులో, స్నేహితులో సిగరెట్ వెలిగించగానే మనకు ఠక్కున గుర్తొచ్చేది లంగ్ క్యాన్సర్. 'సరదా సరదా సిగరెట్టు. ఇది దొరలు తాగు బల్ సిగరెట్టు' అంటూ వారు గుప్పుగుప్పుమని పొగ వదులుతూ పాడుతుంటే మనకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయి. ప్రాణాంతకమైన సిగరెట్లు తాగవద్దని, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వారిని వేడుకుంటాము. సిగరెట్ ప్యాకెట్ పైన కూడా 'స్మోకింగ్ కిల్స్' అనే చిహ్నం కనిపిస్తుంది. ప్రజల చేత ధూమపానం అలవాటును మాన్పించడానికి ఇదో ప్రయత్నంగా చెప్పవచ్చు. అయితే పొగాకు వినియోగించనంత మాత్రాన ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకదా? అని ప్రశ్నిస్తే అదేం లేదన్న సమాధానం వస్తుంది. దేశంలో లంగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 40-50 శాతం మంది రోగులకు ధూమపానం అలవాటే లేదని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇవీ కారణాలు

పొగాకు వినియోగంతో పాటు లంగ్ క్యాన్సర్‌కు కాలుష్యం కూడా కారణమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) తెలిపింది. ధూమపానం అలవాటు లేని వారికి లంగ్ క్యాన్సర్ సోకడానికి వాయు కాలుష్యం ప్రధాన కారణమని చెబుతోంది. లాన్సెట్‌లో ఇటీవల ప్రచురితమైన ఓ నివేదిక ప్రకారం పట్టణ ప్రాంతాలలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది. పని ప్రదేశంలో... ముఖ్యంగా తలుపులు బిగించిన గదిలో పని చేసే వారిలో ఆస్బెస్టాస్, క్రోమియం, ఆర్సెనిక్, బొగ్గు ఉత్పత్తులు ఊపిరి తిత్తుల క్యాన్సర్‌కు కారణమవు తున్నాయని ఆ అధ్యయనం తెలిపింది. జన్యుపరమైన లక్షణాలు, హార్మోన్ల పరిస్థితి కూడా ధూమపానం అలవాటు లేని వారిలో లంగ్ క్యాన్సర్‌కు కారణమవుతున్నాయని ముంబయిలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ వనితా నోరోన్హా, డాక్టర్ కుమార్ ప్రభాష్ తెలిపారు.

తెలియకుండానే చంపేస్తుంది

అధ్యయన రచయితలలో ఒకరైన డాక్టర్ తరిణి పి సాహూ మాట్లాడుతూ ధూమపానం ... 13లో

పెరుగుతున్న కేసులు... మరణాలు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్-నేషనల్ క్యాన్సర్ ప్రోగ్రామ్ (ఐసీఎంఆర్-ఎన్‌సీఆర్‌పీ) ప్రకారం 2020లో మన దేశంలో 13.92 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 2021లో 14.26 లక్షలు, 2022లో 14.97 లక్షల కేసులు వచ్చాయి. క్యాన్సర్ బారిన పడి 2020లో 7.7 లక్షలు, 2021లో 7.89 లక్షలు, 2022లో 8.08 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

యువతలో సైతం...

సాధారణంగా వృద్ధులకు లంగ్ క్యాన్సర్ ఎక్కువగా సోకుతుంది. అరవై ఐదు సంవత్సరాల వయసు దాటిన వారిలో ఈ వ్యాధి బయటపడుతుంటుంది. అయితే 30, 40 సంవత్సరాల వయసున్న వారిలోనూ లంగ్ క్యాన్సర్ కేసులు పెరుగడం ఆందోళన కలిగిస్తోంది. లంగ్ క్యాన్సర్‌కు ధూమపానం ప్రధాన కారణం అయినప్పటికీ ప్రస్తుత కాలంలో కాలుష్యం కూడా దోహదపడు తోందని కటక్‌లోని ఆచార్య హరీష్ పీజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రౌత్రాయ్ తెలిపారు. ముందుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చునని, లేకుంటే అంతిమ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.



సౌర విప్లవంలో సువర్ణ అధ్యాయం సృష్టిద్దాం

అయోధ్య సహా 16 సౌర విద్యుత్ నగరాలు

అంతర్జాతీయ పునర్వినియోగ ఇంధన సమావేశంలో ప్రధాని మోడీ

గాంధీనగర్ : 21వ శతాబ్దపు చరిత్రను లిఖించే సమయంలో సోలార్ రంగంలో భారత్ సాధించబోయే విప్లవం స్వర్ణ అధ్యాయమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. గాంధీనగర్‌లో గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్‌పో (ఆర్‌ఇ-ఇన్వెస్ట్ 2024) 4వ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్‌ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు 140కోట్ల మంది భారతీయులు ప్రతిన బూనారన్నారు. దేశం సత్వర పురోగతిని సాధించేందుకై మూడో సారి అధికారంలోకి వచ్చిన ... 5లో



2035 నాటికి 40 వేల మెగావాట్ల

గ్రీన్ పవర్ ఉత్పత్తి

దానికోసం సమగ్ర ఇంధన విధానం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి : డిప్యూటీ సీఎం భట్టి 5లో..

ప్రజాపాలన దినోత్సవంలో ఎందుకు పాల్గొనరు?

- బీజేపీకి కాంగ్రెస్ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవంలో ఎందుకు పాల్గొనరని బీజేపీని కాంగ్రెస్ ప్రశ్నించింది. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్‌ను దేశంలో విలీనం చేసిన రోజని గుర్తుచేశారు. ఆ రోజు రాజుల పాలన ముగిసి ప్రజా పరిపాలన మొదలైందనీ, అందుకే అందుకే సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం జరపాలని నిర్ణయించారని తెలిపారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహించబోయే ప్రజా పాలన దినోత్సవంలో హాజరుకావాలని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా, గజేంద్ర షెఖావత్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కూడా హాజరుకావాలని లేఖ రాశారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సిగ్గులేకుండా రాలేమని చెబుతున్నారని మల్లు రవి విమర్శించారు.

19న ఒక రోజు సమ్మె

- టీవీవీపీ కమీషనర్ కార్యాలయం ముట్టడి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీవీవీపీ ఆస్పత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతాల కోసం ఈనెల 19న ఒక రోజు సమ్మె నిర్వహించి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తెలిపింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, నరసింహ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్టు కార్మికులకు నాలుగు నుంచి ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని వారు తెలిపారు. ఈ నెల 10న ఆస్పత్రుల్లో ఒక గంట ధర్నా నిర్వహించి నిరసన తెలిపినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో ఒక రోజు సమ్మెకు వెళ్తున్నట్టు వారు తెలిపారు.

రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె పి.వివేకానంద

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తొమ్మిది నెలల పాలనలో విపక్షాలపై భౌతిక దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై తమ కార్యకర్తలే దాడి చేశారని సీఎం స్వయంగా ప్రకటించడం చూస్తుంటే రాష్ట్రంలో ఎలాంటి భయానక వాతావరణం ఉందో అర్థమౌతుందని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత పది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరామనీ, మాకు సమాధానం చెప్పలేక అరికెపూడి గాంధీని ఉసికొల్పారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో వరద భాదితులను పరామర్శించేందుకు వెలితే కాంగ్రెస్ గుండాలను పంపి దాడులు చేశారని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడిని హత్య చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం చేసిన వ్యాఖ్యలపై డీజీపీ,హెూం సెక్రటరీ స్పందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తన ఇంటిపై జరిగిన దాడి విషయంలో న్యాయం జరగక పోతే రాష్ట్రపతిని కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తామని చెప్పారు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుతున్నారని సమస్యను పక్కదారి పట్టించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బెదిరింపు కాల్స్ వస్తున్నాయనీ, తనకేమైనా జరిగితే సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

- కమిషనర్ ఆమ్రపాలి
- ప్రజలు రోడ్లపై కలర్ పేపర్లు వేయొద్దని సూచన
- నెక్లెస్ రోడ్డులో పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ నిమజ్జనానికి విచ్చేస్తున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిమజ్జన కార్యక్రమం లో శానిటేషన్, ఇంజినీరింగ్, యూబీడీ, యూసీడీ విభాగాల సిబ్బందితో కలిపి మొత్తం 15 వేల మంది మూడు షిఫ్టులలో 24 గంటలపాటు సేవలందిస్తారని తెలిపారు. నగర వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు, కమాండ్ కంట్రోల్ రూంలో అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారులతో మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నట్టు చెప్పారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నగర వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువులలో నిమజ్జనాలకు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇప్పటి వరకు 468 క్రేన్‌లు ఏర్పాటు చేసినట్టు వివరించారు. వినాయకులను నిమజ్జనానికి తీసుకు వచ్చేటప్పుడు కలర్ పేపర్లు వెదజల్లడం వల్ల, వాటిని శుభ్రం చేయడానికి శానిటేషన్ సిబ్బందికి ఇబ్బందిగా మారుతుందని, అందువల్ల ఎవరూ కలర్ పేపర్లను రోడ్లపై వేయొద్దని సూచించారు.

డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్, విద్యుత్, యుబిడీ, స్థానిక పోలీస్, ఉత్సవ కమిటీ సభ్యులతో కమిటీలు వేసి ఊరేగింపునకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ప్రజలను కోరారు.

మతకోణంలో చూడొద్దు

- సెప్టెంబర్ 17 వాస్తవాలు విస్మరించొద్దు : ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబర్ 17 విలీన ప్రక్రియను మతకోణంలో చూడొద్దని టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలా చూసేవారు ముస్లింల నుంచి హిందువుల విముక్తిగా ప్రచారం చేస్తూ గంగా- జమున తహజీబ్ జీవన సంస్కృతితో సాగుతున్న తెలంగాణలో మతచిచ్చు రగల్చడానికి యత్నిస్తున్నారని విమర్శించారు. ఈ దృక్పథం సరైంది కాదని స్పష్టం చేశారు. ప్రాతినిధ్య ప్రభుత్వం కోసం, ఫ్యూడల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాలు లేకుండా విలీనాన్ని ఊహించలేమని తెలిపారు. ప్రజా పోరాటాలతో బలహీనమైన నిజాం రాచరిక పాలన అంతం కావటానికి పోలీసు చర్య దోహదపడిందని తెలిపారు. పోలీసు చర్యతో బలహీనమైన నిజాం పాలన సులభంగా కూలిపోయి దేశంలో విలీనమైన తుది ఘట్టం ముఖ్యమైనదని చెప్పారు. ఇందుకు దారితీసిన పరిస్థితులను మరచిపోవద్దని కోరారు. విలీన దినాన్ని జరుపుకోవడమంటే ప్రజాసామ్యం కోసం ప్రజలు చేసిన పోరాట సంప్రదాయాన్ని కొనసాగించడం తప్ప వేరొకటి కాదని గమనించాలని సూచించారు. ప్రజలు కోరుకున్న ప్రజాస్వామిక పాలన, ప్రజాస్వామిక సమాజ లక్ష్యాలు విలీనంతో సంపూర్ణంగా నెరవేర లేదని స్పష్టం చేశారు. అందుకోసం కృషి చేయవలసిన అవసరాన్ని విలీన దినం గుర్తు చేస్తున్నదని గమనించాలని పేర్కొన్నారు. నాటి నైజాం పోరాటంతో పాటు సీమాంధ్ర పాలకుల దోపిడీపై జరిగిన పోరాటం కోరుకున్న ప్రజాస్వామ్య తెలంగాణ సాధన లక్ష్యంగా ముక్తగొంతుతో ఎలుగెత్తి చాటుదామని పిలుపునిచ్చారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో పోలియో వ్యాక్సినేషన్‌ను రద్దు చేసిన తాలిబన్ : డబ్ల్యుహెచ్ఓ

దుబాయ్ : ఆఫ్ఘనిస్తాన్‌లో పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను తాలిబన్ రద్దు చేసిందని ఐక్యరాజ్య సమితి సోమవారం వెల్లడించింది. పోలియో విస్తరించే ముప్పు ఎక్కువగా వున్న దేశాల్లో ఒకటి ఆఫ్ఘనిస్తాన్ కాగా రెండవది పాకిస్తాన్. ఇక్కడ వ్యాప్తిని నిలుపు చేసేందుకు ఎన్నడూ చర్యలు తీసుకోలేదు. సెప్టెంబరులో ఇమ్యూనైజేషన్ ప్రచారం చేపట్టాల్సి వున్న నేపథ్యంలో ముందుగానే ఐక్యరాజ్య సమితి సంస్థలకు ఈ విషయాన్ని తెలియచేశారు. ఎందుకు రద్దు చేశారో కారణాలు వెల్లడించలేదు. దీనిపై వ్యాఖ్యానించడానికి తాలిబన్ ప్రభుత్వ అధికారులెవరూ అందుబాటులోకి రాలేదు. ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్లు వేసే కార్యక్రమానికి బదులుగా మసీదుల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని యోచిస్తోందన్నారు.

ప్రజానాయకులను ప్రభుత్వం ఆదరించాలి

- బీఎన్, ఓంకార్ స్మారక స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలి : ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాపాలన అంటే ప్రజానాయకులను ప్రభుత్వం ఆదరించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ కార్యక్రమం జరుగుతున్నదని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఫిరాయింపులు చేసి వీధి రౌడీల్లా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారిని ఆదరించడం ప్రజాపాలన అనిపించుకోదని పేర్కొన్నారు. భారీ వర్షాలతో వరద బాధితులు, అధిక ధరలు, నిరుద్యోగం, విష జ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పంటలు దెబ్బతిని రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యలపై కేంద్రీకరించి పనిచేయకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. భీంరెడ్డి నర్సింహారెడ్డి (బీఎన్), మద్దికాయల ఓంకార్ స్మారక స్మృతి చిహ్నాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఆర్ఎస్పీ రెండో దశకు బీఎన్ పేరు పెట్టాలని కోరారు. వరంగల్-నర్సంపేట రహదారికి, మెడికల్ కాలేజీకి, స్టేడియానికి ఓంకార్ పేరు పెట్టాలని సూచించారు.

---

kotak® కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కోటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/ వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టయ్యారు మరియు ఫలితంగా బకాయి మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీపడిన బకాయిలను తిరిగిచెల్లించుటకు/ క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలవేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.
దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/ తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది: 26 సెప్టెంబర్-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత బ్రాంచ్ ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచ్ పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2647180	జియా లాల్ యాదవ్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	10.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3016084	పెద్దపల్లి అర్జున్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	29.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3234651	అదూరి దేవరాజు	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	10.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN3299001	అరుమిల్లి సునీల్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	52.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3107087	బండి యాదలక్ష్మి	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	204.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN2848326	బానోతు రాజు	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	19.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2832217	భరత్ నారాయణ బి	తెలంగాణ	హైదరాబాద్	బకాన్ బిల్డింగ్	9.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3296944	భూక్య నరేష్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	9.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN3153130	బొగడమీది సౌజన్య	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	54.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3289722	బొల్లెద్దు అరుణోదయ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	26.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN2889458	బొంగోని శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	15.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2890824	బొంగోని శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	102.20	26-09-2024 : తేదీనతర్వాత
GLN2896588	బొంగోని శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	52.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3040869	బొట్ల విజయ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	25.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3070350	సిహెచ్ సీత రాంరెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	117.20	26-09-2024 : తేదీనతర్వాత
GLN2904418	చంబులే బాలాజీ	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	31.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN3049365	చెరిపెల్లి విజయ్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	48.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3230827	చింత రాజ రాజేశ్వరి	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	72.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN2963041	దామెన సవిత	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	63.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3100693	ధర్మారెడ్డి అన్నపు రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	16.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2925578	దినేష్ కుమార్ సిర్వి	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	30.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3302603	డొంగ సందీప్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	74.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2893359	దుర్గ వర ప్రసాద్ గోరు	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	44.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN3048161	దుర్గ వర ప్రసాద్ గోరు	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	26.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3304286	ఇల్లందుల సతీష్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	22.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3239660	గండికోట జయమ్మ	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	40.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3187151	గేదెల శ్యామసుందర శ్యామసుందరరావు	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	22.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2777430	గొస్కుల రాజు	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	60.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3270885	హెచ్ రమాదేవి	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	17.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN3270851	హెచ్ రమాదేవి	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	25.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN3301448	హెచ్ రమాదేవి	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	34.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2985406	ఇఫ్తియాక్ ఉర్ రెహ్మాన్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	123.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3303059	జె కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	9.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN3216769	కె నర్సింహ్మా రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	మహబూబ్‌నగర్	26.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2799644	కంబాలపల్లి కవిత	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	117.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3056718	కంకనాల వెంకట రాంరెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	37.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN2816586	కంకిపాటి పవన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	16.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN3261358	కరంజా బ్రహ్మం	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	20.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3318991	ఖాజా ఫైసల్ ఉద్దీన్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	43.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3304103	కొమ్మిరెడ్డి మల్లేష్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	29.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3245226	కుంచనపల్లి అమర నాగేశ్వర రావు	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	258.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN3129307	లకావత్ వెంకన్న	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	12.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN3238881	మల్యాద్రి రాఘవేందర్	తెలంగాణ	హైదరాబాద్	మహబూబ్‌నగర్	70.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN2844168	మాలోతు సుమన్	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	47.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3050765	మాలోతు సుమన్	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	51.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2941791	మామిండ్ల నాగరాజు	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	31.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2933227	మంద రమణ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	44.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3321983	మదతీక్ పాషా	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌విఎస్ రోడ్	11.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2922001	మహ్మద్ జైనుద్దీన్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	116.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3283804	మహ్మద్ ముజ్తబా కమల్	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	56.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3109408	మహ్మద్ ముస్తాక్ అహ్మద్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	45.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3103716	ముద్దంగుల హనుమయ్య	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	24.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN3129943	ముద్దంగుల హనుమయ్య	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	52.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3250745	మున్నూరు సాయి	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	19.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN3177979	మైపాటి సునీత	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	108.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3047007	నాయుడు నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	16.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3072410	నాయుడు నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	16.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3190607	నల్లా సుధాకర్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	683.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3190775	నల్లా సుధాకర్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	411.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN3190664	నల్లా సుధాకర్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	521.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3201684	నెలటూరి బ్రహ్మానంద రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	23.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2771583	నెనావత్ శోభ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	26.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2770732	నూకపల్లి శ్రావణి	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	20.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3100245	పి భార్గవ్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	72.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN2186550	పి రామకృష్ణ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	37.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3206414	పల్లె సర్వయ్య	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN2928011	పాముయ్య గారి వెంకటయ్య గౌడ్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	27.20	26-09-2024 : తేదీనతర్వాత
GLN2984443	పాముజాల శ్రీనివాసులు	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	35.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3036539	పందిళ్లపల్లి ఉమేష్ కుమార్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	40.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3194210	ప్రసన్న లక్ష్మి అడుసుమల్లి	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	116.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN2806810	ప్రవీణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	77.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN2764771	రాఘవేందర్ మదువథ	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	40.20	26-09-2024 : తేదీనతర్వాత
GLN3293772	రాకేష్ కుమావత్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	51.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3126878	రామినేని శిరీష	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3296028	రేకాందర్ శ్రీనివాస్ రావు	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	311.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3202049	సద్దాం అన్సార్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	5.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN2870963	సకీనా అహ్మద్ హుస్సేన్ నజాఫీ	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	33.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3108947	సామన శ్రీనివాసు	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	19.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3070480	షేక్ శ్రీను బాషా	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	24.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2836616	శేరి యాదయ్య	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్ర సర్కిల్	30.80	26-09-2024 : తేదీనతర్వాత
GLN3137419	సోమల్ వినోద్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్	21.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3327154	సోము అనిల్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	134.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3207246	శ్రీరంగపురపు నాగ వెంకట అశోక్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	171.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2836838	సుదనబోయిన నర్సింహ్మా	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	11.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN3012655	తలారి నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	17.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN3286121	తాటిమేని హరీశ్వర్	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	67.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3286136	తాటిమేని హరీశ్వర్	తెలంగాణ	హైదరాబాద్	సుబేదారి	74.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN2946574	తాళ్ళ లక్ష్మణ్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	69.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2918920	తన్నీరు శ్రీనివాస్ అజయ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	16.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3320124	తొగరు రాజ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	హుజూరాబాద్	61.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN3151370	తోట అశోక్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	6.10	26-09-2024 : తేదీనతర్వాత
GLN3042431	టివిఎస్‌వి లక్ష్మీ నారాయణ	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	29.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN3171120	తుమ్మల రాజు	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	30.90	26-09-2024 : తేదీనతర్వాత
GLN2771284	వడ్రేపు ప్రసాద్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.20	26-09-2024 : తేదీనతర్వాత
GLN3195669	వల్మే విజయ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బకాన్ బిల్డింగ్	29.70	26-09-2024 : తేదీనతర్వాత
GLN3241869	వందన కులకర్ణి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	63.00	26-09-2024 : తేదీనతర్వాత
GLN3004823	వరకూటి స్నేహలత	తెలంగాణ	హైదరాబాద్	ఎఎస్ రావు నగర్	45.50	26-09-2024 : తేదీనతర్వాత
GLN3026781	వేగేశ్న నాగరాజు వర్మ	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	125.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN2773754	యర్ర వెంకటేశ్వర రావు	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	10.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN3104630	యెదకులపల్లి పవన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	20.30	26-09-2024 : తేదీనతర్వాత
GLN2786900	యెండ్లూరి శ్రీదేవి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	124.60	26-09-2024 : తేదీనతర్వాత
GLN2786990	యెండ్లూరి శ్రీదేవి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	130.40	26-09-2024 : తేదీనతర్వాత
GLN2789618	యెండ్లూరి శ్రీదేవి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	43.70	26-09-2024 : తేదీనతర్వాత

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతో పాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరులందరూ కోరబడుచున్నారు. బిడ్డరులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేదీ/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్: 9700699936

Dr.Reddy's

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

S No.	Folio No.	Name of the Shareholder	Certificate No(s).	No. of Shares	Distinctive Nos. From - To
1	C00126*	Chandrakant Bhanu Savant	26489	1000	94419649-94420648
2	M00901*	Mritunjay Singh, Rekha Singh, D K Singh	20673	128	77298210-77298337
3	K00460*	Kiran Goyal, Sauni Ram Gupta	6477	56	54642163-54642218
			18999	56	76986276-76986331
4	S01585*	Suresh Jhamvar	21086	62	77409881-77409942
5	S08562**	Suresh Jhamvar	222675	20	26462509-26462528
			222676	10	26462529-26462538
			222677	1	26462539-26462539
6	L00357**	Lata Chandwani Santosh Chandwani	18451	15	1427866-1427880
			47911	25	3105888-3105912
			37873	45	2264364-2264408
			29179	15	1883291-1883305

*Shares of Rs.5/- face value **Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 16-09-2024

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary, Compliance Officer and Head - CSR

Dr. REDDY'S LABORATORIES LIMITED
Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999
email: shares@drreddys.com; website:www.drreddys.com

DEBTS RECOVERY TRIBUNAL- 1
3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD

O.A.NO. 246 OF 2024

Between:
State Bank of India,
Stressed Assets Recovery Branch-II (SARB-II), First Floor, Opp: Sandhya Theatre, RTC Cross Roads, Chikkadpally, Hyderabad, represented by its Chief Manager. ...APPLICANT
AND
Sri. Dayanand Dasram. ...DEFENDANT

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To
Sri. Dayanand Dasram,
S/o. Sri.D.Raja Narsimha,
Occupation: Central Government Employee working in South Central Railway. South Central Railway, Electrical Department, Secunderabad- 500 017 & H.No.1017/7, Railway Quarter, Chilkalguda Cross road, Secunderabad – 500 025.

WHEREAS OA.No.246/2024 was filed/listed before Hon'ble Presiding Officer/Registrar on 03-09-2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act (OA) filed against you for recovery of debts of Rs.24,42,189/- (Application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

i) To show cause within thirty days of the serve of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets ad properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Tribunal on 16-10-2024 failing which the application shall be heard and decided in your absence

Given under my hand and the seal of this Tribunal on this the 14th September, 2024.

REGISTRAR,
Debts Recovery Tribunal – 1
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad

---

nfcl

Nagarjuna Fertilizers and Chemicals Limited

Nagarjuna Hills, Hyderabad - 500 082. Website: www.nfcl.in
CIN: L24129TG2006PLC076238

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

రూ.లక్షల్లో

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 30/06/2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30/06/2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31/03/2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30/06/2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30/06/2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31/03/2024 ఆడిట్‌చేసినవి
నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	3,47,967.63	1,07,486.34	4,78,731.80	3,47,967.63	1,07,486.34	4,78,731.80
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	2,47,285.31	(80,956.74)	(1,29,763.00)	2,47,285.31	(80,956.94)	(1,29,773.42)
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	2,47,285.31	(80,956.74)	(1,29,763.00)	2,47,285.31	(80,956.94)	(1,29,773.42)
పన్ను తరువాత కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణఐటంలకు తరువాత)	2,45,319.93	(80,544.99)	(1,28,388.87)	2,45,319.93	(80,545.19)	(1,28,399.29)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	2,45,319.93	(80,544.99)	(1,28,222.41)	2,45,319.93	(80,545.19)	(1,28,232.83)
ఈక్విటీ వాటా మూలధనం	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	(3,41,057.30)	-	-	(3,41,190.74)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) - బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూపాయల్లో)	41.02	(13.47)	(21.47)	41.02	(13.47)	(21.47)

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.nfcl.in నందు అందుబాటులో ఉంటాయి.

హైదరాబాద్
16 సెప్టెంబర్, 2024

సం/-
కె. రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

Piramal Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ఎల్)

(గతంలో దేవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ గా తెలిసినది)
CIN: L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070. టెలి: +91 22 3802 4000.

బ్రాంచ్ కార్యాలయం: ధీరజ్ బాగ్, బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాద, థానే(వెస్ట్)-400602.
సంప్రదించు వ్యక్తి: 1. శ్రీ. రమణ వెంకట రావు-9849271633, 2.శ్రీ.మల్లికార్జున్ పాడగిరి -9620686817.

ఇ- వేలం తాజా అమ్మకం ప్రకటన లాంఛనప్రాయ స్వాధీనతపై, ఇ-వేలం తేది : 19.10.2024, ఉ.11:00 గం. నుండి మ.02:00 గం. వరకు

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి చిరునామా	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (31-07-2024)
లోన్ కోడ్ నెం : 00001733/ (రంగారెడ్డి బ్రాంచ్) 1.కె.కె.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ పార్టనర్‌షిప్ ఫర్మ్ (రుణగ్రహీత) 2. శ్రీ.కాటా జైరాజ్, తండ్రి : శ్రీ.కాటా మరియన్న (హామీదారు/ రుణగ్రహీత ఫర్మ్‌కు పార్టనర్)/ 3. శ్రీమతి. కాటా భాగ్యమ్మ, భర్త : శ్రీ.కాటా జైరాజ్ (తాకట్టుదారు / హామీదారు /రుణగ్రహీత ఫర్మ్‌కు పార్టనర్)/ 4. శ్రీమతి. పెద్దింటి జానమ్మ (తాకట్టుదారు)/ 5. శ్రీ పెద్దింటి గంగారెడ్డి (తాకట్టుదారు) 6. శ్రీ.పెద్దింటి యాదిరెడ్డి (తాకట్టుదారు)/ 7. శ్రీ పెద్దింటి లక్ష్మారెడ్డి (తాకట్టుదారు)	18-09-2023, రూ. 9,48,74,703/- (రూపాయలు తొమ్మిది కోట్ల, నలభై ఎనిమిది లక్షల, డెబ్బై నాలుగు వేల, ఏడు వందల మూడు మాత్రమే)	(తాకట్టు ఆస్తి యొక్క వివరణ) 1:- "కెకెఆర్ ప్రతూష్ ఆర్కేడ్" ప్రాజెక్ట్‌లో భూమి యొక్క ఫ్లాట్ మరియు అక్కడ నిర్మాణమైనది, ఇంటి నెం. 8-5-208 మరియు 8-5-208/1 (పాత నెంబర్లు : 6-36 మరియు 6-36/1), ఫ్లాట్ నెంబర్లు : 62,63,64,65,66,68,69,70,71,72,73,74,78,79,82 మరియు 83 పైన, విస్తీర్ణం : 3778 చ.గజాలు లేదా 3158.4 చ.మీటర్లు, సర్వే నెం. 91(పి) వద్ద ఉన్నది, శ్రీ సాయికృష్ణ కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలానగర్ మండలం, రంగారెడ్డి, అక్కడ ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణంతోపాటు మరియు భూమి యొక్క అవిభాజ్య వాటాతోపాటు ఫ్లాట్ల డెవలపర్ల షేర్‌తో/ యూనిట్లు ఏవైతే అనుబంధం 1లో మరింత వివరంగా వివరించబడినవి, ఇక్కడ క్రింద వ్రాయబడినవి., 2) ఇ.నెం. 1-10-89/4/2, (10-89/6జి) మొత్తం, ఫ్లాట్ నెంబర్లు : 80/పార్ట్ & 81 పార్ట్, సర్వే నెం. 191లో, ఎల్‌పి నెం.31/79లో, విస్తీర్ణం : 333.00 చ.గజాలు లేదా 278.38 చ.మీటర్లు, బియా జవహర్‌నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద ఉన్నది, అల్వాల్ గ్రామం, అల్వాల్ మున్సిపాలిటీ క్రింద, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, మరియు సరిహద్దులు:- ఉత్తరం : 20'-0' వెడల్పు రోడ్, దక్షిణం : ఇ.నెం.10-89/6జి యొక్క భాగం పి.నెం.81 పార్ట్ పైన, తూర్పు : ఇ.నెం.10-89/6జి యొక్క భాగం పి.నెం.71 పార్ట్ మరియు 70 పార్ట్ పైన, పడమర : 25'-0' వెడల్పు రోడ్.	రూ. 26,37,50,000/- (రూపాయలు ఇరవై ఆరు కోట్ల, ముప్పై ఏడు లక్షల, యాభై వేలు మాత్రమే)	రూ. 2,63,75,000/- (రూపాయలు రెండు కోట్ల, అరవై మూడు లక్షల, డెబ్బై ఐదు వేలు మాత్రమే)	రూ.12,09,42,636/- (రూపాయలు పన్నెండు కోట్ల, తొమ్మిది లక్షల, నలభై రెండు వేల, ఆరు వందల ముప్పై ఆరు మాత్రమే)

ఇ-వేలం తేది: 19-10-2024, ఉ॥11.00గం.ల నుండి మ.02.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో),
బిడ్ దాఖలు చేయుటకు చివరి తేది: 18-10-2024, సా.4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు మరియు నిబంధనల కొరకు దయచేసి, www.piramalfinance.com/e-Auction.html లో కల్పించిన లింక్‌ను చూడండి లేదా piramal.auction@piramal.com పై మాకు ఇమెయిల్ చేయండి.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తిగా సెక్షన్ 13(2)నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందినయెడల, ఏదైతే ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలు చేయబడుతుంది.

తేది: సెప్టెంబర్ 17, 2024,
ప్రదేశం: రంగారెడ్డి.

సం/- (అధీకృత అధికారి),
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మోడీని విమర్శించడమే నేరమా?

- అవార్డులు పొందడానికి అది అనర్హతా?
- భట్నాగర్ అవార్డుల ఎంపికలో రాజకీయాలు
- మండిపడిన సీనియర్ సైంటిస్టులు
- ప్రభుత్వ శాస్త్ర ముఖ్య సలహాదారుకు ఘాటుగా లేఖ



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే శాస్త్రవేత్తలకు ప్రతిష్టాత్మక అవార్డులు ఇవ్వరా? తగిన అర్హతలు, అనుభవం ఉన్నప్పటికీ వారి విషయంలో వివక్ష చూపుతారా? ఇటీవల జరిగిన ఉదంతాన్ని బట్టి చూస్తే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సు చేసినప్పటికీ ఇద్దరు శాస్త్రవేత్తలను అవార్డు గ్రహీతల జాబితా నుండి తొలగించారని విశ్వసనీయంగా తెలిసింది. వారు చేసిన నేరమేమిటంటే ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే.

ఇటీవలే ఏర్పడిన 'అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్' ఈ నెల 11న తొలి సమావేశాన్ని నిర్వహించింది. దానికి ప్రధాని మోడీ అధ్యక్షత వహించారు. దేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు, ఆర్ అండ్ డీ లేబొరేటరీల ద్వారా పరిశోధనలు, ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడం, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ)ని ముందుకు తీసుకుపోవడమే ఈ ఫౌండేషన్ ఉద్దేశం. దేశంలో సైన్స్ అభివృద్ధికి రాబోయే ఐదు సంవత్సరాలలో యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వ మాటలకు, చేతలకు మధ్య ఏ మాత్రం పొంతన కుదరడం లేదు.

ఇద్దరు శాస్త్రవేత్తలు ఔట్

ఆగస్టు చివరలో మన దేశానికి చెందిన పలువురు ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రభుత్వ శాస్త్ర ముఖ్య సలహాదారు అజయ్ కుమార్ సూద్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ లేఖ రాశారు. విజ్ఞాన్ యువ శాంతి స్వరూప్ భట్నాగర్ (ఎస్ఎస్‌బీ) అవార్డు-2024 గ్రహీతల ఎంపిక విషయంలో అనుసరించిన విధానంపై వారు ఆ లేఖలో అనుమానాలు వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించిన యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు ఈ అవార్డులు అందజేస్తున్నారు. అయితే అవార్డుల కోసం ప్రకటించిన తుది జాబితా నుండి రెండు పేర్లు గల్లంతయ్యాయని ఆరోపణలు వచ్చాయి. నిపుణుల కమిటీ సిఫార్సులను కూడా బేఖాతరు చేస్తూ తుది జాబితాను రూపొందించారని గతంలో ఎస్ఎస్‌బీ అవార్డులు స్వీకరించిన 26 మంది శాస్త్రవేత్తలు తమ లేఖలో ఎత్తిచూపారు. ఒకవేళ అదే నిజమైతే ప్రతిష్టాత్మక అవార్డు లక్ష్యాలతో, సమగ్రతతో రాజీపడి సైద్ధాంతిక ఆధిపత్యం సాధించే దిశగా ఈ ప్రయత్నం జరిగిందని భావించాల్సి వస్తుందని ఓ శాస్త్రవేత్త 'ది వైర్' పోర్టల్‌కు తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన చెప్పారు. అవార్డు గ్రహీతల జాబితా నుండి తొలగింపులు జరపడం అసాధారణమని అన్నారు.

విమర్శించినందుకేనా?

తుది జాబితా నుండి కనీసం రెండు పేర్లు అదృశ్యమయ్యాయని 'టెలిగ్రాఫ్' పత్రిక కథనం చెబుతోంది. తుది జాబితాలో స్థానం కోల్పోయిన ఆ ఇద్దరు శాస్త్రవేత్తలు మోడీ ప్రభుత్వ విధానాలను విమర్శించే వారేనని ఆ పత్రిక స్పష్టం చేసింది. గుజరాత్ హింసలో మోడీ పాత్రపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించిన శాస్త్రవేత్త పేరు జాబితా నుండి అదృశ్యమైంది. జాబితాలో స్థానం కోల్పోయిన మరో శాస్త్రవేత్త కూడా అనేక సామాజిక అంశాలపై గళం విప్పుతున్నారు.

ఈ సంవత్సరపు అవార్డు గ్రహీతల జాబితాను ఆగస్టు 6వ తేదీనే నోటిఫై చేసినప్పటికీ 7వ తేదీ సాయంత్రం కానీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. సెలక్షన్ కమిటీలో సభ్యుడైన ఓ సీనియర్ శాస్త్రవేత్త 7వ తేదీ ఉదయం ఓ శాస్త్రవేత్తకు ఫోన్ చేసి అవార్డుకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. అయితే తుది జాబితాలో ఆయన పేరు లేదు. తొలుత అభినందనలు తెలిపిన కమిటీ సభ్యుడు మరోసారి ఆ శాస్త్రవేత్తకు ఫోన్ చేశారు.

అవార్డు గ్రహీతల పేర్లతో ఉన్న ఫైలు గురించి తనకు తెలియదని, దానిని మంత్రిత్వ స్థాయిలో మార్చి ఉండవచ్చునని చెప్పారు.



వివరణ కోరిన సైంటిస్టులు

ఎస్ఎస్‌బీ అవార్డు అనేది శాస్త్రవేత్తలకు అందించే నోబెల్ పురస్కారం వంటిదని భావిస్తారు. దీనిని సీఎస్ఐఆర్ ప్రదానం చేస్తుంది. ఇది కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నడుస్తుంది. కాగా శాస్త్రవేత్తలు గత నెల 30వ తేదీన లేఖ రాయగా నేటి వరకూ సమాధానం లభించలేదు. 'ఈ ఏడాది అవార్డులకు రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ కమిటీ (ఆర్‌వీపీసీ) సిఫార్సు చేసిందని మేము అనుకుంటున్నాము. ఆర్‌వీపీసీ సిఫార్సులను పూర్తిగా ఆమోదించారా లేక వేరే కమిటీలు, అధికారులు దానిని సవరించారా అనేది తెలుసుకోవాలని అనుకుంటున్నాము' అని వారు ఆ లేఖలో కోరారు.

ఆర్‌వీపీసీకి ప్రభుత్వ శాస్త్ర ముఖ్య సలహాదారు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ఒకవేళ జాబితాలో సవరణలు జరిగి ఉంటే వాటిని ఎవరు లేదా ఏ సంస్థ చేసిందో చెప్పాలని కూడా శాస్త్రవేత్తలు కోరుతున్నారు. ప్రభుత్వ వెబ్‌సైటులో ఆ ప్రస్తావన లేదని వారు గుర్తు చేశారు. ఆర్‌వీపీసీ సిఫార్సు లేకుండా ఏ అవార్డు ఇవ్వకూడదని నిబంధనలలో ఉన్నదని గుర్తు చేశారు. ఎంపిక చేసిన శాస్త్రవేత్తల జాబితాను ఆర్‌వీపీసీ సంబంధిత మంత్రికి అందజేయాలని కూడా నిబంధనలు చెబుతున్నాయి.

పారదర్శకత, నిష్పాక్షికత అవసరం

'జాబితా నుండి పేరును తొలగించడం నిరసన గళాన్ని అణచివేయడమే అవుతుంది. అది పరోక్ష రాజకీయ సెన్సార్‌షిప్ వంటిది. ఇలాంటి జోక్యాన్ని అడ్డుకోలేకపోతే సైన్స్‌కు తీవ్ర నష్టం జరగడమే కాకుండా భారతదేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతుంది' అని లేఖపై సంతకం చేసిన ఓ శాస్త్రవేత్త తెలిపారు. గతంలో ఎస్ఎస్‌బీ అవార్డులకు శాస్త్రవేత్తలను ఎంపిక చేసిన కమిటీలలో తాజా లేఖపై సంతకాలు చేసిన కొందరు సైంటిస్టులు కూడా సభ్యులుగా ఉండడం గమనార్హం. 'మా అనుభవం ప్రకారం శాస్త్రవేత్తల సిఫార్సులన్నీ తుది జాబితాలో ప్రతిబింబించేవి. భట్నాగర్ అవార్డు ఔన్నత్యాన్ని కాపాడాలంటే అవార్డుల ఎంపిక పద్ధతులు, అర్హతల విషయంలో పూర్తి పారదర్శకత, నిష్పాక్షికత అవసరం' అని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

తూచ్...!

- ఉద్యోగులకు తలొగ్గిన సెబీ
- సమస్యలు పరిష్కరించుకుంటామని హామీ





ముంబయి : సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఉద్యోగుల డిమాండ్ కు తలొగ్గింది. పని ప్రదేశంలో తమపై తీవ్ర ఒత్తిడి ఉందని.. తమ పట్ల సెబీ ఛైర్‌పర్సన్ మాధబి బచ్ వ్యవహార శైలీ అభ్యంతరకరంగా ఉందని ఇటీవల కొందరు ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పని సంస్కృతి విధానంపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేయడంపై.. వారిపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ సెబీ సెప్టెంబర్ 4న ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. దీనిపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గింది. ఇకపై ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అంతర్గతంగానే పరిష్కరించుకుంటామని సోమవారం స్పష్టం చేసింది. ఈ అంశంలో ఇటీవల ఉద్యోగుల ప్రతినిధులతో జరిపిన చర్చల్లో తాము ఓ అంగీకారానికి వచ్చినట్టు వెల్లడించింది. ఇకపై సంస్థకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు నిర్ణీత సమయంలో అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని నిర్ణయానికొచ్చినట్టు తెలిపింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులకు దక్కుతుందని పేర్కొంది. ఉద్యోగుల సమస్యలపై అంతర్గతంగా పరిష్కరించుకునేందుకు ఓ విధానం ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. సెబీ చీఫ్‌గా మాధబి బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి సంస్థ పని విధానం పూర్తిగా నాశనమైందని ఆరోపిస్తూ కేంద్ర ఆర్థిక శాఖకు కొందరు ఉద్యోగులు ఆగస్టులో లేఖ రాశారు.

దీనికి సంబంధించిన వార్తలు మీడియాలో రావడంతో సెబీ సెప్టెంబర్ 4న ఓ పత్రికా ప్రకటనను జారీ చేసింది. బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ ఆరోపణలను ఖండించింది. దీనిపై భగ్గుమన్న ఉద్యోగులు మరుసటి రోజు ఉదయం సెబీ కార్యాలయం ముందు శాంతి యుతంగా నిరసనకు దిగారు. అదానీ విదేశీ పెట్టుబడి సంస్థలతో అంటకాగుతున్నారనే తీవ్ర ఆరోపణలతో సతమతమవుతోన్న సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బచ్‌కు.. సొంత ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం.. మాధబి రాజీనామాను డిమాండ్ చేస్తూ 200కుపైగా ఉద్యోగులు నిరసనకు దిగారు. మాధబి నాయకత్వంలో పని సంస్కృతి పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై తాజాగా సెబీ యాజమాన్యం ఉద్యోగులతో చర్చలు జరిపి ఓ అంగీకారానికి రావడం విశేషం.

కొత్త ముస్లిం ఓటర్లకు నో ఛాన్స్

- నమోదును నిషేధిస్తూ మహారాష్ట్రలో ఒక గ్రామపంచాయతీ తీర్మానం

ముంబయి : ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికలు చాలా కీలకం. ఓటు హక్కు అనే ఆయుధంతో ప్రజలు తమకు నచ్చిన నాయకులను, ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. అయితే, ఆ ఓటును కూడా మతం ఆధారంగా చూసి, విభజన తెస్తున్న తీరు ప్రస్తుతం కనిపిస్తున్నది. మహారాష్ట్రలోని కొల్హాపూర్ జిల్లాలో గల ఒక గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న తీరే ఇందుకు నిదర్శనం. కొత్త ముస్లిం ఓటర్ల నమోదును నిషేధిస్తూ సదరు గ్రామ పంచాయతీ ఒక తీర్మానాన్ని తీసుకొచ్చి, ఆమోదించింది. అంతేకాకుండా, ఇప్పటికే ఓటరు జాబితాలో కొత్తగా వచ్చి చేరిన ముస్లింల పేర్లు ఉంటే కూడా తొలగించాలని పంచాయతీ అధికారులను సదరు తీర్మానం కోరటం గమనార్హం. కార్వీర్ తాలూకా శింగనాపూర్ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ ఏడాది చివరలో మహారాష్ట్రలో ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఎన్నికల సంఘం ఇంకా తేదీలను ప్రకటించనప్పటికీ.. నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎన్నికలు జరగొచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే, ఇలాంటి తరుణంలో మతం ఆధారంగా ఓటరు జాబితా నుంచి పేర్లను తొలగించే ఇలాంటి తీర్మానాలను పలువురు తప్పుబడుతున్నారు. ఈ తీర్మానం రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమని కొల్హాపూర్‌లోని ముస్లిం ఎడ్యుకేషన్ సొసైటీ చీఫ్ గని అబ్దుల్ ఆజ్రేకర్ అన్నారు. "ఈ తీర్మానం ముస్లిం సమాజ సామాజిక బహిష్కరణను లక్ష్యంగా చేసుకున్నది. ఇది వివక్షతతో కూడుకున్నది" అని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ముస్లిం ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా మేజిస్ట్రేట్(డీఎం)ను సంప్రదించి, తీర్మానానికి వ్యతిరేకంగా ఫిర్యాదును సమర్పించింది. మతప్రాతిపదికన ఓటు హక్కును తొలగించాలని నిర్ణయించిన సర్పంచ్, పంచాయతీ సభ్యులు, గ్రామాభివృద్ధి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలనీ, పంచాయతీని సస్పెండ్ చేయాలని ఫిర్యాదులో సొసైటీ పేర్కొన్నది. అనంతరం శింగనాపూర్ సర్పంచ్ రసిక పాటిల్ తీర్మానంపై వివరణనిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు.



జమ్మూలో సీపీఐ(ఎం) ప్రచారం

కుల్గాం : జమ్మూలో సీపీఐ(ఎం) ప్రచారంలో దూసుకుపోతోంది.కాంగ్రెస్,ఎన్సీ,సీపీఐ(ఎం) జతకట్టి బరిలోకి దిగాయి. దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో ఆ పార్టీ ఎన్నికల ప్రచార ర్యాలీలు కొనసాగుతున్నాయి. కుల్గాం అసెంబ్లీ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ముహమ్మద్ యూసుఫ్ తరిగామికి ఓటర్ల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ప్రజాగళం విప్పే వారికే మా ఓటు అంటూ పూలమాలలు వేసి ఆహ్వానిస్తున్నారు.

అయోధ్యలో పారిశ్రామికవేత్తల జులుం

- దళితులు, బీసీలు, రైతుల భూములను గుంజుకుంటున్నారు
- యోగి ఆదేశాలతో రెచ్చిపోతున్నారు
- ఎస్పీ ఆరోపణలు





లక్నో : యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలతో అయోధ్యలో పారిశ్రామికవేత్తలు రెచ్చిపోతున్నారనీ, దళితులు, బీసీలు, రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని యూపీలోని ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) ఆరోపించింది. అయోధ్యలో చాలా వెనుకబడిన తరగతి మౌర్య కులానికి చెందిన భూమిని బిజినెస్ గ్రూపు ఆక్రమించుకుంటున్నదనీ, ఆ గ్రూపునకు సంబంధించిన వ్యక్తులు రైతులతో గొడవలు పడుతున్నారని ఎస్పీ ఆరోపించింది. అయితే, ఎస్పీ ఆరోపణలను పారిశ్రామికవేత్తలు కొట్టిపాడేస్తున్నారు. రెండు గ్రూపుల మధ్య భూమి ఆక్రమణకు సంబంధించిన గొడవగా చెప్పబడుతున్న ఒక వీడియోను ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆయన పార్టీ పోస్ట్ చేసింది. అయితే, ఈ ఆరోపణలు నిజం కావనీ, వీటిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

మసీదుపై దాడి కేసులో....బీజేపీ, వీహెచ్‌పీ నేతలపై కేసులు

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లోని సంజౌలి మసీదుపై ఈ నెల 11న జరిగిన దాడికి సంబంధించి బీజేపీ, వీహెచ్‌పీలకు చెందిన నేతలపై పోలీసులు ఎనిమిది కేసులు నమోదు చేశారు. సిమ్లా, సోలాన్ ప్రాంతాలకు చెందిన ఈ నాయకులలో వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీతో పాటు బీజేపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కూడా ఉన్నారు. సంజౌలిలోని మసీదును కూల్చివేయాలని వీరంతా డిమాండ్ చేస్తున్నారు. మొత్తంమీద యాభై మంది అనుమానితులపై కేసులు నమోదయ్యాయి. వీరంతా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి, పోలీసులపై రాళ్లు రువ్వారు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

వారిలో కొందరు పరారీలో ఉన్నారు. హిందూత్వ మూకల దాడిలో ఆరుగురు పోలీసులు గాయపడ్డారని, వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఎస్పీ తెలిపారు.

విధి నిర్వహణలో ఉన్న అధికారులపై అల్లరి మూకలు రాళ్లు రువ్వుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమేరాలలో నమోదయ్యాయి. ఈ నెల 11వ తేదీన వేలాది మంది బీజేపీ, వీహెచ్‌పీ శ్రేణులు సంజౌలిలో ప్రవేశించి బీభత్సం సృష్టించారు. బారికేడ్లను ఛేదించుకొని మసీదు వైపు కదిలారు. రెండో వలయంలో అమర్చిన బారికేడ్ల వద్ద గస్తీలో ఉన్న పోలీసులతో ఘర్షణకు దిగారు.

అక్కడి బారికేడ్లను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. నిరసనకారులపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. శాంతికి భంగం కలిగించేందుకు ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే ఈ దాడి జరిగిందని ఎస్పీ చెప్పారు.

సంజౌలి మసీదు విషయంలో సిమ్లాలో నెలకొన్న ఉద్రిక్తత నేపథ్యంలో మసీదులోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు ముస్లిం సంక్షేమ కమిటీ సిద్ధపడింది. ప్రభుత్వ భూమిలో ఉన్న మసీదు గోడను కొందరు ముస్లింలు స్వచ్ఛందంగా కూల్చివేశారు.

మహారాష్ట్రకు అదానీ విద్యుత్



- అధికారం చేజారుతున్న సమయంలో మహాయుతి ప్రభుత్వ ఒప్పందం
- వినియోగదారులపై అధిక భారం
- మండిపడిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : మహారాష్ట్రకు 6,600 మెగావాట్ల పునరుద్పాదక, థర్మల్ విద్యుత్‌ను సరఫరా చేసే కాంట్రాక్టును అదానీ గ్రూపునకు కట్టబెట్టడంపై కాంగ్రెస్ మండిపడింది. ఈ ఒప్పందం కారణంగా రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై అధిక భారం పడుతుందని విమర్శించింది. రాబోయే శాసనసభ ఎన్నికలలో మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం ఘోర పరాజయం పొందుతుందని తేలిపోయినప్పటికీ అధికారంలో ఉన్న ఈ కొద్ది రోజులు 'మోదానీ ఎంటర్‌ప్రైజ్‌'కు లబ్ధి చేకూర్చాలని చూస్తోందని, అందుకే భారీ విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అదానీ గ్రూపునకు కట్టబెట్టిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ సోమవారం ఆరోపించారు. నూతన భాగస్వామ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోడీకి జైరాం రమేష్ తన ఎక్స్ ఖాతాలో పలు ప్రశ్నలు సంధించారు. '1600 మెగావాట్ల థర్మల్, 5000 మెగావాట్ల సోలార్ విద్యుత్ సరఫరా కాంట్రాక్ట్ కోసం మార్చి 13న మహారాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించిన టెండరులోని నియమ నిబంధనలను సవరించారా? తక్కువ పోటీ ఉండేలా చూసేందుకు ప్రామాణిక బిడ్డింగ్ మార్గదర్శకాలను మార్చేశారా? ఒప్పందం ప్రకారం ఒక్కో మెగావాట్ బొగ్గు కోసం రూ.12 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే అదే సమయంలో ఏడు కోట్ల కంటే తక్కువ ధరకు బీహెచ్ఈఎల్‌తో అదానీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్టీపీసీ, డీవీసీ, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ వంటి ఇతర సరఫరాదారులు మెగావాట్‌కు 8-9 కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారు. ప్రాజెక్ట్ వ్యయం రూ.28,000 కోట్లను మహారాష్ట్ర విద్యుత్ శాఖ నియంత్రణలోని సంస్థలే సమకూరుస్తున్నాయా?' అని జైరాం రమేష్ ప్రశ్నించారు. 'సౌర విద్యుత్ రేటు యూనిట్‌కు రెండున్నర రూపాయలు మాత్రమే ఉంది. అయితే అదానీ గ్రూప్ రూ.2.70కి సరఫరా చేస్తోంది. అదానీ గ్రూపునకు పంచిన ఈ ఉచితాల కారణంగా మహారాష్ట్రలోని 2.7 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులపై భారం పడడం లేదా?' అని జైరాం రమేష్ నిలదీశారు. యూనిట్‌కు రూ.4.08 కోట్ చేసిన అదానీ గ్రూప్ జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, టొరెంట్ పవర్ సంస్థలను ఓడించి ఈ టెండర్ దక్కించుకుంది. ఒప్పందం ప్రకారం పాతిక సంవత్సరాల పాటు అదానీ గ్రూప్ పునరుద్పాదక, థర్మల్ విద్యుత్‌ను సరఫరా చేయాల్సి ఉంటుంది.

నిరుద్యోగం కీలకాంశం

- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ప్రధాన ఎజెండా
- ఇప్పటికే అధికార బీజేపీపై యువతాగ్రహం
- కాషాయపార్టీ రాష్ట్రాన్ని నిరుద్యోగంలో నెంబర్ 1గా నిలిపిందన్న కాంగ్రెస్
- బీజేపీకి మరో అవకాశం కష్టమేనంటున్న సర్వేలు



చండీగఢ్ : హర్యానాలో నిరుద్యోగం పెద్ద సమస్యగా పరిణమించింది. ఉద్యోగాలు లేకపోవటంతో అక్కడి యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. బీజేపీ పాలనలో రాష్ట్రంలో ఉద్యోగాలు కరువవటంతో తమ భవిష్యత్తు అంధకారంలో పడిందని ఇక్కడి యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగ అంశం తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. హర్యానాను బీజేపీ నిరుద్యోగంలో నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లిందని కాంగ్రెస్ నాయకుడు, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్‌సింగ్ హుడా ఆరోపించారు. గత పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం 1.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించిందని ఆ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ స్పందించారు. అయితే, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగమే ప్రధాన అంశంగా మారనున్నదనీ, దీని ఆధారంగానే ఎన్నికలు జరగనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

దేశ సగటుతో పోలిస్తే మూడు రెట్లకుపైగా నిరుద్యోగం

ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసానికి హర్యానాలో యువత నిరుద్యోగ రేటు 11.2 శాతంగా నమోదైంది. అంతకుముందు, ఇది 9.5 శాతంగా ఉండేది. ఇక మహిళల్లో నిరుద్యోగ సమస్య మరింత తీవ్రంగా ఉన్నదని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మహిళల్లో యువత నిరుద్యోగ రేటు ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 17.2 శాతంగా ఉన్నది. ఇదే ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో ఇది 13.9 శాతంగా నమోదైంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) సమాచారం ప్రకారం.. హర్యానాలో నిరుద్యోగ రేటు 29.2 శాతంగా ఉన్నది. ఇది పురుషుల్లో 24.5 శాతంగా, మహిళల్లో 64.9 శాతంగా ఉన్నది. హర్యానాలో నిరుద్యోగ శాతం దేశ సగటు 8.1 శాతంతో పోలిస్తే.. మూడు రెట్ల కంటే ఎక్కువగా ఉండటం ఇక్కడి పరిస్థితిని తెలియజేస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. గతేడాది డిసెంబర్ నాటికి 4.7 లక్షల మందికి పైగా ఉద్యోగార్థులు తమ పేర్లను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారు. వీరిలో 3778 (0.8 శాతం) మంది గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య ఉద్యోగాలను పొందారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద తక్కువ ఉపాధిని నమోదు చేస్తున్న రాష్ట్రంగా హర్యానా ఉన్నది.

సఫాయి కర్మచారి ఉద్యోగానికి గ్రాడ్యుయేట్లు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ల దరఖాస్తు

హర్యానాలో నిరుద్యోగ స్థాయి ఏ విధంగా ఉందంటే.. నెలకు రూ.15వేల జీతం కలిగిన సఫాయి కర్మచారి ఉద్యోగానికి 3.9 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో, దాదాపు 40 వేల మంది గ్రాడ్యుయేట్లు, 6100 మంది పోస్ట్-గ్రాడ్యుయేట్లు ఉండటం హర్యానాలో నిరుద్యోగ తీవ్రతకు అద్దం పడుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

ఇక వందలాది మంది యువత పని కోసం వెతుక్కుంటూ యుద్ధ వాతావరణంలో ఉన్న ఇజ్రాయిల్, రష్యా వంటి దేశాలకు వెళ్తూ తమ జీవితాలను ఫణంగా పెడుతున్నారు.

ఖాళీగానే పోస్టులు

హర్యానా ప్రభుత్వంలో 1.86 లక్షల రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు సమాచారం. ఇక ఆరోగ్య, విద్య వంటి కీలక విభాగాల్లో 1.25 లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. హర్యానాలోని ప్రభుత్వ కళాశాలల్లో దాదాపు 58 శాతం రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు సమాచారం. పోలీసు విభాగంలో 30 శాతం ఖాళీలు ఉన్నట్టు తెలుస్తున్నది.

బీజేపీపై ప్రజల ఆగ్రహం

నిరుద్యోగ అంశం హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు సైతం నిర్వహించా రని వారు గుర్తు చేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధి అంశం కీలకమన్నది ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లోనూ వెల్లడైందని అంటున్నారు. కాగా, కొన్ని సర్వేల ప్రకారం.. రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగం కారణంగా హర్యానాలో బీజేపీకి మళ్లీ అవకాశం రాకపోవచ్చు. ఇక ప్రతి ముగ్గురిలో ఒకరు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను కూడా ఎత్తి చూపుతూ బీజేపీ సర్కారుపై ఆగ్రహాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 5న హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. అదే నెల 8న ఫలితాలు వెలువడనున్నాయి.


'హర్యానా' ఎన్నికల్లో తగ్గనున్న మహిళల ప్రాతినిధ్యం?

- ప్రధాన పార్టీల నుంచి ఈ సారి బరిలో 51 మందే
- కాంగ్రెస్ నుంచి అధికంగా 12 మంది
- స్వతంత్రులపై నేడు స్పష్టత

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి పోటీ చేయబోయే మహిళల సంఖ్య తగ్గిపోయింది. ఫలితంగా వారి ప్రాతినిధ్యం తగ్గేలా కనిపిస్తున్నది. ఈ సారి ప్రధాన పార్టీలు తక్కువ సంఖ్యలో మహిళలను బరిలో నిలిపాయి. కేవలం 51 మంది మహిళలే పోటీ చేయనున్నారు. 2019 ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి, స్వతంత్రులు కలుపుకొని 104 మంది మహిళలు పోటీ చేశారు. అయితే, ఆ సంఖ్య ఇప్పుడు తగ్గిపోవటం గమనార్హం. పార్టీల వారీగా చూసుకుంటే.. కాంగ్రెస్ అధికంగా 12 మంది మహిళలను బరిలో నిలిపింది. ఆ తర్వాతి స్థానాల్లో ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ కూటమి (11 మంది), బీజేపీ(10), ఆప్ (10), జేజేపీ-ఆజాద్ సమాజ్ పార్టీ అలయన్స్(8)లు ఉన్నాయి. ఇక స్వతంత్రులుగా పోటీ చేసే మహిళల సంఖ్యపై మంగళవారం ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. కురుక్షేత్ర బీజేపీ ఎంపీ నవీన్ జిందాల్ తల్లి సావిత్రి జిందాల్ (74) హర్యానా ఆరోగ్య మంత్రి కమల్ గుప్తాపై హిసార్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు.హర్యానాలో గత 14 అసెంబ్లీ ఎన్నికల గత చరిత్రను గమనిస్తే.. 87 మంది మహిళలు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. గత ఐదు అసెంబ్లీ ఎన్నికలలో (అంటే 2000 ఏడాది నుంచి) 47 మంది మహిళలు ఎమ్మెల్యేలు కాగలిగారు. 2000 ఏడాదిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 49 మంది మహిళలు బరిలో ఉంటే.. నలుగురు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 2005లో 12 మంది, 2009లో 9 మంది మహిళలు ఎమ్మెల్యేలయ్యారు. హర్యానా అసెంబ్లీ చరిత్రలో 2014లో అత్యధికంగా 13 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 2019లో ఆ సంఖ్య 9కి పడిపోయింది.

సంపాదకీయం

దేవరగట్టు కానివ్వద్దు...



తెలంగాణ దేవరగట్టు కారాదు. కర్నూలు జిల్లాలో అదొక నమ్మకం. విజయదశమి రోజు రక్తం చిందేలా జనం ఒకరి తలలు ఒకరు పగులకొట్టుకుంటారు. ఆ రక్తం శివుడికి అభిషేకమవుతుందని, ఆ విధంగా తమకి పుణ్యలోకాలు సంప్రాప్తిస్తాయని వారి ఆశ. నమ్మకమూను. దాన్లో గెలుపోటములుండవు. ఏ ఆటకైనా, పాటకైనా, చివరికి 'జల్లికట్టు'లోనైనా ఎద్దు మూపురం పట్టి ఆపగలిగిన యువకుడిని గెలిచినట్టు ప్రకటిస్తారు. దేవరగట్టులో ఆడే 'దేవరకర్ర' వీటన్నింటికీ భిన్నం.

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఆడుతున్న ఆటను రాష్ట్ర ప్రజానీకం అనుమతిస్తే తెలంగాణ దేవరగట్టవుతుంది. ప్రజలు, ప్రజాసమస్యలు వెనక్కిపోయాయి. దీనికి పరాకాష్ట పీఏసీ (ప్రజాపద్దుల కమిటీ) పేర జరుగుతున్న లొల్లి. గోడదూకిన 'పుంజు' మెడలో వరమాల వేయడం సరైందా? కాదా? అని రేపు కోర్టులు తేలుస్తాయి.

> రాష్ట్రంలో మత ఘర్షణలు జరగకుండా ఆపటం మంచి విషయమే. కాని ప్రజలపై సాగిన నిర్బంధం, చివరికి ధర్నాచౌక్ రద్దు వంటి వాటిపై కేసీఆర్ అండ్ కో ఏమి సమాధానం చెప్తారు? అంతమాత్రం చేత కాంగ్రెస్ పాలనేదో గొప్పగా ఉందని చెప్పలేం. కాంగ్రెస్ ఇచ్చిన, ఇస్తున్న వాగ్దానాలనేకం ఇంకా అమలుకు నోచుకోకపోవడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాల దశ, దిశ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

సాంప్రదాయాలకు భిన్నమైందా కాదా కూడా తెలుస్తుంది. 2023 డిసెంబరులో తగిలిన షాక్ నుండి తాను తేరుకునేలోగా పోగేసిన ఆ 38 మందిలో నుండి ఎవరూ గోడదూకకుండా చూసుకునేందుకు కేసీఆర్ అవలంభించిన తేలిక పద్ధతి - రేవంత్ సర్కార్ వారమని ఒకసారి, నెలరోజుల్లో పడిపోతుందని ఒకసారి చెప్తూ వచ్చారు. దానికి కారణం "గ్రాండ్ ఓల్డ్ పార్టీ" (కాంగ్రెస్) ఆకర్షణకు లోనుకాకుండా చూసుకోవడమే! అయినా, పదవులు, దాంతో సంప్రాప్తించే పైసల కోసం దేనికైనా దిగజారేవారు బూర్జువా పార్టీల్లో కావల్సినంత మంది కదలాడే రోజుల్లో కదా వున్నాం మనం.

2014లో ఒకసారి టీఆర్ఎస్‌కు గెలిచిన స్థానాలకంటే వాపొచ్చింది. 2018లో కేసీఆర్ టీడీపీ తరపున గెలిచిన వారందరిని గుటకాయ స్వాహా చేశారు. కాంగ్రెస్‌ని 19 నుండి ఆరుకు తెచ్చారు. అప్పుడు టీఆర్ఎస్ మిత్రపక్షం ఎంఐఎంకి పీఏసీ చైర్మెన్ పదవి ఇచ్చారు.

నాడు టీడీపీ తరపున గెలిచి గులాబీ కండువా కప్పుకున్న ఈ అరెకపూడి గాంధీ 'మహాత్ముడే' నేడు గులాబీ వనంలో నుండి హస్తం గూటికి చేరాడు. ఈయనకు ముందూ, వెనుకా గోడదూకేసిన జంప్ జిలానీలున్నారు. కొందరు 'గోపి'లుగా నిలబడి ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అసలా పార్టీకి భవిష్యత్ ఉంటుందా అన్న సందేహం. దానికి కారణం - రాష్ట్రంలో వరదలొచ్చి - జిల్లాల్లోని - మండలాలు ప్రభావితమైనా మూల విరాట్ ఫామ్‌హౌస్‌లో నుండి బయటికి రాకపోవడం. గతంలో చేసిన సహస్ర చండీయాగాలు నిరుపయోగమూ, నిష్ప్రయోజనమూ కాగా తాజాగా మరో యాగానికి సిద్ధమయ్యారు తప్ప, ప్రజల్లోకి మాత్రం రావటం లేదు.

ఈ పది నెలల్లో వీరికి ప్రజా సమస్యలు పట్టలేదు. కార్మికులకు కనీస వేతనాలు పెంచలేదని అడగాలంటే పదేళ్ళు నువ్వేం చేశావని కార్మికులు అడగరా? ఆర్టీసీ కార్మికుల్ని అణగదొక్కేస్తున్నారనాలంటే నువ్వేగా ఆ పని చేసిందని టీఆర్ఎస్ అభిమానులు సైతం ఆర్టీసీలో కారాలు, మిరియాలు నూరుతున్నారు. రుణమాఫీ గురించి కాంగ్రెస్‌పై నానాయాగీ చేసే బీఆర్ఎస్ నేతలు ఆ విషయంలో తన రికార్డు ఒకసారి చూసుకోవడం మంచిది. ఒకేసారి లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి నాలుగో ఏడాది రూ.99,999లు రుణమాఫీ పూర్తిచేసింది. అయితే దీన్లో కాంగ్రెస్ ఉద్ధరించింది కూడా ఏమీ లేదు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు పూర్తి చేస్తామన్నారు. మూడు వందల రోజులైనా ఇంకా ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి లేదు. రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేదానికి ఇతర మంత్రులు చెప్పేదానికి వ్యత్యాసాలున్నాయని అన్ని పార్టీలు, రైతు సంఘాలు మొత్తుకుంటున్నాయి. అసలిదొక బ్రహ్మపదార్థంలా తయారైంది.

కార్మికుల సమస్యలూ, రైతాంగ సమస్యలూ, కౌలు రైతుల, వ్యవసాయ కూలీల సమస్యలూ లేవనెత్తి ఆందోళన చేయగల సత్తా బీఆర్ఎస్‌కుగాని, బీజేపీకిగాని రాష్ట్రంలో లేదు.


తమ పదేళ్ల పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉంటే ఈ పది నెలల్లో భ్రష్టుపట్టి పోయినట్టు హిజ్ మాస్టర్స్ వాయిస్‌లో పుంఖానుపుంఖాలుగా వార్తలు, వ్యాసాలు వండి వారుస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన కుల దురహంకార హత్యలు రాష్ట్రంలో ఎన్నడూ చూసెరుగం. శ్రుతి, సాగర్‌ల ఎన్‌కౌంటర్‌తో ప్రారంభమై అనేకచోట్ల ఎన్‌కౌంటర్లు, ఖమ్మంలో మరియమ్మ హత్య, కోదండరామ్ సార్ ఇంటి తలుపులు బద్దలు కొట్టిన పోలీసులు ఆయనకు అరదండాలు వేయడం రాష్ట్రం ఆశ్చర్యపోయి చూసింది. కొన్ని సంఘాల హాల్ మీటింగులను సైతం నిషేధించారు. నేరెళ్ళలో దళితులపై ఇసుకమాఫియా దాడి రాష్ట్రం మరిచిపోలేదు. రోహిత్‌వేముల ఆత్మహత్య, మధుకర్, ప్రణయ్ హత్య వంటివి చూసిన తర్వాత కూడా రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నట్టు బీఆర్ఎస్ నేతలకనిపించడం ఆశ్చర్యకరం. ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలువేసి రోడ్లపై నడిపించిన ఘటన రైతాంగాన్ని కలచివేసింది.

రాష్ట్రంలో మత ఘర్షణలు జరగకుండా ఆపటం మంచి విషయమే. కాని ప్రజలపై సాగిన నిర్బంధం, చివరికి ధర్నాచౌక్ రద్దు వంటి వాటిపై కేసీఆర్ అండ్ కో ఏమి సమాధానం చెప్తారు? అంతమాత్రం చేత కాంగ్రెస్ పాలనేదో గొప్పగా ఉందని చెప్పలేం. కాంగ్రెస్ ఇచ్చిన, ఇస్తున్న వాగ్దానాలనేకం ఇంకా అమలుకు నోచుకోకపోవడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాల దశ, దిశ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

ఉద్యమాల ఊపిరి..

తెలుగు నాట ఎదిగినవాడ
మార్క్సిజం బాట పట్టినవాడ
ప్రజల నాడి తెలిసినవాడ
ప్రజలతో తిరిగినవాడ దోపిడోళ్ల దోపిడీని
కళ్ళ ముందు చూపినవాడ
ఓ మహోత్సవాల ధ్రువతార
ఓ మహా మేధావి
అక్షర జ్ఞానమా అధ్యయన శిఖరమా
ఆశయ రూపమా చైతన్య ప్రవాహమా
పదునెక్కిన పదజాలమా ఉత్తేజ ఉపన్యాసమా
కార్మిక కర్షక ఆత్మీయమా
విద్యార్థి యువతకు ఆదర్శమా
ఓ మహా మనిషి
మరణంతో అంతంకాదు నీ జీవితం
మరువలేము నీ కీర్తిని విప్లవస్ఫూర్తిని
లాల్ సలాం ఉద్యమాల ఊపిరి
లాల్ లాల్ సలాం
సీతారాం ఏచూరి

-షేక్ బషీరుద్దీన్, 9794816603



యోధుడా ...జోహార్!

నేలకొరిగిన మార్క్సిస్టు అగ్రశిఖరమా
కనుమరుగైన కాంతి పుంజమా
మార్క్సిస్టు సైద్ధాంతిక దిగ్గజమా..
మా అందరి సీతారామ్ ఏచూరీ..
విద్యార్థి దశనుంచే మొలకెత్తిన
చైతన్య ప్రజాస్వరమా!
పాలక దుశ్చర్యలను ఎండగట్టే
వీరోచిత ప్రజాగళమా!
సుదీర్ఘ రైతాంగ చారిత్రక ఆందోళనకు
తోడుగ నిలిచిన కార్మిక జన శ్రేణులు
కార్మిక కర్షకమైత్రి వికసించిన వేళ
నీవు నేర్పిన పోరు బాట ఫలితమే!

కార్పొరేటు, మతోన్మాద కలయికతో
మంటగలుస్తున్న మన ఘన వైవిధ్యం
ముందే గుర్తించిన దార్శనికుడా!
పార్లమెంటులోనూ, బయటా పోరుబాట తప్ప
వేరే మార్గం లేదని అదే శ్రామికజన
ఆయుధమని తేల్చి చెప్పి
ఎర్రజెండా చేతికిచ్చి
ముందుకు నడిపించిన
శ్రామికజన యోధుడా!
'ఇండియా' వేదికను ప్రజల దరి చేర్చిన
ప్రజల ఎజెండాకు రూపకర్త నీవే!
ఎన్నటికీ కనుమరుగు కావు నీ జ్ఞాపకాలు
బాధ్యతగా కృషి చేస్తాం నీ ఆశయసాధనకు
నీ ఆచరణ నీడలో సైద్ధాంతిక వెలుగులో!

- ప్రభాకర్

ఇప్పుడెలా కామ్రేడ్

మతతత్వ పొగచూరిన దేశంలో
అభ్యుదయవాదుల జట్టులో
తిరుగులేని నాయకుడివై
దేశానికి దిశానిర్దేశం
చేస్తున్న సమయాన
ఎంత పని చేశావ్ కామ్రేడ్
నీవులేని దేశ ముఖచిత్రాన్నెలా
ఊహించగలం చెప్పు.....
ఇప్పుడెలా కామ్రేడ్ ?
కాషాయాన్ని నిలువరించి
కదం తొక్కుతున్న తరుణాన
అరుణారుణ నాయకుడా
మేమెలా తెప్పరిల్లాలి చెప్పు
నీవు లేని నష్టం భరించడం
బహు కష్టం కామ్రేడ్
జీవితాన్ని ఉద్యమపరం చేసి
దేహాన్ని దేశానికిచ్చిన
నీ అమర జీవితానికి
లాల్ సలాములే కాదు
సదా కితాబులిస్తూ
మా జీవితసారాన్ని
సరిచేసుకుంటూ తరిస్తాము
మరో మహోపాధ్యాయుడివైన
నీ అడుగుల్లో నడుస్తూ
ఎర్ర జెండా మోస్తాము
సమసమాజ కార్యోన్ముఖంగా
నిను రోజూ తలుస్తుంటాము
నిను రోజూ కలుస్తుంటాము

- జంధ్యాల రఘుబాబు,
9849753298

సెప్టెంబర్ 17 : అసలేం జరిగింది?



ఎస్ వీరయ్య

సెప్టెంబర్ 17 ఒక చారిత్రక సందర్భం. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు విలీనదినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాపితంగా విస్తృతంగా క్యాంపెయిన్స్ నిర్వహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఉత్సవాలు జరుపుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం "ప్రజాపాలన దినోత్సవం" పేరుతో ఉత్సవాలకు పిలుపునిచ్చింది. గతేడాది బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించిన బీఆర్ఎస్, ఎంఐఎంలు ఈ సంవత్సరం స్పందించలేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమకాలంలో వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు ఐలమ్మ, దొడ్డి కొమరయ్యల పేర్లు విస్తృతంగా వాడుకున్న టీఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు మౌనం దాల్చింది. బీజేపీ మాత్రం "రజాకార్" పేరుతో తమ అనుయాయులు విడుదల చేసిన చలన చిత్రాన్ని విస్తృతంగా ప్రచారంలో పెట్టి సాయుధ రైతాంగ పోరాటాన్ని మత కొట్లాటగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. నిరంతరం అదే ప్రచారం చేస్తున్నది. ఒకమతం నుండి మరొక మతం విమోచన సాధించినట్టు చరిత్రకు వక్రభాష్యం చెప్తున్నది. సెప్టెంబర్ 17న అసలు ఏం జరిగింది?

జులై 4, సెప్టెంబర్ 10 తేదీల ప్రాధాన్యతతో కలిపి చూసినప్పుడే సెప్టెంబర్ 17 ప్రత్యేకత సమగ్రంగా అర్థమవుతుంది. విసునూరు జమీందార్ రామచంద్రారెడ్డి గూండాల దాడులకు దొడ్డి కొమరయ్య బలైనరోజు జులై 4. అదే జమీందారు దాడి నుంచి తనను, తన పంటను రక్షించుకునేందుకు సాహసోపేతమైన పోరాటం చేసిన ఐలమ్మ వర్ధంతి సెప్టెంబర్ 10. ఈ భూస్వామ్య, జమీందారీ వ్యవస్థ మీద సాగిన రైతాంగ సాయుధ పోరాట ఫలితమే హైదరాబాదు సంస్థానం, అందులో భాగంగా తెలంగాణ సెప్టెంబర్ 17న ఇండియన్ యూనియన్‌లో విలీనం. కుల, మత, ప్రాంతీయ భేదాల ప్రసక్తిలేని మహోద్యమమది. పేద రైతాంగం మీద దాడులు, దౌర్జన్యం చేస్తున్న భూస్వాములు హిందువులు. పాలకులు ముస్లింలు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన పోరాటమది. దొడ్డి కొమరయ్య నేలకొరిగిన తర్వాత సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నాయకత్వ బృందంలో మక్దూం మొహియుద్దీన్ ఒకరు. నిజాం రాచరికపు నిరంకుశత్వాన్ని నిలదీసిన కలంయోధులు షోయబుల్లాఖాన్, మక్దూం మొహియుద్దీన్. భూస్వామ్య రాచరికాన్ని తిరస్కరించి సమసమాజం కోసం హైదరాబాదు నడిబొడ్డున "కామ్రేడ్స్ అసోసియేషన్" ప్రారంభించిన ప్రముఖుల్లో ఆలం ఖుంద్‌మిరి ఒకరు. భూస్వామి దౌర్జన్యాలకు, నిజాం సైనికుల కుట్రలకు బలైన అమరుడు షేక్ బందగి. చాకలి ఐలమ్మ పంట రక్షణ కోసం తిరగబడి పోరాడిన దళ నాయకుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి. ఫలితంగా విసునూరు రామచంద్రారెడ్డి గూండాలు, నిజాం పోలీసులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి నోట్లో మూత్రం పోశారు. హిందు భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లు కలిసి రైతాంగం మీద దాడి చేయడానికి మతం అడ్డురాలేదు. తిరగబడిన రైతులకు, మేధావులకు కూడా మతం అడ్డురాలేదు.

1934లో కాకినాడలో కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమైంది. 1939లో హైదరాబాదు నగరంలో కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించారు. 1941లో నైజాం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బీజం పడింది. మునగాల ప్రాంతం నుండి సూర్యాపేటలో అడుగుపెట్టిన చండ్ర రాజేశ్వరరావు కమ్యూనిస్టు బీజాలు నాటారు. 1946 అక్టోబర్‌లో ప్రారంభమైన సాయుధ పోరాటానికి నాయకత్వ బాధ్యత పుచ్చలపల్లి సుందరయ్యకు అప్పగించింది నాటి కమ్యూనిస్టు పార్టీ. కోస్తా ప్రాంతంలో సాగిన ఉప్పు సత్యాగ్రహంలోనూ, సహాయ నిరాకరణ ఉద్యమంలోనూ తెలంగాణ యువత పాల్గొన్నది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆంధ్ర ప్రాతం నుంచి అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తరలివచ్చి ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధులకు ఆంధ్ర ప్రాంతపు సరిహద్దు జిల్లాల ప్రజలు రక్షణ కల్పించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు సాయుధ పోరాటానికి, సైద్ధాంతిక అంశాలకు సంబంధించి తర్ఫీదునిచ్చారు. సింగరేణి కార్మికోద్యమనేత శేషగిరి విజయవాడలోనే తన రహస్య జీవితం గడిపారు.

> నిజాం రాజు సింహాసనం కుప్పకూలే స్థితికి చేరుకున్నది. ఇంకేమాత్రం ఆలస్యం జరిగినా నిజాం రాచరికం ధ్వంసమై తెలంగాణ కమ్యూనిస్టుల వశమవుతుంది. ఇది గమనించిన నెహ్రూ ప్రభుత్వం సెప్టెంబర్ 13న ఇండియన్ యూనియన్ సైన్యాలను పంపారు. 17వ తేదీన హైదరాబాదు సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తున్నట్టు నిజాం రాజు ప్రకటించాడు. ఒకవైపు తెలంగాణ రైతాంగం నరహంతక నిజాం రాజు మీద సాయుధ పోరాటం చేస్తుంటే, భారత హోంమంత్రి సర్దార్ పటేల్, నిజాం రాజు పరస్పరం అభివాదంతో స్నేహభావం పంచుకున్నారు. నిజాం రాచరికాన్నే తిరస్కరిస్తున్న తెలం గాణ ప్రజలమీద ఆ నిజాం రాజునే 'రాజ ప్రముఖ్'గా నెహ్రూ-పటేల్ ప్రభుత్వం నియమించింది.

1901లోనే హైదరాబాదు నడిబొడ్డున శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం ప్రారంభమైంది. 1920 నాటికే ఖాజీపేట దగ్గర మడికొండలో తెలుగు గ్రంథాలయం ఉన్నది. 1922లో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ' పత్రిక ప్రారంభించారు. అభివృద్ధి చెందిన దేశాల ప్రభావంతో కొందరు మేధావులు, వ్యాపారులు, చిన్నచిన్న పెట్టుబడిదారులు భాషా సాంస్కృతికోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఫలితంగా 1930లో జోగిపేటలో ఆంధ్ర మహాసభ ప్రారంభమైంది. మరోవైపు హైదరాబాదు సంస్థానంలో ఉన్న మరాఠి ప్రాంతంలో మహారాష్ట్ర పరిషత్, కన్నడ ప్రాంతంలో కన్నడ పరిషత్‌ల పేరుతో సాంస్కృతికోద్యమం సంఘటితమవుతూ వచ్చింది. ఆంధ్ర మహాసభ కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీవైపు ఆకర్షితులయ్యారు. అందువల్ల ఆంధ్ర మహాసభ సాంస్కృతికాంశాలకే పరిమితం కాకుండా, భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలపైన కూడా పోరాడింది. సాంస్కృతిక కృషిగా ప్రారంభమై, సంస్కరణోద్యమంగా రూపుదాల్చి సాయుధ రైతాంగ పోరాటంగా మారింది. క్రమంగా ఆంధ్ర మహాసభలో మూడు ధోరణులు ముందుకొచ్చాయి. 1934 నాటికే సనాతనులకు, సంస్కరణవాదులకు మధ్య సంఘర్షణ ప్రారంభమైంది. దాశరథి వెంకటాచార్య వంటి ఛాందసవాదులు సంస్కరణోద్యమాన్ని, ప్రజాస్వామ్య విలువలను కూడా సహించలేక పోయారు. సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజాస్వామ్యవాదులు ఛాందసవాదాన్ని తిప్పికొట్టారు. సంస్కరణోద్యమానికి నడుం బిగించారు. 1943 నాటికి సంస్కరణవాదులకు, వర్గపోరాటానికి మధ్య సంఘర్షణ రూపుదాల్చింది. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి లాంటి నాయకులు జమీందారీ వ్యతిరేక వర్గపోరాటాన్ని ముందుకు నడిపారు. 1944 భువనగిరి మహాసభలో ఆంధ్ర మహాసభ చీలింది. రావి నారాయణరెడ్డి నాయత్వంలోని ఆంధ్ర మహాసభనే రైతాంగం నిజమైన 'సంఘం'గా గుర్తించింది.

బ్రిటిష్ ఇండియాలో స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ, సామంత రాజ్యాలుగా ఉన్న సంస్థానాల్లో పోరాడవద్దని నిర్ణయించుకున్నది. కాంగ్రెస్ పార్టీ వైఖరి తెలంగాణలో ఆర్య సమాజం పేరుతో పనిచేస్తున్న మతోన్మాదులకే తోడ్పడ్డది. ఔరంగాబాద్ ప్రాంతానికి చెందిన అడ్వకేట్ ఖాసీం రజ్వీ నాయకత్వంలో ఏర్పడిన 'రజాకార్' సంస్థ దొరల గడీల కేంద్రంగా రైతాంగం మీద దాడులు చేసింది. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల నాయకత్వంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం మొదలైన తర్వాతనే నాటి మతోన్మాదుల ప్రయత్నాలకు బ్రేకులు పడ్డాయి. భారతదేశ స్వాతంత్ర్యానంతరం సరిహద్దు ప్రాంతాల్లో భయంకరమైన మత కొట్లాటలు జరిగాయి. కానీ, హైదరాబాదు సంస్థానం భారతదేశంలో విలీనమైన సమయంలో కమ్యూనిస్టు ఉద్యమం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం బలహీనంగా ఉన్న మరఠ్వాడ ప్రాంతంలో తప్ప, తెలంగాణలో అలాంటి మత కొట్లాటలు జరగలేదు.






1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఒకవైపు భారత దేశం, మరోవైపు పాకిస్థాన్ స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. డిసెంబర్ 29న నాటి హోంమంత్రి సర్దార్ పటేల్ నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌తో యథాతథా ఒప్పందం సంతకాలు చేసారు. దీని ప్రకారం భారతదేశం, హైదరాబాదు సంస్థానం స్వతంత్ర మిత్ర దేశాలుగా వ్యవహరిస్తాయి. 1946 అక్టోబర్‌లో ప్రారంభమైన సాయుధ రైతాంగ పోరాటం 1948 సెప్టెంబర్ నాటికి ఉవ్వెత్తున లేచింది. గోల్కొండ కోటను కదిలించింది. నిజాం రాజు సింహాసనం కుప్పకూలే స్థితికి చేరుకున్నది. ఇంకేమాత్రం ఆలస్యం జరిగినా నిజాం రాచరికం ధ్వంసమై తెలంగాణ కమ్యూనిస్టుల వశమవుతుంది. ఇది గమనించిన నెహ్రూ ప్రభుత్వం సెప్టెంబర్ 13న ఇండియన్ యూనియన్ సైన్యాలను పంపారు. 17వ తేదీన హైదరాబాదు సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తున్నట్టు నిజాం రాజు ప్రకటించాడు. ఒకవైపు తెలంగాణ రైతాంగం నరహంతక నిజాం రాజు మీద సాయుధ పోరాటం చేస్తుంటే, భారత హోంమంత్రి సర్దార్ పటేల్, నిజాం రాజు పరస్పరం అభివాదంతో స్నేహభావం పంచుకున్నారు. నిజాం రాచరికాన్నే తిరస్కరిస్తున్న తెలం గాణ ప్రజలమీద ఆ నిజాం రాజునే 'రాజ ప్రముఖ్'గా నెహ్రూ-పటేల్ ప్రభుత్వం నియమించింది. క్రూరుడైన రజాకార్ నేత ఖాసీం రజ్వీని హోంమంత్రి సర్దార్ పటేల్ సకల మర్యాదలతో ప్రత్యేక విమానంలో పాకిస్తాన్‌కు పంపారు. ఉరికంబం ఎక్కవలసిన రాజుకే అధికారమిచ్చి గౌరవించడంతో పాటు, ఖాసీం రజ్వీ ప్రాణాలు కాపాడారు. అంతటితో ఆగలేదు. మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు నష్టపరిహారం, రాజ భరణాల పేరుతో ఏడాదికి కోటి రూపాయల చొప్పున ముట్టజెప్పారు. ఈ చరిత్రను బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న సర్దార్ పటేల్‌ను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. నిజాం రాజు మీద యుద్ధం చేసి రాజును లొంగదీసుకున్నట్టు నమ్మబలుకుతున్నారు. మరోవైపు ఆనాటి నెహ్రూ ప్రభుత్వమే నిజాంరాజు మీద యుద్ధం చేసి హైదరాబాదు రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసినట్టు కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకున్న నెహ్రూ-పటేల్ ప్రభుత్వమే నిజాంరాజుతో మాత్రం యథాతథ ఒప్పందం చేసుకున్న విషయాన్ని అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ రెండూ మరుగుపరుస్తున్నాయి.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లేకపోతే విలీనం గానీ, సెప్టెంబర్ 17కు ప్రత్యేకతగానీ లేవు. ఇది కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన పోరాట ఫలితం. ఈ మొత్తం పోరాటంతో అణువంత సంబంధంలేని ఆర్ఎస్ఎస్ మరోవైపు ఆనాడు జమ్మూకాశ్మీర్ రాజ్యం భారతదేశంలో విలీనం కావడాన్ని వ్యతిరేకించింది. స్వతంత్ర రాజ్యంగానే ఉండాలని చెప్పింది. ఇలాంటి ఆర్ఎస్ఎస్ దాని రాజకీయ విభాగమైన బీజేపీ ఇప్పుడు తెలంగాణ చరిత్రను, జమ్మూ కాశ్మీర్ చరిత్రనూ వక్రీకరిస్తున్నాయి. కొత్త తరాన్ని తప్పు దారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రతిదానికి మతంరంగు పులుముతున్నాయి. అధికార దాహం, స్వార్థ రాజకీయ ప్రయోజనాలే తప్ప చరిత్రను చరిత్రగా చూసేందుకు వీరు సిద్ధంగా లేరు. ■

> ఈ చరిత్రను బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న సర్దార్ పటేల్‌ను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. నిజాం రాజు మీద యుద్ధం చేసి రాజును లొంగదీసుకున్నట్టు నమ్మబలుకుతున్నారు. మరోవైపు ఆనాటి నెహ్రూ ప్రభుత్వమే నిజాంరాజు మీద యుద్ధం చేసి హైదరాబాదు రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసినట్టు కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకున్న నెహ్రూ-పటేల్ ప్రభుత్వమే నిజాంరాజుతో మాత్రం యథాతథ ఒప్పందం చేసుకున్న విషయాన్ని అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ రెండూ మరుగుపరుస్తున్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లేకపోతే విలీనం గానీ, సెప్టెంబర్ 17కు ప్రత్యేకతగానీ లేవు. ఇది కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన పోరాట ఫలితం.

ఉద్యమాల సారథి...లౌకిక శక్తుల వారధి

దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సీతారాం ఏచూరి మరణం తీరని లోటని 'న్యూస్‌క్లిక్' పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ చెప్పారు. ఏచూరి ఎన్నో ఉద్యమాలకు నేతృత్వం వహిం చారని, దేశంలో లౌకిక, ప్రజాతంత్ర శక్తుల కలయికకు వారధిలా పనిచేశారని కొనియాడారు. ఏచూరితో తన కున్న అనుబంధాన్ని, జాతికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ పోర్టల్‌లో ప్రబీర్ ఓ వ్యాసం రాశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే....



ప్రబీర్ పురకాయస్త

ఎమర్జెన్సీ సమయంలోనూ, ఆ తర్వాత సీతారాం ఏచూరి జేఎన్‌యూలో విద్యార్థి మాత్రమే కాదు. నాయకుడు కూడా. ఆ సమయంలో నేను కూడా జేఎన్‌యూ విద్యార్థినే. జేఎన్‌యూ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాల్సిందిగా ఇందిరా గాంధీకి వర్సిటీ విద్యార్థులు రాసిన లేఖను ఆయన చదువుతున్న చిత్రం ఆ సమయంలో బాగా ప్రాచుర్యం పొందింది. నాటి సీతారాం మాకు ఇప్పటికీ గుర్తున్నారు. ఏచూరి చిరునవ్వే ఆయనకు ఎంతో మంది స్నేహితులను ఇచ్చింది. తొలుత విద్యార్థి నేతగా, ఆ తర్వాత పార్టీ నేతగా, దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు నాయకుడిగా సీతారాం అనేక వారధులు నిర్మించారు. రాజకీయ కూటములు ఏర్పాటుచేశారు. సీతారాంతో విభేదించే వారు సైతం ఆయనను గౌరవించే వారు. ఆయన మరణం అశని పాతం. అంతకంటే ఎక్కువ కూడా. ఎందుకంటే స్వాతంత్రోద్యమ కాలం నుండి మనం వారసత్వంగా పొందిన దేశ మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో వాటిని ప్రతిఘటిం చేందుకు విశాల కూటములు ఏర్పడాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితులలో సీతారాం మరణించడం తీరని లోటేనని చెప్పాలి.

సంఘీభావాలు... ఆందోళనలు

మా విద్యార్థి రోజులలో...నేను, సీతారాం...మాకు అవసరమైన విద్య కోసం పోరాడడంతోనే సరిపెట్టు కోలేదు. రైతులు, కార్మికులకు సంఘీభావం తెలియజేశాము. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన వియత్నాం ఆందోళనకు మద్దతు తెలుపుతూ ప్రదర్శన నిర్వహించాము. చిలీలో అలండే ప్రభుత్వాన్ని కూలదోసి క్రూరమైన పినోచెట్ పాలనను తీసుకొచ్చేందుకు జరిగిన కుట్రను నిరసించాము. దేశంలో జరిగిన రైల్వే సమ్మెకు విద్యార్థులు...ముఖ్యంగా జేఎన్‌యూ విద్యార్థులు సంఘీభావం తెలిపారు. ఢిల్లీలో జరిగిన వస్త్ర పరిశ్రమ కార్మికుల సమ్మెకు కూడా మద్దతు ఇచ్చారు. పినోచెట్ కుట్ర తర్వాత జరిగిన కిస్సింజర్ పర్యటనను నిరసించారు. వియత్నాం ప్రజలకు బాసటగా నిలిచారు. ఎమర్జెన్సీ ఎత్తివేసిన సమయంలో జేఎన్‌యూ విద్యార్థి యూనియన్‌కు ఏచూరి



తొలిసారి అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాతి ఏడాదిలో రెండుసార్లు ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించారు.

'సంస్కరణల' ముసుగు తొలగించారు

మా విద్యార్థి జీవితం ముగిసే సమయంలో పార్టీకి భవిష్యత్ నాయకత్వాన్ని నిర్మించాల్సిన అవసర మున్నదని మా పాతతరం నేతలు నిర్ణయించారు. 1984లో జరిగిన పార్టీ 8వ జాతీయ మహాసభలలో ప్రకాష్ కరత్, సీతారాం ఏచూరిలకు కేంద్ర కమిటీలో స్థానం కల్పించారు. ఆ తర్వాత వారు పొలిట్‌బ్యూరోలో చేరారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి నాయకులకు, కొత్త తరానికి మధ్య కీలక అనుబంధం ఏర్పడడానికి ఈ నిర్ణయం ఉపకరించింది. స్వాతంత్రోద్యమ కాలం నాటి నాయకులతో పోలిస్తే మా తరం ఎదుర్కొన్న సవాళ్ల భిన్నంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. జాతీయ స్థాయిలో బలమైన లౌకిక ఆధారాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ 'సరళీకరణ' నినాదాన్ని అందిపుచ్చుకుంది. వలస పాలకులు వదిలి వెళ్లిన పేదరికాన్ని నిర్మూలించాల్సిన అవసరాన్ని ఆ పార్టీ పట్టించుకోలేదు. ఆర్థిక అంశాలలో బలమైన పట్టున్న సీతారాం 'సంస్కరణల' ముసుగును తొలగించే బాధ్యతను చేపట్టారు. ప్రభుత్వ రంగాన్ని బడా పెట్టుబడిదారులకు విక్రయించడమే ఈ సంస్కరణల లక్ష్యం. దేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థపై ఏచూరి చేసిన రచనలు, నయా ఉదారవాదంపై ఆయన సునిశిత విమర్శలు పార్టీ కార్యకర్తల ప్రచారానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి.

బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేసి...

అంతర్జాతీయ స్థాయిలో సోషలిస్టు దేశాలు బలహీనపడ్డాయి. అమెరికా సామ్రాజ్యవాదం అంతరించి పోదన్న నమ్మకం పెరిగింది. అమెరికా పంచన చేయడం మినహా మరో దారిలేదని మన రాజకీయ వర్గం విశ్వ సించింది. అలీనోద్యమానికి, తృతీయ ప్రపంచానికి సంఘీభావం తెలిపే విషయంలో మౌనముద్ర వహించింది. అమెరికాతో అంటకాగాలని బీజేపీ కూడా వాదించడం ప్రారంభించింది.

దేశ ఆర్థికవ్యవస్థను పూర్తిగా పెట్టుబడి దారుల చేతిలో పెట్టాలని చెప్పింది. మరో మాటలో చెప్పాలంటే ఇవాళ మనం చూస్తున్న క్రోనీ కాపిటలిజం వైపు సాగాలని సూచించింది. ఈ పరిస్థితులలో సీతారాం మరోసారి నడుం బిగించారు. బీజేపీ విభజన రాజకీయా లను వ్యతిరేకించే శక్తులన్నింటినీ కలిపేందుకు కృషి చేశారు. అన్ని వర్గాలనూ సంప్రదించే సామర్థ్యం కలిగిన సీతారాం దేశ లౌకిక స్వరూపాన్ని, స్వభావాన్ని కాపాడేందుకు అలుపెరుగని కృషి చేశారు. ఆయన ప్రయత్నాల ఫలితం ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో కన్పించింది.

లక్ష్యం దిశగా సాగడమే నివాళి

అయితే ఏచూరి లక్ష్యం ఇంతటితో ముగిసిపోలేదు. మనం సాగాల్సిన స్పష్టమైన దిశను ఆయన నిర్దేశిం చారు. ఇందుకోసం సీతారాం తన జీవితాన్ని పొదుపు చేసుకోకుండా ఖర్చు చేశారు. ఈ ప్రపంచం అణచివేత నుండి విముక్తి పొందాలని ఆయన జీవిత పర్యంతం తపనపడ్డారు. ఆయన పోరాటాన్ని మనమందరం ముందుకు తీసికెళ్లాల్సిన అవసరం ఉంది. అదే ఆయనకు మనం అర్పించగలిగే అసలైన నివాళి. ■

సౌర విప్లవంలో సువర్ణ అధ్యాయం సృష్టిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత మొదటి వంద రోజుల్లో ప్రతి రంగాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నించామని చెప్పారు. రాబోయే వెయ్యి సంవత్సరాల్లో అభివృద్ధికి అవసరమైన పునాదిని వేసేందుకు భారత్ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అగ్ర స్థాయికి చేరడమొక్కటే లక్ష్యం కాదని, ఆ స్థాయిని నిలుపుకోవడం అన్నింటికంటే కీలకమని మోడీ వ్యాఖ్యానించారు. ఈ వంద రోజుల్లో మా ప్రాధాన్యతలేమిటి, పనిచేసే వేగం, స్థాయి ఏమిటో మీరు చూడగలరని అన్నారు. 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలవాలంటే కావాల్సిన ఇంధన అవసరాలు ఏమిటో తెలుసునని, అయితే స్వంతంగా చమురు, గ్యాస్ వనరులు లేనందున, ఇంధనపరంగా స్వతంత్రులం కానందున సౌర, పవన, అణు, జల విద్యుత్‌లను బలోపేతం చేసుకుని మన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని నిర్ణయించినట్లు మోడీ చెప్పారు. హరిత భవితవ్యం, నెట్ జీరో అనే పదాలు మనకు సంబంధించినంతవరకు కేవలం ఫ్యాన్సీ పదాలు కావని, వాటిని సాధించేందుకు మనం కట్టుబడి వున్నామని చెప్పారు. సౌర విద్యుత్ నగరాలుగా అయోధ్యతో పాటూ మరో 16 నగరాలను అభివృద్ధిపరచాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. హరిత ఇంధన రంగంలో చాలా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పేదలకు ఏడు లక్షల ఇండ్లు కట్టాలని నిర్ణయం తీసుకున్నామని, రెండో పదవీ కాలం ముగిసే సరికి నాలుగు కోట్ల ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. 500గిగావాట్ల పునర్వినియోగ ఇంధన లక్ష్యాన్ని సాధించేందుకు అనేక స్థాయిల్లో భారత్ కృషి చేస్తోందన్నారు. పీఎం సూర్య ముఫ్త్ బిజిలీ యోజన అనేది విశిష్టమైన పై కప్పు సౌర పథకమని చెప్పారు. ఇది పెట్టుకునేవారికి ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రతి ఇంటి పైకప్పు మీద సౌర ఫలకాల ఏర్పాటుకు సాయపడుతుందన్నారు.

2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి

- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి :ప్రపంచ 4వ పునరుత్పాదక విద్యుత్ పెట్టుబడిదారుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో 2035 నాటికి 40 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం గుజరాత్‌లోని గాంధీనగర్ మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ప్రారంభమైన నాల్గవ ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనం, ఎగ్జిబిషన్ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో రానున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, గ్రీనపవర్‌తో ముడిపడి ఉన్నాయని వివరించారు. దానికి అవసరమైన వనరులు, నైపుణ్యం పుష్కలంగా ఉన్నాయని



తెలిపారు. 300 రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో దాదాపు 26.4 గిగావాట్ల సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నామన్నారు. భారతదేశంలో బలంగా గాలులు వీచే మొదటి ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఉందనీ, ఇక్కడ 150 మీటర్ల వద్ద దాదాపు 54 గిగావాట్ల గాలి సామర్థ్యం లభిస్తుందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుదుత్పత్తికి అవకాశాలున్నాయని చెప్పారు. రిజర్వాయర్లు, పాడుబడిన గనుల్లో నది, దాని వెలుపల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు చేపట్టొచ్చని అన్నారు. హైడ్రోజన్, జియో థర్మల్, మినీ హైడల్ విద్యుదుత్పత్తికి అవకాశాలున్నాయని తెలిపారు. గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డిస్కంల సీఎమ్‌డీలు ముషారఫ్ ఫారూఖీ, వరుణ్‌రెడ్డి, రెడ్కో చైర్మెన్ వావిళ్ల అనీల తదితరులు పాల్గొన్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పెట్టుబడిదారులతో భేటీ

నాలుగురోజులు జరిగే ఈ సదస్సులో ఔత్సాహిక పెట్టుబడిదారులు, కంపెనీల ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయా కంపెనీల చైర్మెన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు స్వదేశీ, విదేశీ సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.

సమర్థవంతమైన ఆదేశాలు జారీ చేయాలి

- సీజేఐ చంద్రచూడ్‌కు వెయ్యిమందికి పైగా ప్రముఖులు, సంస్థల లేఖ
- సుమోటోగా తీసుకున్నా ఇంత జాప్యమా ?

ముంబయి : ఆర్‌జీకార్ ఆస్పత్రిలో జరిగిన జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య కేసులో సమర్థవంతమైన న్యాయపరమైన ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ పౌర సంఘాలు, ప్రముఖులు, మేధావులు భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్‌కు ఆదివారం లేఖ రాశారు. వెయ్యి మందికి పైగా ప్రముఖులు, 55 సంస్థలు ఈ బహిరంగ లేఖ రాశాయి. సౌత్ ఆసియన్ సాలిడారిటీ కలెక్టివ్, వేవ్ ఫౌండేషన్, లాయర్స్ కలెక్టివ్, సీపీఐ(ఎం), ఆదివాసీ మహిళల నెట్‌వర్క్ వంటి సంస్థలు ఇందులో వున్నాయి. రేపిస్టులను, హంతకులను గుర్తించి, అరెస్టు చేసి, కఠినంగా శిక్షించడంతో సహా ప్రధానంగా 9 డిమాండ్లను ఆ లేఖలో ప్రస్తావించారు. జాతీయ టాస్క్ ఫోర్స్ (ఎన్‌టిఎఫ్) కూర్పును సుప్రీంకోర్టు మార్చాలని కోరారు. ఆరోగ్య రంగంలో వ్యవస్థాగతమైన లోపాలు, లొసుగులు, అవినీతి రాకెట్ల గురించి తెలుసుకోవడానికి సమర్థవంతమైన రీతిలో నిజ నిర్ధారణ జరగడానికి వీలుగా ఈ టాస్క్ ఫోర్స్‌లో డాక్టర్లు, విద్యార్థులు, హక్కుల కార్యకర్తలు, లాయర్లను తీసుకోవాలని కోరారు. అలాగే ఎన్‌టిఎఫ్, ఆందోళన చేస్తున్న జూనియర్‌డాక్టర్లతో, విద్యార్థులు, మహిళలు, ఫెమినిస్ట్ సంఘాలు, వేదికలు ఇలా ఈ ఉద్యమంలో భాగస్తులైన వారితో సంప్రదింపులు జరపాల్సిన అవసరం వుందని ఆ లేఖ పేర్కొంది. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడంతో పాటూ విచారణా ప్రక్రియను మరింత వేగిరపరిచేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలని కోరింది. తప్పు చేసిన పోలీసు అధికారులు, స్థానిక పార్టీ కార్యకర్తలు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో శాంతియుతంగా ఆందోళన జరుపుతున్నవారిపై భౌతికంగా దాడికి దిగిన వారు ఇలా అందరిపై చర్యలకు ఆదేశించాలన్నారు.

సుప్రీం కోర్టు ఈకేసును సుమోటోగా స్వీకరించినా ఇక ఇలాగే ప్రతిష్టంభనలో వుండడం పట్ల వారు విస్మయం వ్యక్తం చేశారు. ఆందోళనకారుల ఆవేదనను, ఆగ్రహావేశాలను బాధను పరిష్కరించడంలో సుప్రీం విఫలమైందన్నారు. నెల రోజులు గడిచినా, ఇంకా సీబీఐ ఈ కేసులో ఎలాంటి నిర్ధారణలకు రాలేదని ఆ లేఖ పేర్కొంది.

అక్టోబర్‌లో కొత్త రేషన్‌కార్డులు

- హెల్త్‌కార్డులు కూడా
- అర్హతను ఖరారు చేసేందుకు త్వరలో మరో భేటీ
- రేషన్ కార్డుల అర్హతపై రాజకీయ పార్టీలకు లేఖలు : క్యాబినెట్ సబ్ కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. దీనితో పాటు హెల్త్‌కార్డుల ప్రక్రియనూ మొదలు పెట్టనున్నారు. ఈ మేరకు కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీపై సోమవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం 4వ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి తుది ప్రక్రియ, మార్గదర్శకాల ఖరారు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డు, హెల్త్‌కార్డులు విడివిడిగా అందజేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులు ఉండగా, 2,81,70,000 మంది లబ్దిదారులు ఉన్నట్టు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు,హెల్త్ కార్డుల జారీపై విధి విధానాలు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నిబంధనలు, ఏ విధంగా సాఫీగా ముందుకు వెళ్లాలన్న అంశాలపై సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఎలా ఉండాలన్న అంశంపై రాజకీయ పార్టీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే లేఖలు రాశామని చెప్పారు. త్వరలోనే మరోసారి సమావేశమై తెల్ల రేషన్ కార్డులకు ఎవరు అర్హులనే విషయంపై ఏకాభిప్రాయానికి రానున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 16 మంది ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలపై చర్చించినట్టు తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష బీఆర్‌ఎస్ ఇచ్చే సూచనల విషయంలో తాము ఎలాంటి భేషజాలకు పోకుండా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, హెల్త్‌కార్డు రెండూ కూడా స్మార్ట్ కార్డులు జారీ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, సంయుక్త సంచాలకులు ప్రియాంక ఆల పాల్గొన్నారు.

నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తం



(మొదటిపేజీ తరువాయి)

బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్స్‌లకు సంబంధించి రికార్డులు మెయింటెన్ చేయడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ప్రతీ గంటకోసారి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్టు ముఖ్యమంత్రికి నగర పోలీస్ కమిషనర్ సివి. ఆనంద్ ఈ సందర్భంగా వివరించారు.

తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లు

(మొదటిపేజీ తరువాయి)

మార్గంలో మొదటిది. దీంతో పాటు నాగ్‌పూర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోడీ ప్రారంభించారు. ఇది 19వ తేదీ నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.దుర్గ్-విశాఖపట్నం (20829) వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు(గురువారాలు మినహా) 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-దుర్గ్ (20830) వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు (గురువారాలు మినహా) 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు క్రమంగార తిరగనుంది.

వందేభారత్ రైళ్ల ప్రారంభం సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లోనే ప్రతిపక్షాలు తనను అనేకసార్లు ఎగతాళి చేశాయన్నారు. అయితే, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని తాను నిర్ణయించుకున్నట్టు తెలిపారు. వంద రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తి చేయడంపైనే దష్టి సారించానని తెలిపారు.

"దేశాభివద్ధి కోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదు. విదేశాల్లోనూ మన అభివద్ధి కోసం ప్రయత్నాలు జరిగాయి. ఈ వంద రోజుల్లో రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. 3 కోట్ల ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చాం. వేగంగా ఆ పనులు చేపడతాం. గ్రామ, పట్టణ ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంపై దష్టి సారిస్తున్నాం" అని ఈ సందర్భంగా మోడీ పేర్కొన్నారు.

ఒకవైపు దేశంలోని ప్రతి పౌరుడు ప్రపంచంలో భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్ కావాలని కోరుకుంటుంటే.. మరోవైపు కొంతమంది మాత్రం తప్పుడు పనులు చేస్తూ.. దేశ సమైక్యతపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఈ శతాబ్దం మన దేశానికి బంగారు కాలమని.. వచ్చే 25 ఏండ్లలో భారత్‌ను అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహమా?

కేటీఆర్ ఆగ్రహం

నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలకు పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలకు పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తామని తెలిపారు. ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఆత్మను తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం సరికాదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా మంగళవారం రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులతో సహా తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తూ నిరసన తెలపాలని కోరారు. వెంటనే రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు. లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు.

తెలంగాణ సచివాలయం, అమరజ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ మనో భావాల కన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఢిల్లీ బాసుల మెప్పు పొందటమే ముఖ్యమైందని దుయ్యబట్టారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్న వారికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్‌ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)



చరిత్ర ఏం తెలుసని సీఎం చమత్కరించారు. స్వాతంత్రోద్యమ సమయంలో నెహ్రూ పదేండ్లు జైలు జీవితం గడిపారని చెప్పారు. దేశ తొలి ప్రధానిగా 563 సంస్థానాలను ఆయన దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. తొలినాళ్లలో విద్యా సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిచ్చి ఉన్నత విద్యా సంస్థలు, సాగునీటి ప్రాజెక్టులు నెలకొల్పారని చెప్పారు. తెలుగు రైతులకు సాగునీరందిస్తున్న నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు నెహ్రూ హయాంలో కట్టినవేనని సీఎం గుర్తు చేశారు. ఇందిరాగాంధీ కాలంలో తీసుకొచ్చిన రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, సీలింగ్ యాక్ట్ వల్ల దేశంలో కోట్లాది మంది పేదలకు మేలు జరిగిందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పేదలకు హక్కులు కల్పించామని చెప్పారు. 18 ఏండ్లకే ఓటు హక్కు, స్థానిక సంస్థలకు నేరుగా నిధులు, మహిళా రిజర్వేషన్లు రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే సాధ్యమయ్యాయని వివరించారు. ఆయన దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేయకుంటే కేటీఆర్ అమెరికా పోయి చదివేటోడు కాదనీ, గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునేటోడని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ త్యాగాల కుటుంబం గురించి మాట్లాడే హక్కు దోపిడీ కుటుంబానికి లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో పరిపాలన చేయాలనే ఉద్దేశంతో ఆయన విగ్రహాన్ని సచివాలయం ముందు సీఎం నెలకొల్పారని అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహ రూపశిల్పి రమణా రెడ్డిని ఈ సందర్భంగా సీఎం, మంత్రులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డి శ్రీధర్‌బాబు, సీతక్క, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కేకే, వేంనరేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం

- చిక్కుల్లేకుండా అమలు చేయడమే లక్ష్యం : మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎస్సీ వర్గీకరణపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా, పగడ్బందీగా అమలు చేయడమే తమ లక్ష్యమని దీనిపై ఏర్పాటైన ఉపసంఘం స్పష్టం చేసింది. దీనికోసం ఇప్పటికే వర్గీకరణ అమల్లో ఉన్న పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాల్లో అధ్యాయనం చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలు కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం జలసౌధలో భేటీ అయ్యింది. మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, లోక్‌సభ సభ్యులు మల్లు రవి, ఎస్సీ సంక్షేమాభివృద్ధి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ డీకే శ్రీదేవి, పీఆర్సీ చైర్మెన్ శివశంకర్, కార్యదర్శి శరత్, లా సెక్రటరీ రేండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సమావేశ వివరాలను ఉపసంఘం చైర్మెన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారు. సుప్రీం తీర్పును మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తున్నదని తెలిపారు. దీనిపై వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ప్రజాభిప్రాయాలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. న్యాయపరమైన అంశాల్లో నిపుణుల సూచనలు తీసుకుంటామన్నారు.

సోనియా మెప్పు కోసం రేవంత్ పాకులాట

- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోనియాగాంధీ మెప్పు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాకులాడుతున్నారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేయడాన్ని తప్పుపట్టారు. ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకోవడానికి తెలంగాణ ఆత్మను తాకట్టు పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. "2023 జూన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుకు సంబంధించి డిజైన్లను రూపొందించింది ఒక వైపు సెక్రటేరియట్, మరో వైపు అమర జ్యోతి, మధ్యలో తెలంగాణ తల్లిని పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణ ఆత్మ లింక్‌ను కట్ చేసి రాజీవ్ విగ్రహం పెట్టారు ఎన్నికల ముందిచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల్లో నెలకొంటున్న అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ జ్ఞాపకాలు లేకుండా చేయాలనే విఫల ప్రయత్నం సాగుతోంది. తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తున్నది. తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారు" అని హెచ్చరించారు. తాము తిరిగి అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి గౌరవం పెరిగేలా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అమరజ్యోతితో పాటు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలు చూసేందుకు అనుమతించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

లైంగికంగా వేధిస్తున్నారంటూ.. జానీ మాస్టర్‌పై కేసు

- రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేసిన మహిళా డ్యాన్సర్ : వివరాలు వెల్లడించిన నార్సింగి సీఐ హరికృష్ణారెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

ప్రముఖ డ్యాన్సర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పీఎస్‌లో కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధింపులకు గురిచేశారని మహిళా డ్యాన్సర్ రెండు రోజుల క్రితం రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నార్సింగి పీఎస్‌కు బదిలీ చేశారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నార్సింగి సీఐ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జానీ మాస్టర్ వద్ద ఓ యువతీ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా 2019 నుంచి పనిచేస్తోంది. అయితే ఓ సారి ముంబాయి వెళ్లినప్పుడు యువతీపై జానీ మాస్టర్ వేధింపులకు పాల్పడ్డారు. షూటింగ్ సమయంలోనూ పలుమార్లు ఆమెను లైంగికంగా వేధించాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తారని బెదిరించాడు. ఇటీవల కూడా ఆమెపై వేధింపులకు పాల్పడుతూ 'ఇదే చివరి షూటింగ్' అంటూ ఆమె ఇంటికి పార్శిల్ పంపించాడు. దాంతో బాధితురాలు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసింది. జానీ మాస్టర్ తనను వేధింపులకు గురిచేస్తున్నాడని, అతని నుంచి తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొంది. తనకు అవకాశాలు లేకుండా చేస్తానని బెదిరించాడని తెలిపింది. రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేశారు. సోమవారం నార్సింగి పోలీసులు జానీ మాస్టర్‌పై ఐపీసీ సెక్షన్ 376 కింద రేప్ కేసుతో పాటు క్రిమినల్, బెదిరింపు, 323 కింద కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ చేపట్టి, జానీ మాస్టర్‌పై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.


జనసేన నుంచి జానీ మాస్టర్ సస్పెన్షన్

జానీ మాస్టర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జనసేన పార్టీ నిర్ణయం తీసుకుంది. ఆయనపై యువతీ పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుంటూ సోమవారం పార్టీ నేత వేములపాటి అజయ్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. జానీ మాస్టర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, తక్షణమే ఈ నిర్ణయం అమలులోకి వస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నిమజ్జనంలో అపశృతి

- చెరువులో మునిగి ఒకరు, గుండెపోటులో మరో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/గండిపేట్



గణేశ్ నిమజ్జనం వేళ అపశృతి చోటుచేసుకుంది. చెరువులో గణేశ్ ప్రతిమను నిమజ్జనం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు, ఉత్సాహంగా డాన్స్ చేస్తూ వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న మరో యువకుడు సడెన్‌గా గుండెపోటుతో మృతిచెందిన ఘటనలు కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జిగారి రాకేష్ (23) వినాయక నిమజ్జనం కార్యక్రమానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతయ్యాడు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులో నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండి ఉండటం వల్ల గల్లంతైన వ్యక్తి మృతదేహం లభించలేదు. దాంతో గజ ఈతగాళ్ల సహాయంతో గంటల తరబడి చెరువులో గాలింపు చేపట్టగా ఎట్టకేలకు మధ్యాహ్నం మృతదేహం లభించింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు.

గుండెపోటుతో సాఫ్ట్‌వేర్ మృతి

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఆదివారం రాత్రి వినాయక నిమజ్జనం నిర్వహించగా.. ఈ వేడుకల్లో సాఫ్ట్‌వేర్ శ్యాంప్రసాద్ (25)...లడ్డు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొని రూ.15లక్షల వరకు పాడాడు. అయితే రూ.16లక్షలకు మరో వ్యక్తి లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన వినాయక నిమజ్జన ఊరేగింపులో శ్యాంప్రసాద్ ఉల్లాసంగా పాల్గొని డ్యాన్స్ చేశారు. అనంతరం ఇంటికి వెళ్లిన శ్యాంప్రసాద్ ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోజురోజుకూ విద్యావ్యవస్థ పతనం

సంక్షేమహాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఎం బ్రేక్‌ఫాస్ట్‌ను ప్రారంభించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రోజురోజుకూ విద్యావ్యవస్థ పతనమవుతోన్నదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలనే ఆలోచనతో గురుకులాలను ప్రారంభించారని గుర్తు చేశారు. పెద్దఎత్తున నిధులు కేటాయించారని పేర్కొన్నారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకుందని తెలిపారు. కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారని వివరించారు. టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు 1,864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న బడులు 9,447 ఉన్నాయని తెలిపారు. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609 ఉన్నాయని పేర్కొన్నారు. తొమ్మిది నెలల పాలనలో 26,287 ప్రభుత్వ పాఠశాలల్లో 20 వేల స్కూళ్లలో పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చారని తెలిపారు. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారని వివరించారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికిపైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలయ్యారనీ, 40మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి :

- ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే దాదాపు 1,900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయాలి.
- పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
- పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
- సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
- మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థితిని మార్చాలి.
- ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
- పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వాటివి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
- ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గురుకుల విద్యార్థులకు రూ.62 (కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) వెంటనే ఇవ్వాలి.
- కాలేజీ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రతినెలా అందాల్సిన రూ.500 పాకెట్ మనీ వెంటనే చెల్లించాలి.
- ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫారాలను వెంటనే అందించాలి.

లాల్ నీల్ ఐక్యతకు వారధి బొజ్జా తారకం

వర్ధంతిసభలో గడ్డం జాన్సీ, స్కైలాబ్ బాబు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లాల్‌నీల్ ఐక్యతకు వారధిగా బొజ్జతారకం ఎంతో కృషి చేశారని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, దళిత స్త్రీ విముక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్పీఐ అధ్యక్షులు జన్ను సాంబయ్య అధ్యక్షతన తారకం వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారంచేడు, చుండూరుల నుంచి లక్ష్మింపేట వరకు తాను మరణించే వరకు దళితులపై దాష్టీకాలను ఖండిస్తూ ప్రత్యక్ష వుద్యమాలు నిర్మించారని తెలిపారు. కుల, వర్గ ఉద్యమాలు జమిలిగా నడపాలనీ, లాల్ నీల్ శక్తుల ఐక్యతకు వారధిగా నిలిచారని పేర్కొన్నారు.ఆయన నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు.1990 దశాబ్దంలోనే " కులము - వర్గము" అనే చారిత్రాత్మక సిద్ధాంత గ్రంథాన్ని రాశారని గుర్తు చేశారు. దేశంలో వర్గం ప్రాధాన్యతతో పాటు , కులం ప్రాధాన్యత గురించి ప్రస్తావించారని పేర్కొన్నారు. దళిత- వామపక్ష ఉద్యమాలు విద్వేష రహితంగా కలిసి పనిచేయకపోతే దేశానికి భవిష్యత్తు లేదని విశ్వసించారని గుర్తు చేశారు. ఆయన పీడిత వర్గ ఐక్యత, సామాజిక న్యాయం కోసం కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ ఆర్పీఐ రాష్ట్ర కార్యదర్శి అంకేశ్వరపు రమేష్, ఉపాధ్యక్షులు నక్క భిక్షపతి, కార్యదర్శి పార్నంది రమేష్ చంద్ర, మహిళా నాయకురాలు పీసరి రజిత, షాహిదా బేగం, బాణాల మరియ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను ఈ గడ్డ ఎప్పటికీ మర్చిపోదు

- విమోచన దినోత్సవంపై కేసీఆర్ మాట తప్పారు : ఈటల రాజేందర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల మూక దాడులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పత్రిక రచయితలు, ఉద్యమకారులు, మేధావులు ఎంతో మంది చనిపోయారనీ, ఆ అమరుల త్యాగాలను తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరిచిపోదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. సోమవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో విమోచన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ జాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టవద్దని చాలా సందర్భాల్లో మాట్లాడినా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిన పాపానపోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విమోచన దినాన్ని భాజాప్త జరిపి తీరుతామని చెప్పిన కేసీఆర్ కూడా రాజకీయ ఒత్తిళ్లకు లోనయ్యి తెలంగాణ జాతిని, ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానపరిచాడన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలోనూ, ఆ తర్వాత కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని బీజేపీ చెప్పిందనీ, ఇప్పుడు చేసి చూపెడుతున్నదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో మంగళవారం ఉదయం 8 గంటలకు పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోబోతున్నామన్నారు. మేధావులు, సంఘసంస్కర్తలు, రాజకీయనాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వతంత్రం కొన్ని వేలాదిమంది అమరులు వాళ్ల అమూల్యమైన ప్రాణాల వల్లనే దక్కిందన్నారు. ప్రతి ఊర్లో జెండా పండుగ జరుపుకొని తెలంగాణ జాతి విమోచన దినోత్సవం గొప్పగా జరుపుకోవాలని విజ్ఞప్తిచేశారు.

స్నేహితుని భార్యపై లైంగికదాడికి యత్నం

తిరస్కరించడంతో గొంతు నులిమి హత్య

- కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుని అరెస్టు, రిమాండ్
- వివరాలు వెల్లడించిన శంషాబాద్ ఏసీపీ, సీఐ



నవతెలంగాణ-కొత్తూరు

స్నేహితుని భార్యపై లైంగికదాడికి యత్నించి హత్య చేసిన నిందితున్ని సోమవారం పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 12వ తేదీ జరిగిన ఈ ఘటనపై మృతురాలి కూతురు రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లోనే నిందితుడిని పట్టుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ నరసింహారావు సోమవారం మీడియాకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ఇముల్ నర్వ గ్రామానికి చెందిన యాదమ్మ (45) భర్త ఐదేండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉండగా కొత్తూరులోని లేబర్ అడ్డా మీద యాదమ్మ పనులు చేసుకుంటూ తన ఇద్దరు కూతుర్ల పెండ్లిండ్లు చేసింది. అయితే పని ప్రదేశంలో ఆమెకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన రామారావుతో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి స్థానికంగా ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. వీరిద్దరూ నిందితుడు మేస్త్రి బాబురావు దగ్గర పనులు చేసేవారు. కాగా, యాదమ్మపై కన్నేసిన బాబురావు ఆమెను ఎలాగైనా లొంగదీసుకోవాలని ఆమెతో చనువుగా ఉంటూ దగ్గరయ్యే ప్రయత్నం చేసేవాడు. ఈ క్రమంలోనే రామారావు సొంత పనుల మీద తన స్వగ్రామానికి వెళ్లాడు. ఇదే అవకాశంగా భావించిన బాబురావు కల్లు ప్యాకెట్‌తో ఈ నెల 12వ తేదీ ఉదయం యాదమ్మ ఇంటికి వెళ్లాడు. అలాగే సాయంత్రం మరొక కల్లు ప్యాకెట్, మద్యం బాటిల్‌తో ఆమె ఇంటికి వెళ్లగా.. ఇద్దరూ కలిసి మద్యం తాగారు. అనంతరం ఆమెపై లైంగికదాడికి యత్నించగా తిరస్కరించింది. దాంతో ఎక్కడ విషయం బయటికి వస్తుందేమోనని భయపడి ఆమె మొహంపై పిడుగులు గుద్ది, గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. అతన్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఏర్పాట్లు చేయాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణేష్ నిమజ్జనం సందర్భంగా వైద్యారోగ్య శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్యాన్ని అందించేందుకు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలని నిర్దేశించారు. హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం జరుగుతున్న ప్రాంతాల్లో 30 చోట్ల హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.

'గల్ఫ్' కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియో

- వారి కోసం ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధి నిమిత్తం తెలంగాణ నుంచి గల్ఫ్‌కు వెళ్లి, అక్కడ మరణించిన కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఆయా కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియోను ఇవ్వనున్నట్టు తెలిపింది. 07.12.23 తర్వాత మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇది వర్తిస్తుందని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గల్ఫ్‌లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసేందుకు వీలుగా ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ జీవోలో పేర్కొన్నారు. వారి కుటుంబాలు తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో 'ప్రవాసి ప్రజావాణి'ని ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు తగు ప్రాధాన్యతనిస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రతీయేటా ప్రజాపాలనా దినోత్సవం

ఇప్పటి నుంచి ప్రతీయేటా సెప్టెంబరు 17న 'తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవాన్ని' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి సోమవారం జీవో జారీ చేశారు.

ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్

- మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ నుంచి సన్నాలకు (ధాన్యం) రూ.500 బోనస్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారంనాడాయన సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి విలేకరులతో మాట్లాడారు. తమపార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో ఇదీ ఒకటి అనీ, దాన్ని ఇప్పుడు అమల్లోకి తెస్తున్నామని చెప్పారు. రాష్ట్ర రైతాంగానికి దీనివల్ల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ తరహా నిర్ణయం గతంలో ఏ ప్రభుత్వం తీసుకోలేదనీ, రైతుల్ని రాజులుగా చూడటమే తమ లక్ష్యమనీ, అందుకే ఈ తరహా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నామన్నారు.

సెప్టెంబర్ 17తో బీజేపీకి సంబంధం లేదు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబర్ 17తో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జి.చిన్నారెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియాపాయింట్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన విలీనం చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడం బీజేపీ నాయకులకు తగదని హితవు పలికారు. "చరిత్ర ఆధారంగా భవిష్యత్ నిర్మాణం జరుగుతుంది. భావి తరాలకు చారిత్రక వాస్తవాలు తెలిపాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఉంటుంది. స్వార్థ రాజకీయాల కోసం చరిత్రను కక్రీకరించే ప్రయత్నం బీజేపీ చేస్తున్నది. హైదరాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం, విమోచన అంశంలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర. అసలు విషయం పక్కదారి పట్టించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలి" అని పిలుపు నిచ్చారు. తెలంగాణ పట్ల కాంగ్రెస్ చిత్త శుద్ధిని ఎవరు శంకించాల్సిన అవసరం లేదని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా బీజేపీతో పాటు ఇతర పక్షాలు వాస్తవాలు మాట్లాడాలని సూచించారు.

సీఎం సహాయనిధికి గల్లా అరుణకుమారి రూ.కోటి విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధికి పలువురు ప్రముఖుల విరాళాలందించారు. సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రిని కలిసిన మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అమర్ రాజా గ్రూప్ తరపున సీఎం సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేశారు. మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షల విరాళంతో పాటు రాంచరణ్ తరపున మరో రూ.50 లక్షల చెక్కును ఇచ్చారు. గరుడపల్లి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు, మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి రూ.25 లక్షలు, సినీ నటుడు విశ్వక్ సేన్ రూ.10 లక్షలు, సినీ నటుడు సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, సినీ నటుడు అలీ రూ.3 లక్షల విరాళం అందజేశారు.

డిగ్రీలో చేరే గడువు 19 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం 2024-25 విద్యాసంవత్సరంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో డిగ్రీ కాలేజీల్లో చేరే గడువును ఈనెల 19 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక విడతలో సీట్లు కేటాయించిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువును కూడా ఈనెల 19 వరకు పొడిగించామని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. దోస్త్ ప్రత్యేక విడతలో 12,756 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు.

అనుమానాస్పద స్థితిలో నర్సింగ్ విద్యార్థి మృతి

- గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఘటన
- తమ కూతురిపై లైంగికదాడి చేసి హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-మియాపూర్



అనుమానాస్పద స్థితిలో నర్సింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన శృతి(23) నార్సింగ్ విద్యార్థిని. గతంలో యశోద ఆస్పత్రిలో ట్రైనీ నర్సుగా పనిచేసింది. కొంతకాలం క్రితం జాబ్ మానేసి ఇంటికి వెళ్లిన శృతి.. ఇటీవలే తన స్నేహితులతో కలిసి నగరానికి తిరిగి వచ్చింది. వారంతా గచ్చిబౌలిలోని చిన్న అంజయ్యనగర్‌లో రెడ్ స్టోన్ హోటల్‌లో దిగారు. ఆదివారం రాత్రి భోజనం చేసిన తర్వాత ఆమె స్నేహితులు బయటకు వెళ్లగా.. ఆమె మాత్రం హోటల్ గదిలోనే ఉంది. సోమవారం ఉదయం తెల్లవారుజామున వారు హోటల్ గదికి వచ్చి చూడగా శృతి ఉరేసుకుని ఉంది. వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హోటల్ గదిలోని బెడ్ కింద మూడు బీర్ బాటిళ్లు, ఒక వాటర్ బాటిల్, చిప్స్ ప్యాకెట్, ఇతర వస్తువులు, అలాగే గదిలో రక్తపు మరకలు కూడా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మా కూతురిది హత్యే : కుటుంబ సభ్యులు

తమ కూతురు శృతిపై లైంగికదాడి చేసి హత్య చేశారని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని తెలిపారు. హోటల్ గదిలో దొరికిన వస్తువులే సాక్ష్యమని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-హయత్‌నగర్ /వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హై కోర్ట్ కాలనీ, బీడీల్ కాలనీ, శాంతి నగర్, మైత్రి మధుర, పాత హనుమాన్ దేవాలయం హయత్ నగర్ సుబ్రమణ్య నగర్ పలు కాలనీ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి డివిజన్ లోని ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని మహా గణపతిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



గణనాథులవద్ద యాకుత్ పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామా సుందర్ రెడ్డి, భక్తులు డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ కాలనీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. నవతెలంగాణ-చంపాపేట్

గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గణేష్ నిమజ్జనానికి జీహెచ్ఎంసీ విస్తృత ఏర్పాట్లు చేసిందని, నగరంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి నగర ప్రజలను కోరారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనంలో బాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు మేయర్ వెల్లడించారు. సోమవారం మేయర్ మాట్లాడారు. జీహెచ్ఎంసీ ప్రతి ఏటా నిమజ్జనం కొరకు తమ సమీప ప్రాంతంలో నిమజ్జన కొలనులను (పాండ్)లను 73 లోకేషన్లలో వివిధ రకాల పాండ్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. ముఖ్యంగా బేబీ పాండ్స్, పోర్ట్ టేబుల్, ఎక్సలేటర్ పాండ్స్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 172 రోడ్ల నిర్వహణ, 36 ట్రాన్స్ పోర్ట్ పనులు, 140 స్టాటిక్, 295 మొబైల్ క్రేన్‌లు ఏర్పాటు, 169 గణేష్ యాక్షన్ టీమ్స్, 309 మొబైల్ టాయిలెట్స్, 52,270 తాత్కాలిక విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు.

రైతాంగా పోరాటంలో నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి
- హయత్‌నగర్ నుంచి ఎల్బీనగర్ వరకు బైక్ ర్యాలీ



నవతెలంగాణ-వనస్థలిపురం/ఎల్బీనగర్/హయత్‌నగర్

రైతాంగా పోరాటంలో నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ నాటి నవాబు భూస్వామి దొరల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు కొంతమంది వక్రీకరించి హిందూ ముస్లిం వ్యతిరేక పోరాటంగా చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రను మార్చడానికి సిద్ధమవుతున్నారన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని తెలిపారు. నాడు తెలంగాణ వ్యాప్తంగా వట్టి చాకిరికి భూస్వాముల దోపిడీ నవాబుల దోపిడీ కొనసాగిందన్నారు. పేద జనం ఆయుధం పట్టి సాయుధ పోరాటం నిర్వహించగా 4000 మంది అమరవీరుల య్యారని అన్నారు. ఆ పోరాటాన్ని స్మరించుకొని ఆనాటి అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి బైక్ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.

బైక్ ర్యాలీ హయత్ నగర్ నుండి ఎల్బీనగర్ చిట్యాల ఐలమ్మ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకు సిహెచ్ వెంకన్న అధ్యక్షత వహించగా నాయకులు మాట్లాడారు. నాడు అనేకమంది యోధులు పోరాటంలో అసువులను భాసారని.. అలాంటి వీరులను స్మరించుకొని నేడు సంస్మరణ దినం సభను నిర్వహించినట్టు చెప్పారు. ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి , పార్టీ సర్కిల్ కార్యదర్శులు ఆలేటి ఎల్లయ్య, సీహెచ్ వెంకన్న, మల్లెపాక వీరయ్య, బి కనకయ్య, చింతపల్లి కష్ణయ్య, సీహెచ్ మల్లేశం, రామస్వామి, మనోహర్, కట్టా శ్రీనివాస్, మూర్తి, ముషం నరహరి నరహరి, ముత్యాలు, రాములు, గోపి, దుర్గారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .



సాయుధ పోరాట వారోత్సవాల సభ



నవతెలంగాణ -ఎల్బీనగర్

సీపీఐ సరూర్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ సీపీఐ సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి బోయ పల్లి రాములు గౌడ్ అధ్యక్షతన ఎస్‌పి డేంగే భవన్ నాగోల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రవీంద్ర చారి పాల్గొన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ ,మగ్దుల్ మొహిద్దిన్, రావి నారాయణరెడ్డి లాంటి అనేకమంది తెలంగాణ విముక్తి కోసం పోరాడారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతున్నది ఎర్రజెండా పార్టీలే అన్నారు. పేదలు, కష్టజీవులు, కమ్యూనిస్టులు తుపాకులు పట్టుకొని నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడి 4,000 మంది అమరులైనారు అన్నారు. తర్వాత తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు ఇంత చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బాతరాజు నరసింహ, సహాయ కార్యదర్శిలు కందుల సుధాకర్, బోయపల్లి రాములు గౌడ్ ,ఏఐటీసీ సరూర్ నగర్ మండల కార్యదర్శి ఎం మదిలేటి, ఏఐఎస్ఎఫ్ సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి బాతరాజు, రేణుక శాఖ కార్యదర్శి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్



నవతెలంగాణ-చంపాపేట్

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఇస్లావత్ సేవ, మంత్ర్యనాయక్ అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో మేరమ్మ యాడి ఆశీస్సులతో గిరిజనులు దినదిన అభివృద్ధి చెందాలని గిరిజన నాయకుల ఆధ్వర్యంలో బంజారాల 'తీజ్ ఫెస్టివల్' వినాయక చవితి ఉత్సవాలకు నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ మేరా మా యాడి మండపం ఆవరణలో ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా పండుగలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. గిరిజన సోదరులు అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గణేష్ లడ్డూ రూ.1 లక్ష 32 వేల 116 కు మూడవత్ శ్రీను నాయక్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కేశ్య నాయక్, గోవింద్, విస్లావత్ వెంకట్ రామ్, శ్రీను, రవి, కోట, మోతిలాల్ కళ్యాణ్ రాజు ఎస్. కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేబూత్ దీని ఇన్ ప్రారంభోత్సవంలో కళ్లెం నవజీవన్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్.రెడ్డి డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రేబూత్ దీని ఇన్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యాజమాన్యం శ్రీ రామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ వ్యాపారం లో రాణించి రాబోవు కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సంస్థ యజమాన్యం ముఖ్య అతిథిని శాలువాతో సన్మానించారు. ప్రారంభోత్సవానికి వచ్చేసిన ముఖ్య అతిథులకు, కస్టమర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





రూ. 10,50,000 పలికిన లడ్డూ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హస్తినాపురం టీఎన్ఆర్ సులక్షన అపార్ట్మెంట్‌లో అపార్ట్మెంట్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని లడ్డు వేలంపాట లో న్యాయవాది , రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి రూ. 10,50,000కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో టీఎన్ఆర్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాల్, బి.మంజులా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఎకో పోలీస్ అపార్ట్‌మెంట్‌లో
లక్ష రూ. 65 వేలు పలికిన లడ్డూ



నవతెలంగాణ -నాగోల్

బండ్లగూడలో గల ఎకో పోలీస్ అపార్ట్మెంట్‌లో అసోసియేషన్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. లడ్డూను నిర్వాహకులు వేలం వేయగా అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటున్న శ్రీధర్ అనే వ్యక్తి లక్ష రూ. 65 వేలకు దక్కించుకున్నాడు. అపార్ట్మెంట్‌లో నివసిస్తున్న తామంతా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసీగా ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఆనందంగా జరుపుకుంటామని అపార్ట్మెంట్ గణేష్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శ్రీధర్‌కు అసోసియేషన్ సభ్యులు లడ్డూను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవాలలో అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, సెక్రటరీ సురేంద్రనాథ్, కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ వెంకట్ , స్వామిలు పాల్గొన్నారు

ఆర్‌కే పురంలో గణేష్ ఉత్సవాలు



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఆర్‌కే పురం డివిజన్ పరిధిలో వాసవి కాలనీ వాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా గణపతి 37వ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కతిక కార్యక్రమాలను తిలకించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి కష్ణయ్య, అష్టలక్ష్మి దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్ గుప్తా, దేవాలయ ప్రధాన కార్యదర్శి గంప జగన్, బంధం దామోదర్, గౌరిశెట్టి అరుణ్, గౌరిశెట్టి శ్రీనివాస్, కమిటీ సభ్యులు గౌరీ శంకర్, వనమా సుదర్శన్, తమ్మన్న శ్రీధర్, మాలే అనిల్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, లావణ్య, అరుణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



నిమజ్జనంలో పాల్గొన్న మొద్దు లచ్చి రెడ్డి

వనస్థలిపురం : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్‌లో రేణుక రాజరాజేశ్వరి పీఠం నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య నిమజ్జన కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. సభ్యులు శర్మ, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.



వేద పాఠశాలలో

హస్తినాపురం : హస్తినాపురం డివిజన్ పరిధిలోని వేద పాఠశాలలో వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ సంకల్ప్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కతిక కార్యక్రమాలలో పాల్గొన్నారని వారు అన్నారు. ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ దీప, అధ్యాపకులు సురేష్,కష్ణ,ప్రియాంకతో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ సేన యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

చంపాపేట్ : చంపాపేట్ డివిజన్‌లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7లో శ్రీరామ్ సేన యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కాంగ్రెస్ చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్, అమల దంపతులు, కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్‌లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేశారు.





శ్రీ సప్తగిరి కన్స్ట్రక్షన్ విశ్వామిత్ర 4 అండ్ 4ఏ లో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తొర్రూరు గ్రామంలోని శ్రీ విశ్వామిత్ర ఫోర్ అండ్ 4 ఏ లో వినాయక నవరాత్రి ఉత్సాహాలు ఘనంగా జరిగాయని సప్తగిరి కన్స్ట్రక్షన్స్ ఎండీ బొక్క భీమ్ రెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులు అత్యంత భక్తి శద్ధలతో నిర్వహించారని, చివరిరోజు విశ్వామిత్ర గ్రేటర్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరచేతుల మీదుగా అన్నప్రసాద వితరణ జరిగిందని తెలిపారు. అలాగే స్వామివారి లడ్డును వేలం జరిగిందని లడ్డూను రూ. 2,16,000కి నాయకులు టీ రంగా దక్కించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదన్ చారి మనవడు ఎస్ . ఆయన్ష్, విశ్వామిత్ర గ్రేటర్ కమ్యూనిటీవాసులు పాల్గొన్నారని తెలిపారు.

వినాయక మండపాలను సందర్శించిన ఉప్పల

నవతెలంగాణ -నాగోల్



ముసారంగ్ బాగ్, హయత్ నగర్ పరిధిలోని పలు వినాయక మండపాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాసగుప్త సందర్శించి గణపతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో, ఆరోగ్యాలుతో జీవించాలని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి కిరణ్ సాయి తేజ, భరత్ ,లోకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



గణేష్ మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-చంపాపేట్

డివిజన్ పరిధిలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక భక్తులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బబ్లు సింగ్, సభ్యులు ఆసీస పండిత్, అంటో, సుమిత్ సిక్వాల్, బాబ్జి, మహేష్, రాజేష్, శ్రీనివాస్ యాదవ్, శేషు, జి శ్రీనివాస్, యశ్పాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ - ఘట్కేసర్‌రూరల్

వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాట్లను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

- మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన మేయర్, డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మూడుచింతలపల్లికి వచ్చిన సందర్భంగా వారికి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎస్ఎన్‌డీపీ నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వానర సేన యూత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీలోని రోడ్డు నెంబరు ఐదులో వానర సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆక్సికేర్ హాస్పిటల్స్ వైద్యులు పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం సతీష్ కుమార్ మట్లాడుతూ.. ఆక్సికేర్ హాస్పిటల్స్ ఎండీ చైతన్య రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆశిష్, పృథ్వీరాజ్, సాయి కిరణ్, వినయ్, శివ కుమార్, చందు యాదవ్, తిర్మల్ రెడ్డి, హేమంత్, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్, వానర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏ. భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జి. సుభాష్‌రెడ్డి, కోశాధికారిగా ఏబి. శంకరరావు, ఉపాధ్యక్షులుగా టీ. ప్రభాకర్ రెడ్డి, జి .కృష్ణారెడ్డి, జి .వెంకట కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులుగా కే. మురళీధర్‌రావు, ఎం. సుబ్బారావు, కమిటీ సభ్యులుగా భాస్కర నాయుడు, బి.సంతోష్, ఎన్.కొండల్‌రెడ్డి, చిత్తరంజన్ భట్టాచార్య టి. ఇంద్రారెడ్డి, పి. సురేష్, కె. బాలు మహేంద్ర ఎన్నికయ్యారు. అసోసియేషన్ సలహాదారులుగా వి. కృష్ణన్, జి. ఆర్. ఠాగూర్, ఎం. చంద్రమౌళీశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలు, ఇతర అభివృద్ధి పనులను సంబంధిత అధికారులకు, స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రెండు సార్లు కార్యదర్శిగా, మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కైలాసగిరి, హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు వారిని శాలువాలతో గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మండపం నిర్వాహకులు మోహన్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కైలాష్, ఉల్లెం బాలరాజు, శ్రీనివాస్, నవీన్‌గౌడ్, నిస్సార్, అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

మున్సిపల్‌లో విలీనం చేసిన గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కారం చేయనున్నట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులాబాదులో వాటర్ లైన్, డ్రయినేజీ లైన్ సమస్యను సోమవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఎదులాబాద్‌లో వాటర్ లైన్, డ్రయినేజీలైన్ సమస్య ఉందని తనకు తెలపడంతో సమస్యను పరిశీలించానని తెలిపారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీ.విశ్వనాథం, గట్టగల్ల రవి, బింగి యుగంధర్ గౌడ్, మెట్టు నరసింహ, భాస్కరయ్య, సురేష్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ జెండావిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుషాయిగూడ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ జెండాను నాయకులు జి. కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్రజాస్వామికంగా కార్మికుల యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరపకపోవడంతో కార్మిక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. కార్మికుల పీఎఫ్ డబ్బును, సీసీఎస్‌కు చెల్లించాల్సిన డబ్బు, రిటైయిర్డు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను యాజమాన్యం చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సోమయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్‌రావు నగర్ డివిజన్ బృందావన్ కాలనీ దేవి అపార్టుమెంట్‌కు చెందిన వారు ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం నిమజ్జనం చేశారు. -నవతెలంగాణ,కాప్రా

పలు చోట్ల వినాయకుడి..

లడ్డు వేలం పాట, అన్నదానం



మేడ్చల్‌లో..



మేడ్చల్‌లో..



కాప్రాలో..

- వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- మేడ్చల్‌లో రూ.99,999 వేలకు లడ్డు తీసుకున్న ముస్లిం యువకుడు రహమత్ అలీ

నవతెలంగాణ-మేడ్చల్

గణేష్ ఉత్సవాలు మేడ్చల్ పట్టణంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. సోమవారం మేడ్చల్ పట్టణానికి చెందిన రహమత్ అలీ రాఘవేంద్ర నగర్ కాలనీలోని శక్తియూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును వేలంలో పాటలో రూ.99,999 దక్కించుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గణపతి లడ్డు ధర పలకడంతో శక్తి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రహమత్‌అలీని శాలువాతో సత్కరించారు. ముస్లిం వ్యక్తి వేలంపాటలో పాల్గొని గణనాథుడి లడ్డును దక్కించుకోవడం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా రహమత్ అలీ మాట్లాడుతూ.. దేశంలోని హిందూ, ముస్లింలు అందరూ సమానమేనని సిద్ధాంతాన్ని తాను నమ్ముతానని పేర్కొన్నారు. వినాయకుడి లడ్డును వేలం పాటలలో దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రహిమత్‌అలీ తెలిపారు.

అర్చన సేవాసమితి అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డు వేలం

-రూ.1.36 లక్షలకు లడ్డు దక్కించుకున్న సాయికృష్ణ

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ అర్చన కాలనీలోని అర్చన సేవాసమితి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును వేలం పాటలో కాలనీకి చెందిన సాయికృష్ణ ఒకలక్ష 36 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బుచ్చిరాములు, సుధాకర్ చారి, మన్మధరావు, హనుమాన్లు, గంగయ్య, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, హనుమంత రెడ్డి, సురేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, సత్యనారాయణ, కృష్ణ, భాస్కర్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ఎమ్మెల్యే బండారి పూజలు

కాప్రాలో..

మార్కండేయ నగర్‌లో ప్రతిష్టించిన గణనాథుడికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పావనీరెడ్డి, కొత్త రామారావులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం నిర్వహించిన గణపతి లడ్డు వేలంలో భక్తుడు జీవియస్‌రావు రూ. 5,31,000 వేలకు కైవసం చేసుకున్నారు.

గోకుల్ నగర్ గణేష్ లడ్డు వేలం

మల్లాపూర్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్, గోకుల్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన లడ్డు వేలం పాటలో బాల్‌రెడ్డి దంపతులు పాల్గొని రూ.1.30 లక్షలు (లక్షా ముప్పై వేలు)కు లడ్డు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా లక్కీ డ్రాలో నిక్షిప్త అనే మూడేండ్ల అమ్మాయి హోండా యాక్టీవా బండి గెలుచుకుంది. మూడు లడ్డులను వేలం వేసిన వినాయక కమిటీ మొత్తం రూ.2.86 లక్షలు ఆర్జించింది. ఈ కార్యక్రమంలో గోకుల్‌నగర్ కాలనీ అధ్యక్షులు తోకల మల్కయ్య, కంకణాల రాజు, కృష్ణారెడ్డి, మీసాల వెంకట్ రెడ్డి, వీఎస్ఎన్ రెడ్డి, సేరి రాజు, ఏపీజే అబ్దుల్ కలాం యూత్ మెంబర్స్ పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

-హాజరైన మేయర్ శాంతి కోటేశ్ గౌడ్

జవహర్‌నగర్‌లో..

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని అంబేద్కర్ నగర్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రరాము, న్యాలపల్లి నరేందర్, గడిపే సునీల్, మహేష్, సంఘపాక అంజి, బైరపాక మహేందర్, నిఖిల్, కాసగల్ల శీను, పుట్టల వేణు, బొట్ల అరుణ్, గుగ్గిల యుగేందర్, పిప్పర్ల గోపాల్, గుగ్గిల వినోద్, దిలిప్,చింత అరుణ్, పుట్టల రాంబాబు, లాలు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి డిప్యూటీ మేయర్ ప్రత్యేక పూజలు

సకల విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడికి సాంప్రదాయబద్ధంగా జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు పలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ ట్రెండ్స్ ఫ్రెండ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు

నేరేడ్‌మెట్‌లో..

మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమా నగర్ చంద్రగిరి కాలనీలో న్యూ ట్రెండ్స్ ఫ్రెండ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. కాలనీవాసులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గత పదేండ్ల నుండి కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది విగ్నేశ్వరుడి మండపాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్వామివారిని అలంకరించామని పేర్కొన్నారు. కాలనీవాసుల సహకారంతో ప్రతీరోజు స్వామి వారికి నిత్యపూజలు జరిపించి 1500 మందికి అన్న ప్రసాదాన్ని అందజేసి స్వామివారిని భాజా భజంత్రీలు, కళాకారుల డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశామని తెలిపారు. గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసిన నాటి నుండి తమకు సలహాలు ఇస్తూ నిమజ్జనం ఊరేగింపు బందోబస్తులో పాల్గొన్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్, విజయ్ యాదవ్, శివకుమార్ గౌడ్, శివ యాదవ్, ప్రశాంత్, చింటూ, శ్రీకాంత్, వినయ్, చందు, రాధ, సంగీత, రజిత, మంగ, చంద్రకళ, లత, హరిణి తదితరులు పాల్గొన్నారు.

సుధానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24 ఏండ్లుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమవారం స్వామి వారి సన్నిధిలో కాలనీలోని 150 మహిళలు కుంకుమార్చన, భజనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అప్పారావు, కుటుంబరావు, వై. కిరణ్ కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, రామారావు, ఆనంద్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి లడ్డూను దక్కించుకున్న రఘువీరారెడ్డి

మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో ఆదివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో స్థానికుడు రఘువీరారెడ్డి పాల్గొని రూ.16,500 లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సు వల్ల తాను ఈ కార్యక్రమంలో పాల్గొని లడ్డును దక్కించుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు హేమంత్ కుమార్, ఉదారి సత్యనారాయణ యాదవ్, ప్రేమ్ సాగర్, శశికాంత్, జై లక్ష్మణ్, దిలీప్ కుమార్, సుబ్రహ్మణ్యేశ్వర రావు, అని కుమార్, శ్రీనివాస్, రవి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రత్యేక పూజలు

వినాయక నగర్ డివిజన్ పరిధిలోని వినోబా నగర్‌లో శ్రీ గంగ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బిర్రు బలమల్లయ్య, ఆశా నాయకురాలు ఆధ్యరంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని గణేశున్ని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘసేవకులు సెర్లఅనిల్, ఆశా, చారి, నర్సింగ్ రావు, రాంచరణ్, జగదీష్ గౌడ్, ఎం నర్సింగ్ రావు, శివకుమార్, ప్రదీప్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాలుగొన్నారు.



కాప్రాలో..



జవహర్‌నగర్‌లో..



జవహర్‌నగర్‌లో..



నేరేడ్‌మెట్‌లో..



నేరేడ్‌మెట్‌లో..



నేరేడ్‌మెట్‌లో..



నేరేడ్‌మెట్‌లో..

రాంపల్లి చెరువును పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కీసర

వినాయకుడి నిమజ్జనం చేసేందుకు నాగారం పురపాలక సంఘం పరిధిలోని రాంపల్లి చెరువును సోమవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌కు తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్, ఏఈ నరేష్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గంలో హరినాథ్‌కు చోటు



నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కమిటీకి అనుబంధ కమిటీలను నియమించారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నిరోధక కమిటీ సభ్యులుగా మేడ్చల్ మండలం ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జేకే. హరినాథ్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



సెప్టెంబర్ 16 ఘట్కేసర్ మున్సిపల్ మర్పల్లిగూడ గ్రామంలో కౌండేన్య యూత్ ఆధ్వర్యంలో.. ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం రోజున కుర్మిల నరసింహ, పద్మ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ ప్రెసిడెంట్ మద్ది రాము, అశోక్ బాబు, రవి, మద్ది వెంకటేష్, మద్ది మల్లేష్, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

వీసా ట్రీ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన వీసా ట్రీ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు రేష్మ, ఫణీంద్రకుమార్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రెమిడి రామకృష్ణారెడ్డి, శేషగిరి నాయుడు, అచ్యుత్ రెడ్డి, కన్సల్టెన్సీ యజమానులు కొత్త కిరణ్ గుప్త, కొత్త అరుణ్ గుప్త, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు మోక్షం

- దసరా తర్వాత ఇచ్చే ఛాన్స్
- 10 రోజులపాటు ప్రజాపాలన
- మరోసారి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులైన వారికి అక్టోబర్‌లో కార్డులు ఇస్తామని ప్రకటించారు. సోమవారం జరిగిన సబ్‌కమిటీలో రేషన్ కార్డులపై చర్చ జరిగింది. ఈ విషయాలను మంత్రి ప్రస్తావించడంతో ఏండ్లుగా ఎదురుచూస్తున్న లబ్దిదారుల్లో ఆశలు మొదలయ్యాయి. చాలా రోజుల నుంచి కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటికే 5.23 లక్షల రేషన్ కార్డులు ఉండగా, ఇందులో 17.17 లక్షల మంది సభ్యులు ఉన్నారు. కొత్త సభ్యుల పేర్లను కార్డుల్లో చేర్చడానికి జిల్లాలో 86,885 పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో కొన్ని తహసీల్దార్ లాగిన్లు, మరికొన్ని డీఎస్ఓ లాగిన్లలో ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డులకు సంబంధించి 3.98 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 17వ తేదీ నుంచి 10 రోజులపాటు మరోసారి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో కార్డుల జారీకి సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రేపటి నుంచి మరోసారి దరఖాస్తులను స్వీకరించనున్నారు.

ఏండ్ల తరబడి ఎదురుచూపులు

కొత్త రేషన్ కార్డుల కోసం చాలా మంది ఏండ్ల నుంచి ఎదరు చూస్తున్నారు. 2014లో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే ఆధారంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఆహార భద్రత కార్డులు జారీ చేశారు. ఆ తర్వాత ఎలాంటి కార్డులు ఇవ్వకపోయినా..



ఆహార భద్రత కార్డుల ప్రకారం బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ పదేండ్ల కాలంలో వివాహం చేసుకున్న వారికి ఇంకా కార్డులు ఇవ్వలేదు. అలాగే కొత్త కుటుంబ సభ్యులను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించడమూ చేయలేదు. ఇక ఈ పదేండ్లలో వేలాది కుటుంబాలు పలు కారణాలతో వేరు పడ్డాయి. వీరికి రేషన్ కార్డుల అవసరం ఏర్పడింది. చాలా కుటుంబాల్లోని కొత్త కోడళ్లు, పిల్లల వివరాలు కార్డుల్లో లేవు. వీరి పేర్లనూ నమోదు చేయాల్సి ఉంది.

స్పష్టత రావాల్సిందే...

కొత్త రేషన్ కార్డుల విధి విధానాలను రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రకటించారు. తెల్ల రేషన్ కార్డులకు అర్హులు ఎవరనే దానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామని తెలిపారు. రేషన్ కార్డులకు నిబంధనలను సైతం రూపొందిస్తామని స్పష్టం చేశారు. కాగా ప్రజాపాలనలో భాగంగా మొత్తానికి కార్డులు లేనివారికి ఇస్తారా..? ప్రస్తుతం ఉన్నవారికి కొత్త కార్డులు జారీ చేస్తారా..? కుటుంబ సభ్యుల పేర్లు చేర్చి వారికి కొత్తవి ఇస్తారా..? అనే విషయం తెలియాల్సి ఉంది. గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు ఉన్నవారు మళ్లీ దరఖాస్తు చేయొద్దని అధికారులు సూచించారు. నూతన రేషన్ కార్డుల జారీ గురించి ప్రభుత్వం మరోసారి ప్రకటన చేయడంతో ఈసారి ప్రజా పాలనలో ఎలాంటి నిబంధనలు విధిస్తారో అని ప్రజల్లో కొత్త సందేహాలు మొదలయ్యాయి.

కార్డులెక్కువ.. దుకాణాలు తక్కువ..

జిల్లాలో కొత్త రేషన్ దాకాణాల ప్రక్రియ అటకెక్కింది. కార్డులు లక్షల్లో ఉంటే, రేషన్ దాకాణాలు వేలల్లో ఉన్నాయి. పెరుగుతున్న రేషన్ కార్డులకు అనుగుణంగా కొత్త రేషన్ దాకాణాలను మాత్రం ఏర్పాటు చేయడం లేదు. దీంతో డీలర్ల వద్ద వేల సంఖ్యలో కార్డులు పెరిగిపోతుండటంతో సరుకుల పంపిణీలో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొత్త దుకాణాల ఏర్పాటుకు మొదటి నుంచీ ఏదో ఒకటి అడ్డు వస్తూనే ఉంది.

సరిపోని దుకాణాలు

జిల్లాలో కార్డులకు అనుగుణంగా రేషన్ దుకాణాల్లేవు. కొంత మంది రేషన్ పంపిణీని వదులుకోవడం, మరికొందరిపై చర్యలు తీసుకోవడంతో దుకాణాల సంఖ్య క్రమేణా తగ్గుతూ వచ్చింది. అయితే మూతబడుతున్న దుకాణాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకుండా, ఈ షాపు నిర్వాహణ బాధ్యతలను సమీపంలోని డీలర్లకు తాత్కాలికంగా అప్పగించడంతో సరుకుల పంపిణీలో సమస్యలు వస్తున్నాయి. ప్రతి రేషన్ దుకాణానికి 650 కార్డుల చొప్పున సమన్వయం చేసి గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 157 కొత్త దుకాణాలను ఏర్పాటు చేయాలని గతంలో అధికారులు భావించారు. ఇది అమలుకు మాత్రం నోచుకోవడం లేదు.

జిల్లాలో ప్రస్తుత రేషన్ కార్డుల వివరాలు ఇలా..

రేషన్ దుకాణాలు : 619
ఆహార భద్రత కార్డులు : 5,23,895
కుటుంబ సభ్యుల (యూనిట్లు) సంఖ్య : 17,17,758
నెల వారీగా పంపిణీ చేస్తున్న బియ్యం : 10,637.0862

ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిశారు. పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, విశ్వకర్మ భగవానుడి జయంతి ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యేని ఆహ్వానించారు.

గణనాథుని లడ్డు రూ.లక్షకు కైవసం చేసుకున్న దున్నాల



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, ఐడీపీఎల్ కాలనీ సమీపంలోని పట్వారి ఎంక్లేవ్, మీనాక్షి రెసిడెన్సీలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు వేలం పాటలో సంఘ సేవకులు, అసోసియేషన్ అధ్యక్షులు లయన్ దున్నాల సత్యనారాయణ, లక్ష్మి దంపతులు రూ.లక్షకు లడ్డును దక్కించుకున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం కమిటీ సభ్యులు దున్నాల సత్యనారాయణ దంపతులను శాలువాతో సన్మానించి అభినందిస్తూ లడ్డును అంద జేశారు. హెూరాహెూరీగా సాగిన వేలంపాటలో 24 సంవత్సరాల తర్వాత రూ.లక్ష అత్యధిక ధర పలకడం విశేషమని రెసిడెన్సి వాసులు తెలిపారు. గత తొమ్మిది రోజులుగా విశేషపూజలు అందుకున్న వినాయకుడిని రెసిడెన్సి వాసులు, చిన్నారులు సాంప్రదాయేతర నృత్యాల తో నిమజ్జనోత్సవానికి తరలించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దున్నాల సత్యనారాయణ మాట్లాడుతూ గణేశుని లడ్డు ఈ సంవత్సరం తాను కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వచ్చే సంవత్సరం 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రెసిడెన్సీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణారావు, విశ్వేశ్వరరావు, సాంబశివరావు, మహేశ్వర్, నటరాజ్, సత్యనారాయణ మూర్తి, మద్దునూరి వెంకటేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని లడ్డు రూ.39,116



- కాముని శ్రీనివాస్ కైవసం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధి,ఉమాదేవినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వినాయకుడు విశేష పూజలు అందుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం జరిగిన నిమజ్జనోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డువేలం పాటలో సంఘ సేవకులు,కాముని శ్రీనివాస్ రూ.39,116. కైవసం చేసుకున్నారు. అనంతరం మహిళలు హారతులతో బాజా భజంత్రీ నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు పి.సమ్మయ్య యాదవ్, కె.కరుణాకర్ రాజు, క్రాంతి, శ్రీనివాస్ యాదవ్, రాజేష్, మల్లికార్జున్, నవీన్ చరణ్, రామ్ చందర్, పద్మావతి, కే.శైలజ రాణి, లక్ష్మీ, సుగుణ, శ్రీలత, విజయ, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువు సుందరీకరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబీర్ చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అన్నారు. చెరువు చుట్టుపక్కల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టడం జరిగిందన్నారు. గుర్రపు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలిగింపు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించవచ్చని సూచించారు. గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్ స్పెక్టర్లు మహాదేవ్, దేవి, నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు

- డీవైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని డీవైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య అన్నారు. సోమవారం షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాలయంలో డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పసుల అంజయ్య మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే శాస్త్రీయ భావాలు కలిగిన ఏచూరి వామపక్ష భావజాలంతో ఉండేవారని, ఢిల్లీ జేఎన్‌యూకు మూడుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించి, అక్కడ మతోన్మాదంపై రాజీలేని పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు. చట్టసభల్లో బడుగుల వాణి వినిపించేందుకు కృషి చేశారని కొనియాడారు. దేశంలో రైతులు, ప్రాథమిక ప్రజల, కార్మికుల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అనేక దశల్లో, అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. శ్రామిక వర్గానికి సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఏచూరి ఆశయాల సాధన దిశగా అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయాలని, అలా పోరాటం చేసి సమస్యలు పరిష్కరించుకోవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పాషా, మండల ఆఫీస్ బ్యానర్ కరుణాకర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు నాగరాజు, కమిటీ సభ్యులు ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్య



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఆ వ్యక్తిని హత్య చేసి ఐడీపీఎల్ జంగల్‌లో పడేశారు. ఈ విషాద సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన కాలె దినేష్ (32) కుటుంబంతో కలిసి రంగారెడ్డినగర్ పంచశీల కాలనీలో నివాసం ఉంటూ... ర్యాపిడో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి.. ఫోన్ ద్వారా బయట ఉన్నానని తర్వాత వస్తానని సమాచారం అందించాడు. కాగా స్థానికులు ఐడీపీఎల్ జంగల్‌లో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతి చెందిన వ్యక్తి దినేష్‌గా స్థానికులు గుర్తించారు. అయితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి పడేశారని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి బాలానగర్ పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు




నవతెలంగాణ-కేపీహెచ్‌బీ


వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా.. బాలాజీనగర్ డివిజన్‌లోని ఖైత్లాపూర్ రాఘవేంద్ర కాలనీ, సేవాలాల్ నగర్, కేపీహెచ్‌బీ డివిజన్, రోడ్.నెం.1 , లోని నాయి బ్రాహ్మణ సంఘంలలోని గణనాథుడిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ శిరీషా బాబు రావులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్..
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా...132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, కురుమ బస్తీలో పంచముఖి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు కె.యం.ప్రతాప్ పాల్గొన్నారు. శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి..
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయకులను స్థానిక నాయకులతో కలిసి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-బాలానగర్

నేటి విద్యార్థులు భావితరాల మేధావులు కావాలి

- సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎండి.కె. వెంకటసుబ్బయ్య.
- 15 మంది విద్యార్థులకు రూ. 10,000 చొప్పున చెక్కులు అందజేత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు పట్టుదలతో చదివి భావితరాల మేధావులు కావాలని ది సిటిజన్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటసుబ్బయ్య సూచించారు. 2023 -24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట బస్ స్టాప్ సమీపంలో గల సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో బ్యాంకులో ఇంటర్లో మెరిట్ సాధించిన మత్యాల రోనిత్,పతంగే వర్షపాండాల వంశీగౌడ్, గడ్డం భార్గవి, రాచర్ల శ్రావణి, వై.గాయత్రి, మేకల శ్రీ వేదతోపాటు, పదవ తరగతిలో మెరిట్ సాధించిన సకోరి పూజిత దేవి, పి.నాగసాయి అజయ్, ఎస్.రసజ్ఞ, పి.వివేకవర్ధన్, ఉప్పల నోవా జాన్, టి.సాకేత్ రెడ్డి, జి. త్రిశాంత్ రెడ్డి, కర్ర స్పందనలను జగద్గిరిగుట్ట బ్యాంక్ డీజీఎం ఎం.మురళీకృష్ణతో కలిసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.పదివేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎండి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా ఇంటర్, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థులకు ఆయా బ్రాంచ్ లలో అభినందిస్తూ నగదు పురస్కారాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులను సొసైటీ తరపున అండగా నిలబడతామని వ్యాఖ్యానించారు. డీజీఎం ఎం.మురళీకృష్ణ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలే నివసిస్తున్నారని వారి పిల్లలు ఇష్టపడి చదువుతూ ఇంటర్, పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఈ ప్రాంతానికి పేరు తేవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తి కొనసా గించి ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా ప్రోత్సహిస్తే వారు అనుకున్న లక్ష్యాలను తప్పక సాధిస్తారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలోని మెరిట్ విద్యార్థులకు ఇటువంటి పారితోషికాలందజేస్తూ తమవంతుగా సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు వి.రమేష్ కుమార్, వి.రమ్య కృష్ణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఏ.కన్నబాబు, సిహెచ్. కిరణ్ కుమార్, ఎం.సాయిశంకర్, బి బ్రహ్మనాయుడు, ఎం. సాయి కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలానగర్ మండల ఐద్వా మహాసభ జయప్రదం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల మహాసభలు దిల్ కుష్ నగర్ బస్తీ ఐద్వా మండల మహాసభలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో మహిళకు రక్షణ కరువైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అడుగడుగున అత్యాచారాలు జరుగుతున్నాయని, 6నెలల పాప నుండి 60ఏండ్ల ముదుసలి వారికి కూడా 75ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో మహిళలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలను రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ముందుకు నడిపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళను గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ 9 మంది సభ్యులతో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు జి.సుగుణ, ప్రధాన కార్యదర్శి ఏ.విజయ, కోశాధికారి వి.కరుణ, ఉపాధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి రాజియా బేగం, ఖాజాబీ, సహాయ కార్యదర్శి, మాధవీలత, ఉపాధ్యక్షురాలు, మాబు జాన్, సహాయ కార్యదర్శి, రాణీ, సహాయ కార్యదర్శి లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

నిమజ్జనానికి విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ గణపతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయన్‌పల్లి విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ వారు ఓల్డ్ బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్ వద్ద నెలకొల్పిన గణపతి విగ్రహానికి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కొన్నేండ్లుగా చెక్ పోస్ట్ వద్ద లారీ అసోసియేషన్ వారు వినాయకుని మండపం ఏర్పాటు చేస్తూ ఉన్నారు. తొమ్మిది రోజులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా భారీ వినాయకుడిని ఏర్పాటు చేసి బోయిన చెరువు లో నిమజ్జనం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాజు రెడ్డి, నందం యాదవ్, దాస్, శంకర్రావు రెడ్డి, హనుమంత్ యాదవ్ తదితరులు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గణపతి దగ్గర పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి పూర్ణాహుతి మహా యజ్ఞ హెూమాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరాజు అధ్వర్యంలో నిర్వహించారు.కార్పొరేటర్ కొలను లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు అంటేనే రాష్ట్రమంతటా ఎదురుచూసే తొలి పండుగ అని అన్నారు. అందరిపై ఆ గణనాథుని దీవెనలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పరుశురాం రవీంద్రాచార్యులు, గణపతి ఆలయ అర్చకులు వెంకట్, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

నిమజ్జనానికి వాహనాలు సిద్ధం

- ఉత్సవ సమితికి 618 వాహనాలు సమకూర్చిన ఆర్టీఏ
- గ్రేటర్‌లో మొత్తం 14 ప్రాంతాల్లో పూలింగ్ పాయింట్లు
- ఆయా పాయింట్లను సందర్శించిన జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ ఉత్సవాల్లో కీలక ఘట్టమైన సామూహిక నిమజ్జనం మంగళవారం హుస్సేన్‌సాగర్‌లో జరగనుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం దాదాపు పూర్తిచేసింది. కాగా ఈ నిమజ్జన ఉత్సవాలు సజావుగా సాగేందుకు ఏటా రవాణాశాఖ తమవంతు సహకారం అందిస్తోంది. ఇందులో భాగంగా గ్రేటర్‌వ్యాప్తంగా నేడు జరిగే సామూహిక గణేష్ నిమజ్జనానికి అవసరమైన వాహనాలను రవాణాశాఖ సమకూర్చింది.

గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల పరిధిలో ఏర్పాటు చేసిన వేలాది గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించేం దుకు రవాణాశాఖ హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ అధ్వర్యంలో ఏర్పాటైన ప్రాంతీయ రవాణా అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు మొత్తం సుమారు



618 వాహనాలను సమకూర్చాయి. వీటిలో భారీ ట్రేలర్‌లతో పాటు హెచ్‌జీవీ టస్కర్స్, హెచ్‌జీవీ 6టైర్లు మొదలుకొని టాటాఏస్ వరకు ఉన్నాయి. ట్యాంక్‌బండ్ నెక్లెస్ రోడ్ కేంద్రం నుంచి 52, నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్, ఉప్పల్ 85, ఆర్టీఏ ఈస్ట్ జోన్‌లో 67, నార్త్ జోన్‌లో 21, వెస్ట్ జోన్ అండ్ రంగారెడ్డి 97, సౌత్ జోన్‌లో 89, కొంపల్లిలో 25, పటాన్‌చెరువులో 107, ఆటోనగర్ 32, కర్మన్‌ఘాట్ 20, కొత్తూర్‌లో 19 వాహనాలను ఉత్సవ కమిటీ సభ్యులకు కేటాయించారు.

14 ప్రాంతాల్లో ఆర్టీఏ పూలింగ్ కేంద్రాలు

వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం వాహనాలను కేటాయించేందుకు మొత్తం 14 ప్రాంతాల్లో రవాణాశాఖ వాహన పూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేంద్రాల నుంచి ఉత్సవ సమితి కమిటీ సభ్యుల సూచన మేరకు ప్రధాన మండపాల నిర్వాహకులకు రవాణాశాఖ అధికారులు వాహనాలను అందజేస్తారు. ఇదిలావుండగా సదరు వెహికిల్ పూలింగ్ పాయింట్లను హైదరాబాద్ జేటీసీ సి.రమేష్ సోమవారం సందర్శించారు. వాహనాల కేటాయింపు ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. ఇందులో భాగంగా నెక్లెస్‌రోడ్ వద్ద ఖైరతాబాద్ ఆర్టీవోలు పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్‌రావు ఇన్‌చార్జిగా ఉన్న కేంద్రాన్ని సందర్శించారు. వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఇందులో ఎంవీఐలు నరేందర్ నాయక్, ఏవో శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొన్నారు. అక్కడి నుంచి ఎం. కిషన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న టోలిచౌకి సెంటర్‌ను సందర్శించారు. ఆర్టీవో కిషన్‌ను అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జి.సదానందం, పర్వీందర్ రాజు ఇన్‌చార్జిగా ఉన్న సౌత్‌జోన్ అరంఘర్ కేంద్రానికి వెళ్లారు. వాహనాల కేటాయింపునకు సంబంధించి అక్కడి ఉత్సవ సమితి సభ్యులతో మాట్లాడారు. అటు నుంచి ఆర్టీవోలు పి.రవీందర్ కుమార్, వాణి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న నాగోల్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్, ఉప్పల్ కేంద్రానికి వెళ్లారు. అక్కడి వాహనాల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు. ఆ తర్వాత యర్రి స్వామి ఇన్‌చార్జిగా ఉన్న సికింద్రాబాద్ నార్త్‌జోన్ కేంద్రాన్ని సందర్శించారు. ఇతర కేంద్రాల ఇన్‌చార్జిలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకొని.. అవసరమైన సలహాలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా జేటీసీ సి.రమేష్ మాట్లాడుతూ నగరంలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగే గణేష్ సామూహిక నిమజ్జనానికి కావాల్సిన వాహనాలను ప్రతి సంవత్సరం రవాణాశాఖ అందజేస్తోంది. ఇప్పటివరకు సుమారు 618 వాహనాలను అందించాం. ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోని ఈ సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉత్సవాలు చేసుకోవాలని జేటీసీ కోరారు.



ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సత్కారం

నవతెలంగాణ-ఓయూ

సౌత్ ఏషియన్ జూనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి 800 మీటర్లు పరుగులో సిల్వర్ మెడల్ సాధించిన వినోద్ కుమార్, 3000 మిటర్ల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన మోహిత్ కుమార్‌ను సోమవారం ఓయూలో స్పోర్ట్స్ స్టూడెంట్ ప్రెసిడెంట్ శాగంటి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి వినోద్ అధ్వర్యంలో సన్మానం చేశారు. వారి కోచ్‌లు ఎం శ్రీనివాస్ ,సుబ్బారావు అభినందించారు. 2028 లో జరిగే ఒలంపిక్స్ లో భారతదేశానికి పతకాలు తీసుకొస్తామని వినోద్, మోహిత్ లు ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రెసిడెంట్ అన్వేష్, మహేష్ పాల్గొన్నారు.



సహృదయంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

- ఇంటర్నేషనల్ కేసీజీఎఫ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్రన్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సహృదయంతో ప్రజాసేవలో భాగస్వామ్యం అవుతున్నవారు గొప్ప మనసున్న మహారాజులని ఇంటర్నేషనల్ కేసీజీఎఫ్ అధ్యక్షుడు ఆర్. రవిచంద్రన్ కొనియాడారు. కార్ఖానా వాసవి నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, మహిళలకు చీరలు పంపిణీ, వద్దులకు బ్లాంకెట్లు పంపిణీ ,కమిటీ హాల్‌లో నీటి వసతి కల్పనకు సింటెక్ ట్యాంక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ బి.నర్సింలు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి మనోజ్ కుమార్ ,డిస్టిక్ కేసీజీఎఫ్ ఇన్‌చార్జ్ మంచి కంటి ప్రకాష్ ,ఇంటర్నేషనల్ టీం ఇన్‌చార్జి రాయ కంటి రాజేశ్వర్, సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, కార్యదర్శి ఎం అమర్నాథ్ ,కోశాధికారి ఏ రాములు ,రీజియన్ చైర్మన్ ఏ ప్రకాష్ రావు, జోన్ చైర్మన్ పాండురంగం ,రీజియన్ కార్యదర్శి సి జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వారు తిలకించారు అహుతులను ఆ కార్యక్రమాలు అల్లరించాయి..



గణేష్ పూజలో పాల్గొన్న ఎంపీ సతీమణి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంకటగిరి డెవలప్మెంట్ అండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులిరామ్, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, కొండా శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస్, నగ్నూర్ సందీప్, సర్వేశ్వర్, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నాసిరకం చిప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు

- డాక్టర్ కమల్ సోయి



నవతెలంగాణ - బంజారా హిల్స్

నాసిరకం చిప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడనున్నట్లు రాహత్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కమల్ సోయి అన్నారు. సోమవారం సోమాజిగూడ మెర్క్యూరి హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ కార్డుల్లో నాసిరకం చిప్స్ వాడుతున్నారని దీనివల్ల జాతీయ భద్రతకు ముప్పు ఉందనిచెప్పారు.ఈ విషయంపై తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేసినట్టు వివరించారు. రవాణా శాఖకు సంబంధించిన స్మార్ట్ కార్డులు పంపిణీ కలర్స్ ప్లాస్టిక్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్‌కు ఇచ్చారని స్మార్ట్ కార్డు ఆపరేటింగ్ సిస్టం ట్రాన్స్‌ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్స్ నిబంధనలకు అనుగుణంగా లేవని తేల్చారు. స్మార్ట్ కార్డులో హ్యాకింగ్ డేటా లీకు అనధికార ప్రవేశానికి ఆస్కారం ఉందనీ ఇది వినియోగదారులకు గోప్యత ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర రవాణా శాఖ నుంచి ఒక సంవత్సరానికి కాంట్రాక్ట్ పరిధిలో ప్రీపెయిడ్(సి బి సి,64 కే),స్మార్ట్ కళ్ళు సపోర్ట్ చేయడానికి టెండర్ ఇచ్చారని.. అయితే ఈ కంపెనీ అనుకూలంగా లేని స్మార్ట్ కార్డు చేస్తున్నట్టు నాసిరకం చిప్లతో సరఫరా చట్ట విరుద్ధమైన పద్ధతులను అనుసరిస్తున్నారనిదుయ్యబట్టారు. మే 13 పోలింగ్ తర్వాత ఈ అంశంపై పారదర్శకమైన దర్యాప్తు చేపడతామని హామీ ఇచ్చి తర్వాత మే 24న ట్రాన్స్‌పోర్ట్ శాఖ కమిషనర్ టీడీఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాశారని గుర్తు చేశారు.జూన్ 10న ఎస్‌బిసి స్మార్ట్ టెక్నాలజీ విభాగం రెండు వేరు,వేరు సంస్థలు మాజీ మంత్రి కేటీఆర్‌తో 20 నెంబర్ కార్డులు అందుకున్నట్లు నిర్ధారించారని తెలిపారు. మేకర్ మోడల్ గుర్తించడానికి ఓఈఎంతో పరీక్షించినప్పుడు చిప్ మేకింగ్ సామ్సంగ్ మోడల్(ఏ3కే,140ఏ,12),కార్డులు నాన్ కంప్లైంట్ అని గుర్తించినట్టు ధ్రువీకరించారని ఆయన తెలిపారు. కార్డులు నిబంధనలకు అనుగుణ కార్డులు సరైన నాణ్యత కలిగి ఉన్నాయా లేదా అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహేష్ కుమార్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

టీపీసీసీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్‌కు గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మరింత బలాన్ని చేకూరుస్తు రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు పార్టీకి విధేయులుగా ఉంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మిలియన్ మార్చ్ తరహాలో కులగణన మార్చ్



- సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి
- లేదంటే 25న లక్షలాది మందితో రాష్ట్ర రాజధాని దిగ్బంధం
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - బంజారాహిల్స్

మిలియన్ మార్చ్ తరహాలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కుల గణన మార్చ్ నిర్వహిస్తామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈనెల 25న నిర్వహించ తలపెట్టిన కుల గణన మార్చ్ పోస్టర్‌ను సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుందారం గణేష్ చారి, కుల్కచర్ల శీను,తాటికొండ విక్రమ్ గౌడ్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. నీ సామాజిక వర్గాల వారు ముఖ్యమంత్రి, మంత్రులు కావాలి కానీ బీసీలు కనీసం సర్పంచులు కూడా కావద్దా అంటూ నిలదీశారు. బీసీలతో గోక్కుంటే గోరీలు కడతామని హెచ్చరించారు. బీసీలను నిర్లక్ష్యం చేసిన కేసీఆర్‌కు ఏ విధమైన గతి పట్టిందో అదే మీకు పడుతుందని హెచ్చరించారు.

బీసీల సమగ్ర కులగణన చేపడతామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయాన్ని మరవద్దన్నారు. మార్చి 15న జీవో 26ను తీసుకువచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ కుట్రలను గమనించిన తాము వీధి పోరాటాలు చేస్తూనే న్యాయపోరాటానికి దిగామని చెప్పారు. తమ వాదనను విన్న ఉన్నత న్యాయస్థానం కులగణన చేపట్టాల్సిందేనని ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం అడుగు వేయకపోవడంతోనే మార్చ్‌కు పిలుపునిచ్చామని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 25న లక్షలాది మందితో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ బానిసల్లా కాకుండా పోరాడి రాజ్యాధికారాన్ని దక్కించుకునేందుకు జరుగుతున్న మార్చ్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయవాదంపై ఆన్‌లైన్ చర్చ



నవతెలంగాణ-ఓయూ

అంబేద్కర్ విద్యార్థి సంఘం ఓయూ ఆధ్వర్యంలో జాతీయవాదం భారతదేశం అనే అంశం పైన ఆన్‌లైన్ చర్చ నిర్వహించారు. ఈ చర్చలో ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ జి. అలోషియస్ పాల్గొన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు పాల్గొనిచర్చించారు. జాతీయ జాతీయవాద దక్పథం, భారతదేశంలో నెలకొన్నటువంటి జాతీయవాద అంశం వాటిపై ప్రొఫెసర్ జి అలోషియస్ మాట్లాడారు. ఒక జాతి కుండవలసిన లక్షణాలు అది జాతీయ వాదంగా ఏర్పడే ప్రక్రియ ప్రజల నుంచి మొదలవుతుందని ఏ అసమానతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు ఇస్తూ ప్రజలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది ఆ ప్రజల అభిప్రాయాలతో నూతన ప్రజాస్వామ్యం ముందుకెళ్ళినప్పుడు జాతీయవాదా దక్పథం బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై విద్యార్థులు సందేహాలు అడిగి నివత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ విద్యార్థి సంఘం ఓయూ అధ్యక్షులు మనీష్, సభ్యులు నిర్వహించారు.

సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిద్దాం



- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఓయూ

సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిద్దామని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రతోను పోరాటంతోను వీసమంతా కూడా సంబంధము లేని మతోన్మాద శక్తులు తెలంగాణ చరిత్రకు మతం రంగును పులుముతున్నారన్నారు. సెప్టెంబర్ 19న సుందరయ్య కళానిలయంలో నిర్వహించే 'తెలంగాణ సాయుధ పోరాట పాటకు పరిపరి దండాలు' కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ క్యాంపస్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజానాట్యమండలి అరుణోదయ సాంస్కృతిక సమైక్యలు, ప్రజా కళామండలీలు ప్రముఖ గాయకులు రచయితలు, కవులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్ తేజ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 3000 గ్రామాలు విముక్తి అయ్యాయని, 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారని, 4000 మంది ప్రాణాలు తణప్రాయంగా అర్పించారని తెలిపారు. ఇంతటి మహత్తర పోరాట చరిత్రకు హిందూ ముస్లిం పోరాటం గా వక్రీకరించి నేటి యువతరాన్ని భ్రమలో ముంచాలని మతోన్మాద, బీజేపీ శక్తులు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. నిజాం నవాబు పై వ్యతిరేక పోరాటం అంటే ఇస్లాం వ్యతిరేక పోరాటం కాదని, భూమి ,ముక్తి వెట్టిచాకిరి వి విముక్తి పోరాటం అని ఆనాడే సాయుధ యోధులు సవాల్ విసిరారని అన్నారు. రామచంద్ర రెడ్డి తదితర దొరలంతా హిందువులే కదా.. దొరలపై ప్రజలు తిరగబడ్డ పోరాటాన్ని మత పోరాటం ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. సాయిధ తెలంగాణ సాయుధ పోరాటపాటకు పరిపరి దండాలు సమర్పిస్తూ మతసామరస్య నేలల్లో మతం పేర చిచ్చును తిప్పికొట్టే కళారూపాలను ప్రజలంతా పెద్ద ఎత్తున తిలకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, టీపీఎస్‌కే రాష్ట్ర నాయకులు జి.నరేష్, మహేష్ దుర్గే, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, యూనివర్సిటీ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవలోనే అంతులేని ఆనందం

- సత్య సాయి ట్రస్ట్ నిర్వాహకులు రత్నాకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిస్వార్థ సేవలోనే అంతులేని ఆనందం ఉంటుందని సత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ అన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులు, వారి సహాయకుల కోసం ఎంఎన్‌జే క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆశ్రిత కల్పలో అందుతున్న సేవలు మరువలేనివని తెలిపారు. సోమవారం ఆశ్రిత కల్ప ఆశ్రమంలో సత్యసాయి విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల సహకారంతో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన వంటశాలను ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ డీజీపీ, సత్యసాయి ట్రస్ట్ ఏపీ తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ హెచ్ జే దొర లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిస్వార్థమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం వల్లే సత్య సాయి ట్రస్ట్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తున్నదన్నారు. వైద్య ఖర్చుల భారాన్ని మోయలేని పేద రోగుల కోసం సత్య సాయి శివం సేవా సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు అభినందనీయమన్నారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆస్పత్రులలో చికిత్సలు పొందుతున్న వారు ఇతర ఆస్పత్రులలో చికిత్సలు పొందుతున్న వారి కంటే త్వరితగతిన రికవరీ అవుతున్నారని అన్నారు. ఇందుకు కారణం ప్రేమ తత్వంతో కూడిన చికిత్సలు అందించడమేనని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అశాంతి నెలకొన్న ప్రస్తుత తరుణంలో సేవా మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా శాంతిగా జీవించవచ్చునని పేర్కొన్నారు. సుమారు 70 ఏండ్ల క్రితమే పుట్టపర్తిలో ఆస్పత్రిని ఏర్పాటు చేసిన మహెూన్నత వ్యక్తి సత్యసాయి అని కొనియాడారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు సత్యసాయి సేవ సంస్థలు కొనసాగుతాయని బాబా ఎప్పుడో చెప్పారన్నారు. మహమ్మారి క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఆశ్రయాన్ని కల్పించడంతో పాటు మూడు పూటలా భోజన వసతి కల్పించడం రోగులు వారి సహాయకులకు ఎంతో స్వాంతనను ఇస్తుందని ఆస్పత్రి డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రేమతో కూడిన సేవలు అందించడంలో సత్యసాయి ట్రస్ట్ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ అధ్యక్షుడు వెంకటరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన చేపట్టకపోతే ఆమరణ దీక్షలు



- తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం సమగ్ర కులగణన చేపట్టి కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానె బీసీలను అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురిచేస్తున్నాయిని తెలిపారు. దీనికి తోడుగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా బీసీలే తీవ్రంగా విద్యా,ఉద్యోగాల్లో నష్టపోతునారన్నారు. వెంటనే సమగ్ర కులగణన చేపట్టి ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు వర్తింపజేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా రిజర్వేషన్లతో పాటు కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిగ అమలు చేయాలన్నారు. లేదంటే ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఆమరణ దీక్షలకు దిగుతామని, మరో తెలంగాణ ఉద్యమం లాంటి ఉద్రిక్త పరిస్థితులను ఏదుర్కోవలసి వస్తుందని ప్రభుత్వాలను హెచ్చరించారు. బీసీలను వంచించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుకు అన్ని ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు, మేధావులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు టీఎస్‌పీ ఓయూ కన్వినర్ నూకల మధు యాదవ్,బీసీ సంఘం నేత పవన్ వర్మ, తెరిసా, మహేష్ గౌడ్,శ్రీకాంత్,కిరణ్,నరేష్ , విక్రమ్ పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కొత్తపల్లి తిరుపతి



నవతెలంగాణ-ఓయూ

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాచారం రాఘవేంద్ర నగర్ బజరంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి సందర్శించారు. అనంతరం నిర్వాహకులు రాజు అండ్ ఫ్రెండ్స్ జేఏసీ చైర్మెన్‌ను సత్కరించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రజలు ఏ కార్యక్రమం చేసినా ముందుగా గణపతి పూజతోనే ప్రారంభిస్తారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి, కుమార్, దినేష్, నరసింహ, జై కుమార్, శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, మహేష్, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.



ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ కిన్నెర హాస్టల్ ఉత్సవ సమితి అధ్వర్యంలో సోమవారం రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమారాణి, ఏబీవీపీ స్టేట్ సావిష్కార కన్వీనర్ ఇంజనీరింగ్ కాలేజ్ రీసెర్చ్ స్కాలర్ తోట శ్రీనివాస్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రెసిడెంట్ సంపత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినిలు రంగోలి పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కిన్నెర హాస్టల్ ఉత్సవ సమితి సభ్యులు రాజు నాయక్, ఆకాష్, చిన్న పవన్ పెద్ద పవన్ తిరుమల అభినందనలు చెప్పారు.

నవతెలంగాణ-ఓయూ

ప్రముఖ నవల, గీత రచయిత్రి అనూరాధను అమెరికా కాలిఫోర్నియాలో శాండియాగో, టెమికులాలోని తెలుగువారు శాలువాతో సత్కరించి, ఆమెకు అభినందనలు తెలిపారు. ఆ సందర్భంలో వారి రచనలు తమలో ఎంతో స్ఫూర్తిని నింపాయని జమున మెచ్చుకున్నారు. తాను వారి అభిమానిని, అందుకే వారికీ విధముగా కృతజ్ఞతలు తెలుపుకున్నామన్నారు. వారి రచనలు తమలాంటి వారి సమస్యలను పరిష్కరించుకునే విధంగా దిశా నిర్దేశం చేసేలా ఉంటాయని ఇలాగే వారి కలం నుంచీ మరెన్నో రచనలు వెలువడాలని కోరుకుంటున్నామని తన భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చైత్ర, లక్ష్మీకల్యాణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు. విదేశాలలో కూడా అభిమానులు ఉండటం తనకెంతో ఆనందాన్ని ఇస్తోందని అనూరాధ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



అపెక్స్ లైఫ్ సైన్సెస్ డెస్టినేషన్‌గా తెలంగాణ అవతరణ



- రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- జీనోమ్ వ్యాలీలో రెండు అత్యాధునిక లైఫ్ సైన్సెస్ సౌకర్యాలు ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నిజంగా ఆసియాలోనే అపెక్స్ లైఫ్ సైన్సెస్ డెస్టినేషన్‌గా అవతరించిందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీలో రెండు అత్యాధునిక లైఫ్ సైన్సెస్ సౌకర్యాలను మంత్రి ప్రారంభించారు. బయోటెక్నాలజీ సెంటర్‌లో గల లారీస్ ల్యాబ్‌ను ప్రారంభించిన అనంతరం 3జీవీ క్యాంపస్ టూర్ నిర్వహించి బయో పోలీస్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ల్యాబ్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు వివరాలు తెలుపుతూ, మౌలిక సదుపాయాలైన నీరు, కరెంట్, రోడ్లు వంటి వసతులు కల్పించాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ లారస్ ల్యాబ్స్ కొత్త తయారీ, ఆర్ అండ్ డీ సెంటర్లు, 3 జీవీ వంటి సౌకర్యాలతో తాము ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను మాత్రమే సృష్టిస్తున్నామని తెలిపారు. ఆవిష్కరణలు, సహకారాన్ని పెంపొందించే వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా దేశం జీవిత శాస్త్రాల్లో గ్లోబల్ లీడర్‌గా మారడానికి వేం గర్విస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'ఉత్తమ్' కు ఎమ్మెల్యే 'మర్రి' లేఖ

- పలు రకాల సూచనలు, సలహాలు

నవతెలంగాన-సిటీబ్యూరో

కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు రేషన్ డీలర్ల సంక్షేమం పై పలు రకాల అభ్యర్థనలు, సూచనలు చేస్తూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. నియోజకవర్గంలో ఉన్న 76 వేల రేషన్ కార్డు దారులకు 105 దుకాణాల ద్వారా సేవలు అందిస్తున్న తరుణంలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలు ఈ లేఖలో పేర్కొన్నారు. తలసేమియా, హెచ్ఐవి వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న రోగులతో పాటు కీమోథెరపీ చేయించుకుంటున్న క్యాన్సర్ రోగులు, డయాలసిస్ పేషంట్స్ కోసం కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని, స్థానికంగా శిబిరాలు, కౌంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను చేపట్టాలని కోరారు. అంతే కాకుండా ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించేలా అప్డేట్ ప్రక్రియను టైం లైన్ లేకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్లు కలిగి ఉన్న వారికి 35 కిలోల బియ్యాన్ని అందించాలని, స్మార్ట్ కార్డ్ సిస్టం ద్వారా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు. రద్దు అయిన రేషన్ కార్డులను పునరుద్ధరణ చేసే విధంగా చూడాలని లేఖలో పేర్కొన్నారు.



డీలర్ల సంక్షేమం కోసం..

కేవలం రేషన్ కార్డుల జారీ ప్రక్రియ గురించి మాత్రమే కాకుండా డీలర్ల సంక్షేమం కోసం పలురకాల అభ్యర్థులను, సూచనలను ఎమ్మెల్యే లేఖలో పేర్కొన్నారు. పిల్లల కమిషన్ రూ.3 వేలకు పెంచాలని, హెూంగార్డు లు, జర్నలిస్టులు, డ్రైవర్స్ ప్లాట్ఫామ్ వర్కర్స్ లకు ఇస్తున్న విధంగానే రేషన్ డీలర్లకు సైతం జీవిత, ప్రమాద బీమా పాలసీలను అమలు చేయాలని కోరారు. డీలర్లకు సరుకులు సరఫరా చేసే సమయంలో గన్ని బ్యాగుల లీకేజీ సమస్యలను పరిష్కరించాలని, ప్రజా పంపిణీని ప్రతినెల 15వ తేదీకి మించి పొడిగించాలని సూచించా రు. వేగంగా పట్టణ జనాభా పెరుగుతున్న క్రమంలో రేషన్ డీలర్లను కూడా పెంచాలని కోరుతూ ఆయన లేఖలో పేర్కొన్నారు.

ఏకదంత యూత్ అసోసియేషన్ నిమజ్జనోత్సవం



- రూ.30 వేలకు మొదటి లడ్డును దక్కించుకున్న ఖాజాభాయ్
- రూ.21 వేలకు రెండో లడ్డును దక్కించున్న సున్నం సాయికుమార్ ముదిరాజ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గాజులరామారం డివిజన్,దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీలో ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఘననాథుని నిమజ్జన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపయ్య లడ్డులను అసోసియేషన్ సభ్యులు వేలం పాట వేశారు. ఈ పాటలో మొదటి లడ్డును దేవేందర్ కట్టమైసమ్మ బస్తీకి చెందిన అంబదాస్ కుమారుడు ఖాజాభాయ్ రూ.30 వేలకు దక్కించుకొగా, రెండో లడ్డును జగద్గిరిగుట్టకు చెందిన సున్నం సాయికుమార్ ముదిరాజ్ రూ.21 వేలకు దక్కించుకున్నారు.అనంతరం నిర్వహించిన లడ్డు లాటరీలో సున్నం లక్ష్మి విన్నర్‌గా నిలిచి లడ్డును దక్కించుకున్నారు. వీరికి అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం కూకట్‌పల్లి ఐడిఏల్ రంగాధముని చెరువులో గణేశుని నిమజ్జనం చేసి వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో ఏకదంత యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయాలు ఆదర్శనీయం

- ఎస్‌డబ్ల్యూఎఫ్ హాకింపేట డిపో సెక్రటరీ ఎం.రవీందర్

నవతెలంగాణ-శామీర్ పేట

కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి ఆశయాలు అందరికి ఆదర్శనీయమని ఎస్‌డబ్ల్యూఎఫ్ హాకింపేట డిపో సెక్రటరీ ఎం.రవీందర్ అన్నారు. కమ్యూనిస్టు యోధుడు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సోమవారం ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీతారాం ఏచూరి మరణం భారత జాతికి తీరంలోటని ఆయన పేర్కొన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి ఎస్ఎఫ్ఐలో చేరి సీపీఐ(ఎం) లో అంచెలంచెలుగా ఎదిగి పోలిట్‌బ్యూరో సభ్యునిగా, మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని అన్ని పార్టీల నేతలతో కలిసి మెలిసి ఉండేవారన్నారు.





వెలిమెల గ్రామానికి చెందిన కాల్వగడ్డ రాజ్ కుమార్ "రాజ్ కుమార్ ఫౌండేషన్" ను ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై గళం విప్పుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామంలో నిరుపేదలు ఏ సమస్యతో వచ్చినా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూస్తున్నారు. తాజాగా గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని వెలిమెల గ్రామంలో రాజ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో వెలిమెల గ్రామ అభివృద్ధితో పాటు పటాన్ చెరువు నియోజకవర్గం అభివృద్ధి కోసం తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. రాజ్ కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

పేర్పు మార్పు

నేను, శ్రీ గౌతమ్ రెడ్డి మారెడ్డి, తండ్రి : నరసింహారెడ్డి మారెడ్డి, వయసు : సుమారు 55 ఏళ్లు, నివాసం వద్ద : విల్లా నెం.11, రాంకీ సిఐజ్ ఎన్‌క్లేవ్, రాంకీ టవర్స్ సమీపంలో, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, రంగారెడ్డి-500032, ఇక్కడ ప్రకటించునది ఏమనగా, నా పేరు "గౌతమ్ రెడ్డి మారెడ్డి" (పాతపేరు) ని "మేరెడ్డి గౌతమ్ రెడ్డి" (కొత్త పేరు) గా మార్చుకుంటున్నాను, భవిష్యత్‌లోని అన్ని ప్రయోజనాల కొరకు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR O.S.NO.1395 OF 2022 (OS.No. 18 of 2018)

Between:
Hathingar Bone Bhai ...Plaintiff
AND
D.Balaji Singh & others ...Defendants

NOTICE

To
B.S.Chandra Reddy, S/o Not Known to Plaintiff, Aged about 60 years, Occ: Business, R/o Janwada, Shankar Pally Mandal, Ranga Reddy district. (Defendant No.8)
B.S.Rajani W/o B.S. Chendra Reddy Aged about 55 years, Occ: Household, R/o Janwada, Shankarpally Mandal, Ranga Reddy District. (Defendant No.9)
Whereas the above named Plaintiff has filed the above suit in OS.No. 1395/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule Property i.e. All that part and parcel of Agriculture land bearing Sy.No.173 admeasuring Ac. 12.12gts, Situated at Janwada Revenue Limits, Shankarpally Mandal, Ranga Reddy District, against you and other Defendants.
Take notice that the above suit OS.No. 1395 of 2022 is posted **on 23-09-2024 at 10.30 A.M** for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.

// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD O.S.No.3178 OF 2024

Between:
1.Bojja Indrani W/o Late Bojja Janga Reddy , Aged about 68 yrs, Occ:Housewife, R/o17-1-383/17/103, Vinay Nagar Colony, Santosh Nagar, Saidabad, Hyderabad.500059.
2.Bojja Vikram Reddy S/o Late Bojja Janga Reddy , Aged about 42 years, Occ: Pvt. Employee, R/o.Villa No.193, Gardenia Grove Villas, Ramky Discovery City, Maheshwaram, Ranga Reddy Dist
3.Bojja Neelimma W/o Suneel Kancherla, D/o Late Bojja Janga Reddy, Aged about 43 yrs, Occ: Pvt.Employee, R/o H.No.17-1-383/17/103, Shilpi Prestige Aprtments, Vinay Nagar colony, Santosh Nagar,Saidabad,Hyderabad. Presently Residing at 53 Rush Green Road, Romfort, Essex Postcode: RM7 OPT, United Kingdom. Represented by her GPA Holder,
Bojja Indrani W/o Late Bojja Janga Reddy , Aged about 68 yrs, Occ: Housewife, R/o 17-1-383/17/103, Vinay Nagar Colony, Santosh Nagar, Saidabad, Hyderabad.500059. ...PLAINTIFFS
A N D
1.The Tahasildar, Saidabad Mandal, Hyderabad.
2.All Concerned. ...DEFENDANTS
To
All Concerned
That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Late Bojja Janga Reddy, Who died on 23.03.2024. That the above suit posted on 04.10.2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court **at 10: 30 AM on 04.10.2024** either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

//By Order of the Court//
V.NISHANTH REDDY
Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy District.
Cell No.9700263873.

IN THE COURT OF HONOURABLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JFCM; RR DISTRICT AT: HAYATHNAGAR. O.S.NO.656 OF 2023

Between:
S.Gopinath. ...Plaintiff
AND
M.Anji Reddy and 6 others. ...Defendants.

SUMMONS

To,
1.D.Amarnath S/o.D.Vishwanath, aged major, Occ:-Private Employee, R/o.16-11-19/9/C, Malakpet, Hyderabad.
2.Mr.K.Naveen S/o.K.Dayanand, aged 36 years,R/o. Plot No.38, Andhra Bank Employees Colony, Asmanghad, Malakpet, Hyderabad-36.
Sir
Please take Notice/Summon that the above named Plaintiff filed OS No.656/2023 seeking a decree of declaration, recovery of possession and consequential relief to grant permanent injunction and you addressees are arrayed as Defendant Nos.4 and 7 and now the said Suit is posted on 23-09-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through your Counsel before the above mentioned Court **at 10.30 AM on 23/09/2024,** failing which you will be set exparte.

(BY ORDER OF THE COURT)
Hari Krishna, V.Sai Krishna, Thota Sai Kumar, T.Vandikritha & G.Sampath Goud
Advocates.
#S13 & S14, Ground Floor, Segacity Heights, Beside Tilaknagar Hospital, Tilaknagar, New Nallakunta, Hyderabad-500044.
Mobile No:-9246544501.

IN THE COURT OF HONOURABLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JFCM; RR DISTRICT AT: HAYATHNAGAR. O.S.NO.657 OF 2023

Between:
V.Ramachandra Morthy. ...Plaintiff
AND
M.Anji Reddy and 6 others. ...Defendants.

SUMMONS

To,
1.D.Amarnath S/o.D.Vishwanath, aged major, Occ:-Private Employee, R/o.16-11-19/9/C, Malakpet, Hyderabad.
2.Mr.K.Naveen S/o.K.Dayanand, aged 36 years,R/o.Plot No.38, Andhra Bank Employees Colony, Asmanghad, Malakpet, Hyderabad-36.
Sir
Please take Notice/Summon that the above named Plaintiff filed OS No.657/2023 seeking a decree of declaration, recovery of possession and consequential relief to grant permanent injunction and you addressees are arrayed as Defendant Nos.4 and 7 and now the said Suit is posted on 23-09-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through your Counsel before the above mentioned Court **at 10.30 AM on 23/09/2024,** failing which you will be set exparte.

(BY ORDER OF THE COURT)
Hari Krishna, V.Sai Krishna, Thota Sai Kumar, T.Vandikritha & G.Sampath Goud
Advocates.
#S13 & S14, Ground Floor, Segacity Heights, Beside Tilaknagar Hospital, Tilaknagar, New Nallakunta, Hyderabad-500044.
Mobile No:-9246544501.

IN THE COURT OF HONOURABLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL.JFCM; RR DISTRICT AT: HAYATHNAGAR. O.S.NO.658 OF 2023

Between:
Smt.Bhadri Rajamma. ...Plaintiff
AND
M.Anji Reddy and 6 others. ...Defendants.

SUMMONS

To,
1.D.Amarnath S/o.D.Vishwanath, aged major, Occ:-Private Employee, R/o. 16-11-19/9/C, Malakpet, Hyderabad.
2.Mr.K.Naveen S/o.K.Dayanand, aged 36 years,R/o.Plot No.38, Andhra Bank Employees Colony, Asmanghad, Malakpet, Hyderabad-36.
Sir
Please take Notice/Summon that the above named Plaintiff filed OS No.658/2023 seeking a decree of declaration, recovery of possession and consequential relief to grant permanent injunction and you addressees are arrayed as Defendant Nos.4 and 7 and now the said Suit is posted on 23-09-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through your Counsel before the above mentioned Court **at 10.30 AM on 23/09/2024,** failing which you will be set exparte.

(BY ORDER OF THE COURT)
Hari Krishna, V.Sai Krishna, Thota Sai Kumar, T.Vandikritha & G.Sampath Goud
Advocates.
#S13 & S14, Ground Floor, Segacity Heights, Beside Tilaknagar Hospital, Tilaknagar, New Nallakunta, Hyderabad-500044.
Mobile No:-9246544501.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE:: R.R.DISTRICT AT: IBRAHIMPATNAM. I.A.NO. 112 OF 2024 IN O.S.No. 96 of 2011.

Between:
K.Indira. ...Petitioner/Plaintiff
And
P.Chinna Raghava Reddy &others. ...Respondents/Defendants.
To
R2: Poreddy bala Reddy S/o P.Chinna Raghava Reddy, aged 52 years, Occ: Business, R/o Plot No. 569, SKD Nagar, Vanasthali puram, Ranga Reddy District.
That the plaintiff have filed the above application U/0 26 Rule 13 CPc and U/o 20 Rule 18 CPC against you and others for passing final decree and to appoint advocate commissioner to demarcation of suit property and divided into 5 equal parts with metes and bounds with the help of official surveyor as per Preliminary decree passed by this Hon'ble court in the above suit. The above application is coming for your appearance. The above aplication is posted on 3-10-2024.
Therefore you are hereby informed to appear before the Hon'ble Addl. Senior Civil Judge, R.R. District, at Ibrahimpatnam on 3-10-2024 at 10.30 A.M, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE "A" PROPERTY

Item No.1:
All that the agricultural land in Sy.no. 1002/ఆ, adm., Ac. 0- 01½ gts., and Sy.No.1022/అ, adm., Ac. 0-05 gts., Sy.No.1023/అ, adm., Ac. 0-23 gts., Sy.No.1024/అ, adm., Ac. 0-11 gts., Sy.No. 1028/అ, adm., Ac. 0-11 gts., total adm., Ac. 1-11½ gts., Situated at Khalsa Ibrahimpatnam village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, bounded by: **NORTH** :Land of Yennu Venkat Reddy.**SOUTH:** Land of P.Venkat Reddy. **EAST:** Land of P.Venkat Reddy & Chandra Reddy. **WEST:** Land of Chandra Reddy.

Item No.2:
All that the agricultural land in Sy.no. 1044/అ, adm., Ac. 0- 04 gts., and Sy.No. 1045/ఉ, adm., Ac. 0-25 gts., Sy.No. 1084/ఉ, adm., Ac. 0-35 gts., Sy.No. 1099/ఆ, adm., Ac. 2-34 gts., total adm., Ac. 4-18 gts., Situated at Khalsa Ibrahimpatnam village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, bounded by: **NORTH:** Land of Poreddy Narasimha Reddy. **SOUTH:** Land of P. Yadagiri Reddy. **EAST:** Land of K. Balamma.**WEST:** Land of P. Narsimha Reddy & Bal Reddy.

(BY ORDER OF THE COURT)
G. SUDHAKAR REDDY,
Advocate
Plot No. 131, Sairam Nagar Colony, Champapet, Hyd-79
Counsel for the Petitioner/Plaintiff

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JUDL. MAGISTRTE OF FIRST CALSS, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR O.S.No.678 of 2024

Between:-
Smt.Gadiraju Madhavi And others ...Plaintiffs
And
The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District At Hayathnagar & others ...Defendants
To
D-3 ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of the Suit Schedule 'A' to 'C' Properties and HALF SHARE in the Suit Schedule 'D' Property being the Legal Heirs and Successors of late Gadiraju Venkata Ramanaiah, who died on 08-04-2020 and the said suit is stands posted to 26-09-2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court **on 26-09-2024 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

SCHEDULE 'A'
All that the Residential Flat bearing No.307, in Third Floor, Municipal H.No.5-5-288/30, In S.S. Heavens, having Plinth area of 930 Sq.feets (including common area SNA Balconies) along with 80 Sq.feets Car Parking marked as Slot No.307 in Stilt Floor and 80 Sq.feets Car Parking Marked as Slot No.306 in Stilt Floor, in total Car Parking 160 Sq.feets with an undivided share of Land admeasuring 28 Sq.yards out of 1065 Sq.yards of Plot Nos.525, 526 and 527, in Sy.Nos.52 to 57. 69 and 70, Ward No.5. Block No.5. situated at PrashanthNagar, Saheb nagar Khurd Village. Hayathnagar Revenue Mandal, Ranga Reddy District bounded by:
Boundaries to the Flat:
NORTH:Open to Sky, SOUTH:Flat No.306 and DUCT EAST: Corridor, WEST:Open to Sky

SCHEDULE 'B'
All that the Land bearing Plot No.634, admeasuring 266.66 Sq.yards or equivalent to 222.92 Sq.mtrs, in Sy.No.124, situated at Toopranpet Village. Choutuppal Revenue Mandal, under Toopranpet Gram Panchayath, now Yadadri-Bhongir District and bounded by: NORTH:Plot No.633, SOUTH:Plot No.635, EAST: 33' feet wide Road, WEST: Plot No.634/A

SCHEDULE 'C'
All that the Land bearing Plot No.636, admeasuring 266.66 Sq.yards or equivalent to 222.93 Sq.mtrs, in Sy.No.124, situated at Toopranpet Village, Choutuppal Revenue Mandal. under Toopranpet Gram Panchayath, now Yadadri-Bhongir District and bounded by: NORTH:Plot No.635, SOUTH:Plot No.637, EAST:33' feet wide Road, WEST:Plot No.636

SCHEDULE 'D'
All that the Open Plot Nos.810 and 811, admeasuring 402 Sq.yards or equivalent to 336.07 Sq.mtrs (Each Plot 201 Sq.yards), in Sy.No.84, situated at Toopranpet Village. Choutuppal Revenue Mandal, under Toopranpet GramPanchayath, now Yadadri-Bhongir District and bounded by: NORTH:Plot Nos.812 & 813, SOUTH: Neighbour's Plot, EAST:Plot No.809, WEST: 33 feet wide Road

(BY ORDER OF THE COURT)
DEEKONDA RAVINDER
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE

The General Public is hereby informed that my Clients **Shaik Mohammed Mirza Moin Ahmed, Shaik Mohammed Mustak Ahmed and Mohammed Famina** R/o H.No:8-4-371/A/165 & 166, 2nd Floor, Prabath Nagar, Borabanda, Hyderabad, T.G had purchased House bearing No.14-20-472/2 admeasuring 78 Sq. Yds situated at Rana Pratap Nagar, Kukatpally Village and mandal, Medchal-Malkajgiri District, T.G from its owner Rendla Ajay Kumar S/o Rendla Ratan.
If any person/s have any objection/ claim/ interest/rights over the said transaction may contact Rendla Ajay Kumar with all relevant documents within 7 (seven) days from the date of publication of this notice and my Clients are not concerned with any such issues. Thereafter no claims will be entertained.

ARDENT LAW FIRM
8-3-168/E/12A, Rajeev Nagar Colony, Yousufguda, Hyderabad, T.G, Cell: 9290543687.

CHANGE OF NAME

I, **SYED.ARMAN, S/o.SYED MAHABOOB ALI** H.no.12-11-788/1, Warsi guda, L.B.Nagar Warsi guda, Secunderabad Hyderabad Telangana-500061 hereby declare that our son Name was **SYED ARMAN** and weare inteding to change our son name as **SYED MUDASSIR** for all Ruture purposes

"BEFORE THE NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT.NEW DELHI FIRST APPEAL No. 380 OF 2022

BETWEEN:
Ganti Srinivas and Ors ...APPELLANT(s)
AND
P.Rama Devi & Ors ...RESPONDENT(S)
To,
1.M/s.Omna Constructions, R/o. 303, Penton Enclave, 3-6-370, Himayatnagar, Hyderabad, Telangana – 500029.
Rep.by its Managing Partner, Sri.M.Pankaj.
2.M/s.Kanya Constructions,R/o. H.No.6-3-596/50,Venkataramana Colony, Khairatabad, Hyderabad, Telangana-500004. Rep. by its Partner, Sri.Vinod Muddu.

NOTICE

All and above concerned person(s) are hereby informed that my client, Ganti Srinivas and others i.e. LR's of Late G.L.Narasimham, represented by their G.P.A.Holder, Ganti Srinivas, Occupation: Business, R/o.16-10-27/97, MCH Colony, Malakpet, Hyderabad-500036 have filed First Appeal vide F.A No. 380 of 2022 before the Hon'ble National Consumer Dispute Redressal Commission, New Delhi with respect to CC No. 233 of 2017 pertaining to property vide H.No.6-3-596/51/A, Vishwa Sai Residency, Venkata Ramana Colony, Khairatabad, Hyderabad. The Hon'ble National Tribunal on 14-08-2024 has directed issuance of notice to above Opposite Parties(2 & 3 as per Cause Title) through paper publication and has posted the said matter to 21-01-2025. The above Opposite Parties are hereby given notice to appear before the above mentioned Hon'ble National Tribunal on 21-01-2025 with documentary evidence/counter/objections, failing which the matter would be decided according to law.

M/s.ASAD HUSSAIN
ARPIT SHUKLA
Advocate & Associates
O/A.3-4-526/2, First Floor, Opposite Bank of Baroda, Barkatpura, Hyderabad – 500027."

"BEFORE THE NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT.NEW DELHI FIRST APPEAL No.379 OF 2022

BETWEEN:
Ganti Srinivas and Others ...APPELLANT(s)
AND
Lingampalli Bangar Raju and Ors ...RESPONDENT(S)
To,
1.M/s.Omna Constructions, R/o. 303, Penton Enclave, 3-6-370, Himayatnagar, Hyderabad, Telangana – 500029. Rep. by its Managing Partner, Sri.M.Pankaj.
2.M/s.Kanya Constructions, R/o. H.No. 6-3-596/50, Venkataramana Colony, Khairatabad, Hyderabad, Telangana – 500004.Rep. by its Partner, Sri. Vinod Muddu.

NOTICE

All and above concerned person(s) are hereby informed that my client, Ganti Srinivas and others i.e. LR's of Late G.L.Narasimham, represented by their G.P.A.Holder, Ganti Srinivas, Occupation: Business, R/o.16-10-27/97, MCH Colony, Malakpet, Hyderabad-500036 have filed First Appeal vide F.A No. 379 of 2022 before the Hon'ble National Consumer Dispute Redressal Commission, New Delhi with respect to CC No. 232 of 2017 pertaining to property vide H.No.6-3-596/51/A, Vishwa Sai Residency, Venkata Ramana Colony, Khairatabad, Hyderabad. The Hon'ble National Tribunal on 14-08-2024 has directed issuance of notice to above Opposite Parties(2 & 3 as per Cause Title) through paper publication and has posted the said matter to 21-01-2025. The above Opposite Parties are hereby given notice to appear before the above mentioned Hon'ble National Tribunal on 21-01-2025 with documentary evidence/counter/objections, failing which the matter would be decided according to law.

M/s.ASAD HUSSAIN
ARPIT SHUKLA
Advocate & Associates
O/A.3-4-526/2, First Floor, Opposite Bank of Baroda, Barkatpura, Hyderabad – 500027."

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్యసముఖమునకు.. I.A.NO.66/ 2020,I.A.NO.67/ 2020 I.A.NO.68/ 2020, I.A.NO.159/ 2018, IN O.S.NO.388/ 2014

బిట్వీన్:-
దాసరి ప్రమీల .... పిటిషనర్/వాది
AND
దాసరి వెంకట్రావు (Died) (D1) వగైరాలు ...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
D3) దాసరి శ్రీధర్, S/o. వెంకట్రావు,
S/o. వెంకట్రావు, వయసు: 37 సం॥, సాయి గోకుల్ నివాస్ కాలనీ, బడంగ్ పేట్, సరూర్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం -500058.
పై నెంబరు పిటీషన్లు, పిటీషనరు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లకు సంబంధించిన నోటీసులు ఆర్డరు వేసి యున్నారు. వాయిదా ది.19-09-2024 వ తేది అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది
ది.19-09-2024

ఇట్లు,
షేక్ జాని బాషు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
గురజాల, సెల్: 9440241795

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR I.A.No.591 of 2022 in O.S.NO.1395 OF 2022 (O.S.No. 18 of 2018)

Between:
Hathingar Bone Bhai .... Petitioner/Plaintiff
AND
D.Balaji Singh & others .... Respondent/Defendants

NOTICE

To
B.S.Chandra Reddy, S/o Not Known to Plaintiff, Aged about 60 years, Occ: Business, R/o Janwada, Shankar Pally Mandal, Ranga Reddy district. (Respondent No.8)
B.S.Rajani W/o B.S.Chendra Reddy Aged about 55 years, Occ: Household, R/o Janwada, Shankarpally Mandal, Ranga Reddy District. (Respondent No.9)
Whereas the above named Plaintiff has filed the above suit in OS No. 1395/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule Property i.e. All that part and parcel of Agriculture land bearing Sy.No.173 admeasuring Ac. 12.12gts, 'Situated at Janwada Revenue Limits, Shankarpally Mandal, Ranga Reddy District, and the above IANo.591 of 2022 is filed Under Order 39 Rule 1 & 2 of CPC for Temporary Injunction restraining you and other Respondents from alienating the suit property.
Take notice that the above IA.No.591 of 2022 in OS.No. 1395 of 2022 is posted **on 23-09-2024 at 10.30 A.M** for your appearance and counters if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available,

// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA G.W.O.P NO. 71 Of 2024

Between
1) Devu Varalakshmi W/o. Late D.Arun Kumar age: 42 years, Occ: House hold, R/o.H.No.1-6-620, Indra Nagar, Chaitanyapuri, Uppal(M), M.M.District.
2)D.Gayathri D/o.Devu ArunKumar Age: 15Yrs, Occ:Student, R/o. H.No.1-6-620, Indra Nagar, Chaitanyapuri, Uppal(M), M.M.District. (Being minor rep.by natural mother, i.e. petitioner 1) ...Petitioner No.1&2
And
Whom so ever it may Concern ....Respondents

NOTICE

Please take notice that the above petitioner's filed above case for Guardian O.P to appoint as a Guardian and permission to sell the scheduled property on behalf of minor share of Petitioner no.2 (Minor) the said case is posted to 13-11-2024 for your appearance if any objection before the Hon'ble Prl.District Judge Medchal-Malkajgiri District At Kushaiguda **Date 13-11-2024 at 10-30 a.m.** either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard ex party

SCHEDULE OF PROPERTY

All that the House Plot bearing plot No. 10/part, admeasuring 100Sq. Yds., in Sy.No. 212(1/3 minor share 33.33 sq yards), situated at Kothapet village, Uppal Rev. Mandal Medchal-Malkajgiri District previously Ranga Reddy District and bounded by:
North : Part of plot No.14
South : 25" feet Road
East : Part of Plot No.10
West : Plot no. 11

//BY ORDER OF THE COURT//
By
K .BHASKAR REDDY
Advocate
H.No. 2-2-127/38/1/E,Sairam Colony,Uppal, Medchal-Malkajgiri District-500039.
CellNos. 9848482119,

బాలుడు అదృశ్యం.. రెండు గంటల్లో చేధించిన పోలీసులు



నవతెలంగాణ - ధూల్‌పేట్

బాలుడు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు రెండు గంటల్లోనే అదృశ్యమైన బాలుడిని కుటుంబీకులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్ మార్కెట్ ప్రాంతానికి చెందిన సాజిదా ఖతుమ్ వారి భర్త మహమ్మద్ మహబూబ్ సోదరుడి కుమారుడు సలావుద్దీన్(14) సోమవారం ఉదయం 6 గంటల నుండి కనిపించడం లేదు. వారు బంధుమిత్రుల వద్ద వెతికారు. ఎక్కడా కన్పించకపోవడంతో పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ పోలీసులను రెండు బృందాలుగా ఏర్పడి నాంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్‌తో పాటు సమీపంలోని బస్ స్టేషన్‌ల్లో వెతికారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఉన్నట్టు గుర్తించి కుటుంబీకులకు అప్పగించారు. 2 గంటల్లోపు బాలుడి ఆచూకీ కనుకొను కేసును ఛేదించిన బృందాన్ని ఏసీపీ వెంకట రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మహేష్‌లు అభినందించారు.



అల్వాల్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం



నవతెలంగాణ -ముషీరాబాద్

త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వకుండా అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు. ఈ మేరకు సోమవారం చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయం బీటీ భవన్ జయప్రకాశ్ నారాయణ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం హాజరై మాట్లాడుతూ. సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్) తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఎవరి మద్దతు లేకుండా అన్ని స్థలాల్లో పోటీ చేస్తామని తెలంగాణలో రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో వీలై నన్నే స్థానాలలో పోటీలో ఉంటామని గత ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ప్రజల అవసరాలకు అనుసరించే ప్రజా సమస్యల దృష్టిలో పెట్టుకొనిమంచి పాలన అందిస్తామని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఓట్లతో గెలిచి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తమ సొంత ఎజెండాను అమలుపరుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు.రెండుసార్లు శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి గెలిచిన ఆర్కేపూడి గాంధీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి నువ్వంటే నువ్వని బూతులతో తొడలు పట్టుకోవడం కాదు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేతనైతే దమ్ముంటే మీకు కట్టబెట్టిన పదవిని కాపాడుకోవాలనుకుంటే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుకై పోటీ పడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో నాలాలను ఆక్రమించిన అక్రమ కట్టడాలను కూల్చి వేయడం సరైన నిర్ణయమని అదేవిధంగా పేదల ఇంట్లో జోలికి వెళ్లకూడదని డిమాండ్ చేశారు. హైడ్రా ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు.అక్టోబర్ 17 తారీకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్) వ్యవస్థాపక దినోత్సవం ప్రథమ వ్యవస్థాపక సభ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించబడును ఈ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర సెంటర్ ఆఫీస్ చిక్కడపల్లి నుండి ఆర్టిసి క్రాస్ రోడ్ బస్ భవన్ ఆర్టీసీ కళ్యాణమండపం మీదుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి సుజాత అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు సురేష్, భాను ప్రసాద్ ఝాన్సీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం కోసం లైటింగ్ ఏర్పాటు



- ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజినీర్ వై.లింగారెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ వింగ్ ఆధ్వర్యంలో సోమవారం గణేష్ నిమజ్జనం కోసం విస్తృతమైన తాత్కాలిక భద్రతా లైటింగ్ ఏర్పాటు చేసినట్లు చీఫ్ ఇంజినీర్ వై.లింగారెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్, మీర్ఆలం ట్యాంక్, సరూర్ నగర్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో 17 ట్యాంకులు, రంగారెడ్డి జిల్లాలో 15 ట్యాంకులతో పాటు వివిధ కీలక ప్రదేశాల్లో 16 వేల ఫ్లడ్లైట్లు, 130 డీజిల్ జనరేటర్లు, 80 మొబైల్ జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.వీటితో జంక్షన్లలో స్టాటిక్ జనరేటర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పోలీసు శాఖ సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా అవసరమైన భద్రతా జాగ్రత్తలు లింగారెడ్డి ప్రజలకు, భక్తులకు సూచించారు.విద్యుత్ స్తంభాలు, కేబుళ్లకు వేలాడుతున్న వైర్లకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేయబడిన విద్యుత్ లైటింగ్ టవర్లు, స్తంబాలు, డిస్ట్రిబ్యూషన్ బోర్డులు ఎక్క వద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే తమ శాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు, తగినంత లైటింగ్ అందించడానికి ఆర్ అండ్ బీ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ స్వరూప రాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ శ్రీనివాస్, కమలేష్ కుమార్, సంతోష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గౌతమ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

గణేశ్ శోభాయాత్ర రూట్ మ్యాప్ ఇదే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలాపూర్ నుంచి హుస్సేన్ సాగర్ వరకు ప్రధాన శోభాయాత్ర కొనసాగనుంది.బాలాపూర్ నుంచి వచ్చే గణేషుడి శోభాయాత్ర చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి, నాగుల చింత, చార్మినార్, అఫ్జల్‌గంజ్, ఎంజేమార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టీ, అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు వరకు ప్రధాన శోభయాత్ర జరుగుతుంది. సికింద్రాబాద్ వైపు వచ్చే యాత్ర ఆర్పీరోడ్డు, ఎంజీరోడ్డు, కర్బాలమైదాన్, కవాడిగూడ, ముషీరాబాద్ క్రాస్ రోడ్డు, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు, నారాయణగూడ క్రాస్‌రోడ్డు, హిమాయత్‌నగర్ వై జంక్షన్ నుంచి ప్రధాన యాత్రలో కలుస్తాయి. చిలకలగూడ వైపు నుంచి వచ్చే యాత్ర గాంధీ దవాఖాన వద్ద నుంచి ఆర్టీసి క్రాస్ రోడ్స్, నారాయణగూడ ఫ్లై ఓవర్, నారాయణగూడ వై జంక్షన్, హిమాయత్‌నగర్ నుంచి లిబర్టీ వద్ద ప్రధాన ర్యాలీకి కలుసుకోవాలి. ఉప్పల్ వైపు నుంచి వచ్చే గణనాథులను శ్రీరమణ జంక్షన్, 6 నెం. జంక్షన్, తిలక్‌నగర్, శివమ్ రోడ్డు, ఎన్‌సీసీ, విద్యానగర్ టీ జంక్షన్, హిందీ మహావిద్యాలయ, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, వైఎంసీఏ, నారాయణగూడ ఎక్స్ రోడ్స్ వద్ద.. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వైపు నుంచి వచ్చే ర్యాలీలో కలుసుకోవాలి. అలాగే దిల్‌సుఖ్‌నగర్, ఐఎస్ సదన్, సైదాబాద్ వైపు నుంచి నల్గొండ క్రాస్‌రోడు వైపు నుంచి వచ్చే వినాయక విగ్రహాలు.. మూసారాంబాగ్, అంబర్‌పేట్ మీదుగా హిమాయత్‌నగర్ వైపుకు వెళ్లి ప్రధాన ర్యాలీలో కలవాలి. అలాగే తార్నాక నుంచి వచ్చే వాహనాలు ఫీవర్ ఆస్పత్రి వద్ద నుంచి ప్రధాన ర్యాలీలో కలుసుకోవాలి. టోలిచౌకీ, మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలు మాసబ్‌ట్యాంక్, నిరంకారీ, ఓల్డ్ సైఫాబాద్, ఇక్బాల్ మినార్ నుంచి ఎన్టీర్ మార్గ్‌కు చేరుకోవాలి. ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్ వైపు నుంచి నిరాంకారి వద్ద యాత్రలో కలువాలి. ఆసీఫ్‌నగర్ సీతారాంబాగ్, అఘాపురా, గోషమహల్, అలాస్కా, మాలకుంట జంక్షన్ నుంచి వచ్చే యాత్ర ఎంజే మార్కెట్ వద్ద ప్రధాన యాత్రలో కలువాలి.

గణేశ్ నిమజ్జనంపై డేగ కన్ను

- 25 వేల మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- పోకిరీలు, చైన్ స్నాచర్లు, పిక్‌ప్యాకెటర్స్‌పై మఫ్టీలో నిఘా
- ఐదువేలకుపైగా సీసీ కెమెరాల ఏర్పాటు
- మద్యం సేవించి నిమజ్జనానికి రావద్దు : హైదరాబాద్ సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. హైదరాబాద్, రాచకొండ రెండు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరంలో జరిగే నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు నగర వాసులతోపాటు ఇతర జిల్లాల నుంచి ప్రజలు కుటుంబసమ్మేతంగా తరలిరానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరి కదలికలను పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రెండు పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీస్ అధికారులు గత నెల రోజుల ముందు నుంచే సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇప్పటికే గణేష్ మండపాల నిర్వాహకులు, గణేశ్ ఉత్సవకమిటీ సభ్యులతోపాటు, ఇతర శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు పలుసలహాలు, సూచనలను తీసుకున్నారు. ఇదిలావుండగా నగరంలో ఈ సారీ లక్ష విగ్రహాలకుపైగా నిమజ్జనానికి తరలిరానున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నిమజ్జనం బందోబస్తు కోసం 25వేల మంది పోలీసులను రంగంలోకి దించారు. అత్యాధునిక టెక్నాలజీతోపాటు ఐదు వేలకుపైగా సీసీ కెమెరాలను



ఉపయోగిస్తున్నారు. ఈ ఏడాది హుస్సేన్‌సాగ్‌లో 25వేల నుంచి 30వేల విగ్రహాలు నిమజ్జనమవుతాయని అంచనాకు వచ్చిన అధికారులు హుస్సేన్ సాగర్ చుట్టూ 3వేలకుపైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోకిరీలు, చైన్ స్నాచర్లు, పిక్‌ప్యాకెటర్స్ ఆగడాలను అరికట్టేందుకు షీ బృందాలు, క్రైమ్‌టీమ్‌లతోపాటు మఫ్టీలో పోలీసుల నిఘా ఉంచారు. వివిధ ప్రాంతాల నుంచి నిర్వహించే శోభయాత్రలు, రాలీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలతోపాటు మండపాల సమీపంలో పోలీస్ పికెట్లును ఏర్పాటు చేశారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్నారు. పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ మళ్లింపులు, ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి తీసుకొచ్చారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు

నిమజ్జన ప్రాంతాలు, ఘాట్ల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీస్ శాఖతోపాటు జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డు, విద్యుత్‌శాఖ తదితర శాఖలకు చెందిన వారు మూడు షిఫ్టులల్లో పనిచేయనున్నారు. గజ ఈతగాల్లను అందుబాటులో ఉంచారు. మరికొంత మంది క్రేయిన్ ఆపరేటర్లు, డ్రైవర్లు, రిపేయిర్ చేసేందుకు మెకానిక్‌లను అందుబాటులోకి తీసుకున్నారు. నిమజ్జ ఊరేగింపు సమయంలో మార్గమధ్యలో నిర్వాహకులు విగ్రహాలను విడిచివెళ్లొదని పోలీసులు సూచించారు. మద్యం సేవించి నిమజ్జనానికి రావద్దన్నారు. వందతులు సృష్టించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నగర సీపీ సీవీ ఆనంద్, రాచకొండ సీపీ మహేష్‌భగవత్ హెచ్చరించారు.

ఉదయాన్నే ఖైరతాబాద్ గణపతి శోభాయాత్ర ప్రారంభం

మంగళవారం ఉదయం 6.30గంటలకు ఖైరతాబాద్ గణపతి శోభాయాత్ర ప్రారంభం కానుంది. శోభయాత్ర నేపథ్యంలో 700 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర మార్గంలో 56 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు రహదారిపై ఉన్న సీసీటీవీ కెమెరాలతోనూ భద్రతను పర్యవేక్షించనున్నారు.

వేలపాట అనంతరం బాలాపూర్ వినాయకుడి శోభాయాత్ర

బాలాపూర్ వినాయకుడి వద్ద 220 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. 30 సీసీటీవీ కెమెరాలతో రాచకొండ పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. వేలంపాట అనంతరం ఉదయం 9 గంటల సమయంలో శోభాయాత్ర ప్రారంభం కానుంది. 16కి.మీ ప్రయాణం అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకోనుంది.

వినాయక నిమజ్జనాలకు ఏర్పాట్లు పూర్తి

- ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జన పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణేష్ నిమజ్జనాల కోసం పూర్తి ఏర్పాట్లు పూరిచేశామని, మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఖైరతాబాద్ వినాయకుడు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే భక్తులకు దర్శనాలు నిలిపివేసి మండప తొలగింపు పనులు చేపట్టడంతో



సమయానికి పనులు అయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఖైరతాబాద్ సప్తముఖ గణనాథుడు ఈ సాయంత్రం టస్కర్ మీదకు వెల్డింగ్ పనులు చేయనుండటంతో సమయానికి పూర్తి చేసేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. నేటి నిమజ్జన ఘట్టం నేపథ్యంలో భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలనీ, ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని, మొబైల్ క్రేన్లు ఉన్నాయని, అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక అధికారులు ఉన్నారన్నారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర మంగళవారం ఉదయం ప్రారంభం అవుతుందన్నారు. ఇప్పటికే పనులు జరుగుతున్నాయని, సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలన్నారు. ఎల్లుండి పనిదినం ఉంది ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్

నవతెలంగాణ - ధూల్‌పేట్

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్ అన్నారు. బేగం బజార్ సీపీఐ(ఎం) పార్టీ శాఖ త్రుతియ మహాసభ సి. బాల్ రాజు అధ్యక్షతన పార్టీ కిషన్ గంజ్ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాల కోకసారి మన పార్టీ శాఖ నుండి ఆలిండియా వరకు మహాసభలు జరుపుకోని ఈ మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు వచ్చిన ఫలితాల గురించి. చర్చించి భవిష్యత్ పోరాటాల గురించి. రూపకల్పన చేస్తామని ఆయన అన్నారు. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారం చేపట్టి పెట్టుబడి దారులకు కోమ్ముకాస్తు పేద ప్రజలపై భారాలు



వేస్తున్నాయని విమర్శించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఈ మహాసభ కు హాజరైన పార్టీ సభ్యులు శాఖ కార్యదర్శి గా నెమ్మది గోపాల్‌ను ఎన్నుకొని ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ మహాసభ లో హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సభ్యులు కందుల జంగయ్య పార్టీ సభ్యులు కె. హన్మంతు , మంగమ్మ , లింగప్ప , జానకమ్మ , తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ మేడిశెట్టి నాగరత్న డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ జేఎన్టీయూ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ డాక్టర్ మేడిశెట్టి నాగరత్న కంప్యూటర్ రంగంలో అనేక సేవలు అందిస్తున్నారని, అదే విధంగా కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ దంపతులకు, ఐటీఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.పరమేశ్వరరావులకు గత 25 ఏండ్లుగా వారి వారి రంగాల్లో అనేక సేవలు అందించినందుకుగాను సోమవారం జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆకుల రవీందర్ రావు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన బాటను నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకుని సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో దేశాభివృద్ధికి పాటు పడాలన్నారు.ఉస్మాన్ సాగర్ నిర్మించిన (గండిపేట్),



ఎన్నో డ్యాములు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ అధ్యక్షులు వాయిల శ్రీనివాసరావుతో పాటు పలు సంస్థల నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్, ప్రొఫెసర్ నాగరత్నలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

పలు చోట్ల వినాయకుడికి ప్రత్యేక పూజలు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం నాగులబండ అంబేద్కర్‌నగర్ బస్తీ గణేష్ మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఫలక్‌నుమా ఇనిస్పెక్టర్ సి ఆది రెడ్డి, ఎస్ఐ నాగరాజు, సిబ్బంది, సంఘం నాయకులు. నవతెలంగాణ - ధూల్‌పేట్



క్రాంతి యూత్ అసోసియేషన్ పూలబండ శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్ లాల్ దర్వాజాలో పూజలు అందుకుంటున్న గణనాథుడు
-నవతెలంగాణ,చంద్రాయన్‌గుట్ట



నవరాత్రులు గణనాథుడు పూజలు అందుకున్న తర్వాత నిమజ్జనానికి బయలుదేరుతున్న గణనాథుడు ఊరేగింపులో సాహెబ్ నగర్ మహిళలు.
-నవతెలంగాణ,చంద్రాయన్‌గుట్ట

బేగం బజార్ మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో షాహిఇనాయత గంజ్ ఇనిస్పెక్టర్ బాలు చౌహాన్ ను సన్మానిస్తున్న మండపం నేతలు.
నవతెలంగాణ - ధూల్‌పేట్



లాల్ దర్వాజా మోడ్ ఓల్డ్ సిటీ కా రాజా గణనాథుడిని ప్రత్యేక పూజలు నిర్వహించిన అడిషనల్ డీసీపీ మహమ్మద్ జహంగీర్‌ను శాలువాతో సన్మానించిన సుల్తాన్ సాయి జగదాంబ దేవాలయం చైర్మెన్ రాకేష్ తివారి శశాంకతివారి
-నవతెలంగాణ, చంద్రాయన్‌గుట్ట





బేల సుధా టాకీస్ వద్ద గణనాథుడికి 56 రకాల స్వీట్లతో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు నిర్వహించారు. పాటెల్ సదానంద యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ దినేష్ , పాటెల్ శ్రీనివాస్ యాదవ్, పాటెల్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.-నవతెలంగాణ,చంద్రాయన్‌గుట్ట

జాంబాగ్ డివిజన్ లో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్ ,తదితర నాయకులు.
-నవతెలంగాణ, సుల్తాన్ బజార్



ఈ వ్యాధి ఉన్నవారు...

టమాటాను ప్రతిరోజు మనం ఆహారంలో వాడుకుంటూ ఉంటాం. ఇందులో ఫైబర్, విటమిన్ సి, పొటాషియం, విటమిన్ కె, ఫోలేట్ లాంటివి ఉంటాయి. అయితే కొన్ని వ్యాధులు ఉన్నవాళ్లు టమాటాను తక్కువ తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అల్సర్ సమస్య ఉన్నవాళ్లు : కడుపులో అల్సర్స్ ఉన్నవాళ్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా టమాటాలను ఎక్కువగా వాడకూడదు. ఇది ఈ సమస్యను ఎక్కువ చేస్తుంది. దీంట్లో ఎసిడికి నేచర్ ఎక్కువగా ఉండడం ద్వారా అల్సర్ నొప్పిని పెంచుతుంది. కాబట్టి అల్సర్ ఉన్నవాళ్లు టమాటాలను సాధ్యమైనంత వరకు తక్కువగా వాడితే మంచిది.

కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు : కిడ్నీ స్టోన్స్ ఉన్నవాళు టమాటాను వాడకుండా ఉంటే ఉత్తమం. టమాటాలో ఎక్కువ మొత్తంలో ఆక్సలైట్స్ ఉంటాయి. ఈ ఆక్సిలేట్లు మన శరీరంలోని కాల్షియంతో కలిసి క్యాల్షియం ఆక్సిలేట్ అనేటువంటి గట్టి పదార్థాన్ని ఏర్పరుస్తాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి కారణం అవుతాయి. కాబట్టి కిడ్నీలో స్టోన్స్ ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా టమాటాలకు దూరంగా ఉంటే మంచిది.

ఎలర్జీ ఉన్నవాళ్లు : చర్మ సమస్యలు, దద్దుర్లు, వాపు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారు టమాటాలకు దూరంగా ఉంటే మంచిది. ఎలర్జీ ఉన్నవాళ్లు టమాటాను ఎక్కువగా వినియోగిస్తే ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది.

ఆర్థరైటిస్ రోగులు : టమాటాలో సోలా నిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది మన శరీరంలోని నొప్పులకు వాపు కు కారణం అవుతుంది. ఆర్థరైటిస్ జబ్బులు ఉన్నవాళ్ళకు ఈ టమాటాలకు దూరంగా ఉంటే ఈ సమస్య నుండి బయటపడతారు.

బిడ్డను వదిలి తుపాకి పట్టి...

మెట్టినింటిలో అడుగుపెట్టడంతోనే తెలంగాణా సాయుధ పోరాటంలో భాగమయ్యారు. భర్త అప్పటికే ఉద్యమంలో ఉన్నారు. సాయుధ పోరాటం కోసం బంధువుల నుండి సామాజిక వివక్షను సైతం ఎదుర్కొన్నారు. పసి బిడ్డను విడిచి మరీ వెట్టికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో తన వంతు పాత్ర పోషించారు. తుపాకి బట్టి అడవులకు వెళ్లారు. జైలు జీవితం అనుభవించారు. బయటకు వచ్చి ఎన్నో కష్టాలు అనుభవించారు. ఆమే కామ్రెడ్ లలితమ్మ.


లలితమ్మది సూర్యాపేట తాలుకాలోని కొత్తపల్లి గ్రామం. బ్రాహ్మణ, భూస్వామ్య కుటుంబంలో పుట్టారు. తల్లి వెంకట రామనర్సమ్మ, తండ్రి సీతారామారావు. అప్పట్లో చదువు ఉన్నత కుటుంబాలకే పరిమితం. ఎందుకంటే పాఠశాలలు లేవు. దాంతో పంతులును తీసుకొచ్చి ఇంటివద్దే చదువు చెప్పించుకుని ఆయనకు కొంత చెల్లించుకునేవారు. ఇలా సొంతంగా ఖర్చు పెట్టుకునే స్థోమతవుంటేనే నాడు చదువు. గ్రామాల్లో పేదరికంతో పాటు సామాజిక వివక్ష తీవ్రంగా వుండేది. చిన్నకులం వాళ్లను కొట్టడానికి చేతికి బదులు కర్రను వాడేవారు. ఎందుకంటే చేతితో కొడితే అతన్ని తాకాల్సి వస్తుందని. కర్రతో కొట్టినా కొందరు స్నానాలు చేసి శుభ్రమయ్యేవారు. అంటే నాటి కాలంలో వివక్ష ఏ స్థాయిలో వుండేదో అర్థం చేసుకోవచ్చు. ఉన్నత వర్గాల స్త్రీలలో సైతం చైతన్యం అంతంతమాత్రమే. స్త్రీలు బయటికి వెళ్లాలంటే బండికి పరదా కట్టే తీసుకెళ్లేవారు. బంధువులు ఇంటికి వస్తే స్త్రీలు ఇంటెనుకకు వెళ్లేవారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెండ్లి చేసేవారు. అలా లలితమ్మకు ఆరేండ్ల వయసులో పెండ్లి చేశారు. వీరు మేనత్త, మేనమామ పిల్లలు. భర్తది సూర్యపేట తాలుకాలోని నామావరం గ్రామం. పేరు తిరుమలరావు. ఎనిమిది వరకు చదివి వ్యవసాయం చేసేవారు.

సామాజిక వివక్ష

తక్కువ సమయంలోనే పార్టీలో చురుకైన కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఉద్యమ అవసరాలరీత్యా ఇతరుల ఇండ్లలో భోజనం చేసేవారు. దాంతో బంధువుల నుండి సామాజిక వివక్షకు గురయ్యారు. చివరకు తల్లిదండ్రులకు కూడా ఆమె దూరమయ్యారు. పార్టీలో పని చేస్తుందని మేనమామ కోపంతో ఆమెను కాల్చెయ్యాలని తుపాకీ కూడా తీసుకొచ్చాడు. అయితే అప్పుడే లలితమ్మకు కూతురు పుట్టింది. కాన్పు అయ్యాక తన చిన్నమ్మ ఆమెను ఇంటికి తీసుకెళ్లింది. కానీ భోజనం మాత్రం ఇంటి బయటే వడ్డిస్తామనడంతో లలితమ్మ తిరిగి తన ఇంటికి వచ్చేశారు.

మహిళాసభలో సభ్యురాలిగా

13 ఏండ్లు వచ్చిన తర్వాత లలితమ్మ అత్తారింటికి అడుగు పెట్టారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని ఆంధ్రమహాసభ తొలి సభలు చిలుకూరులో జరిగాయి. వాటికి దేవులపల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహియుద్దీన్‌తో పాటు లలితమ్మ భర్త తిరుమలరావు కూడా వెళ్లారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు వీరికి బంధువు. ఈయన ద్వారానే తిరుమలరావుకు ఆంధ్రమహాసభతో పరిచయం. తర్వాత అది లలితమ్మకు పరిచయమయింది. రెండవ సభ భువనగిరిలో జరిగింది. ఆ సభకు భర్త ఈమెను కూడా తీసుకెళ్లారు. అప్పుడే ఆమెకు ఆరుట్ల కమలాదేవి, సత్యవతితో పరిచయం. ఆ సమయంలో 'అమ్మ' నవల ఆమెను ఎంతో ఆకర్షించింది. అప్పుడే సూర్యపేటలో తొలిసారిగా ఆంధ్రమహిళాసభ ఏర్పాటుచేశారు. ఆ సంఘంలోని స్టాండింగ్ కమిటీలో లలితమ్మ (1943-44) కూడా సభ్యులయ్యారు. ఇలా ఆమె ఉద్యమంలో అడుగు పెట్టారు.



సేకరణ: వీర తెలంగాణ మాది పుస్తకం నుండి

ప్రపంచాన్ని తెలుసుకున్నాం

'పోరాటం ద్వారా అనుకున్నది సాధించాం. రాజకీయ పరిజ్ఞానం పెరిగింది. ప్రపంచం అంటే ఏమిటో తెలిసింది. నిజాంపై నేను, స్వరాజ్యం రాసిన పాట ఎంతో సంతృప్తినిచ్చింది. మేం దళంలో వుండగా ఓసారి గ్రామాల్లోకి నిజాం అడుగుపెట్టాడు. దీంతో దేశముఖ్‌లంతా నిజాంను బండ్లలో ఊరేగించారు. నిజాం బండి వెనక ఎన్నో బండ్లు కట్టారు. దీంతో మేం ఓ పాట రాశాం. ఇందులో అధికశాతం పదాలు రాసింది స్వరాజ్యమే' అంటూ లలితమ్మ వీర తెలంగాణ మాది పుస్తకంలో తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

పాపతోనే అడవికి...

1946లో నిజాం సర్కారుకు వ్యతిరేకంగా తుపాకులు పట్టాలని పార్టీ పిలుపునిచ్చింది. ఆడవారు సైతం కర్రలు చేతపట్టి పోరాటంలోకి వెళ్లారు. అప్పుడు లలితమ్మ తన పాపను ఒక ముసలి అవ్వ వద్ద వదిలి కర్రతీసుకొని పోరాటంలోకి వెళ్లారు. ఈ పోరాటానికి లలితమ్మ భర్త కూడా నాయకత్వం వహించారు. దాంతో పోలీసుల, రజాకార్ల దాడులు పెరిగాయి. నామావరంలో వున్న వారి ఇంటిని తగలబెట్టారు. కుటుంబ సభ్యులపై దాడులు చేశారు. ఉద్యమం ఉధృతమయింది. కార్యకర్తలకు తుపాకులు పేల్చడంలో శిక్షణ ఇచ్చారు. లలితమ్మ, స్వరాజ్యం, శశిరేఖ, ప్రియంవద తుపాకులు పేల్చడం నేర్చుకున్నారు. నిర్బంధం పెరగడంతో అడవుల్లోకి వెళ్లారు. లలితమ్మ పాపను తీసుకొని అడవుల్లోకి వెళ్లారు. బిడ్డను ఎవరికైనా ఇచ్చి ఉద్యమంలో పని చేయాలని నిర్ణయించుకున్నారు. పాపను పెంచుకునేందుకు ఓ రెడ్డి కుటుంబం ముందుకు వచ్చింది. అయితే చివరకు తన అత్తగారి వద్దే బిడ్డను వదిలి వెళ్లారు.

అరెస్టు చేసి జైలుకు

పార్టీపై నిషేధం పెరగడంతో కృష్ణాజిల్లాలోని సీతానగరంకు వెళ్లారు. గొడవలు తగ్గాక తిరిగొచ్చి బంగ్లాలు కూలగొట్టే ఉద్యమం ప్రారంభించారు. ఇందులో మహిళలు సెంట్రీలుగా వుండేవాళ్లు. ప్రతి మైలుకు ఒక సెంట్రీని నియమించింది పార్టీ. ఈ సందర్భంలో కమ్యూనిస్టుల వివరాలు చెప్పండని గ్రామస్తులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు జరిపేవారు. వాటి నుండి తప్పించుకునేందుకు మహిళలకు శిక్షణ ఇచ్చారు. వడిసెలతో దాడిచేసి రక్షించుకోవడం నేర్చుకున్నారు. దీంతో పోలీసులు రావడం తగ్గిపోయింది. గ్రామాల్లో ప్రజారాజ్యాలు ఏర్పాటుచేశారు. కనీసవేతనాలు ఇప్పించారు. అప్పటికే నిజాం సంస్థానంపై యూనియన్ సైనికచర్య ప్రారంభమైంది. దాంతో గ్రామస్తులపై దాడులు ప్రారంభమయ్యాయి. మరోవైపు కమ్యూనిస్టులను అరెస్టుచేస్తున్నారు. ఆ సమయంలో లలితమ్మ ఖమ్మం దగ్గర్లోని ఓ ఊర్లో తలదాచుకున్నారు. ఎవరో సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆ ఇంటికి వచ్చారు. అప్పటికి పాపకు ఐదారేండ్లు. పోలీసులు ఇంట్లో అమ్మను పిలుచుకు రమ్మని చెప్పడంతో, పాప పరుగెత్తుకుంటా వెళ్లి తల్లికి చెబుతుంది. అప్పుడు లలితమ్మ చేతిలో ప్రజాశక్తి వీక్లీ వుంది. పోలీసులు ఆమెను అరెస్టుచేసి ఖమ్మం తీసుకెళ్లారు. తర్వాత వరంగల్‌కు తరలించారు. అంతే కాదు ఆమెకు ఆశ్రయం ఇచ్చిన వ్యక్తిని కూడా అరెస్టుచేశారు. అప్పటికే శశిరేఖ, ప్రియంవద, తిరుపతమ్మ కూడా అరెస్టయ్యారు.

జైల్లో పోరాటం...


జైల్లో భోజనం సరిగా లేదని ఆందోళన చేపట్టారు. నిరాహారదీక్షలు చేశాం. దాంతో ఎవరో వీరిని కలవడానికి వచ్చారని 'ములాఖత్' పేరు చెప్పి గుల్బర్గాకు తీసుకెళ్లారు. తిరిగి తమ రాష్ట్రానికి పంపించాలని 20 రోజులు జైల్లో నిరాహారదీక్షచేశారు. మూడేండ్ల తర్వాత వీరిని పెరోల్‌పై విడుదల చేశారు. జైలునుండి బయటకు వచ్చేసరికి వీరి ఇల్లు, భూమి ఏమీ లేదు. దాంతో అనేక ఇబ్బందులు పడ్డారు. 'నాగులు' (వడ్డీ) కింద దబ్బు తీసుకుని భర్త కొంత భూమి కొన్నారు. లలితమ్మ కష్టపడి ఏడవ తరగతివరకు చదివి టీచర్ ఉద్యోగం సంపాదించి జీవితంలో కాస్త స్థిరపడ్డారు.

వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసింది సాయుధ పోరాటమే

(మొదటిపేజీ తరువాయి)

సభ నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగార న్నారు. వారి వారసత్వాన్ని ముందుకు తీసుకపోవడం కోసం సీపీఐ(ఎం) కృషి చేస్తోందని చెప్పారు. ఆ పోరాటం భూస్వాములకు, జాగీర్దార్లకు, నైజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిందని తెలిపారు. రావి నారాయణరెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి, భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట్ నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులు ఎంతో మంది నాయకత్వం వహించి తుపాకీ ఎక్కువ పెట్టి పోరాడారని వివరించారు. ఎర్రబోతు రామిరెడ్డి పదహారేండ్ల వయసులోనే కోర్టులో 'విప్లవం వర్ధిల్లాలి' అని నినాదం చేసిన గొప్ప పోరాటయోధుడని అన్నారు. వారిపై ఎలాంటి కేసులు లేకుండానే అనేక కుట్ర కేసులు పెట్టి జైల్లో నిర్బంధించి ఉరిశిక్ష వేశారని గుర్తు చేశారు. మునుగోడు మండలం పలివెల కొంపల్లి గ్రామాల్లో భూస్వాముల అరాచకత్వాలకు వ్యతిరేకంగా కొండవీటి గుర్నాథ్‌రెడ్డి, జగన్ రెడ్డితోపాటు వారి అన్నదమ్ములు ఊకొండి గ్రామానికి చెందిన ధర్మభిక్షం సహచర్యంతో రామిరెడ్డి అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నాయకుల పోరాట చరిత్రను గుర్తు చేశారు. ఈ సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, ఎర్రబోతు రామిరెడ్డి సతీమణి సక్కు బాయమ్మ కుమారుడు భాస్కర్‌రెడ్డి, పి.నర్సిరెడ్డి, కొండా అనురాధ, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, నాయకులు పోల సత్యనారాయణ, నలపరాజు సైదులు, బొల్లు రవీందర్, గుండాల యాదగిరి పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న కాలుష్యం



(మొదటిపేజీ తరువాయి)

చేయని వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, కాలుష్యం కారణంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు సోకుతాయని, ఈ వ్యాధులు ఉన్న వారికి లంగ్ క్యాన్సర్ సోకే అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు. తాము వంద మంది లంగ్ క్యాన్సర్ రోగులపై పరిశోధనలు జరిపా మని, వారిలో 30 శాతం మంది ధూమపానం చేయని వారేనని భువనేశ్వర్ లోని ఎయిమ్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సౌరవ్ మిత్రా తెలిపారు. 'కాలుష్యం అనేది మనకు తెలియకుండానే చంపేస్తుంది. సిగరెట్లు, చుట్టలు, ఇతర పొగాకు ఉత్పత్తుల కారణంగా జరిగే అనర్థాలకు సంబంధించి మన వద్ద సమాచారం ఉంది. కానీ ప్రజలు రోజూ పీల్చే కాలుష్య వాయువు ల గురించి విస్తృత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. ఆ కాలుష్య వాయువులు నేరుగా లంగ్ క్యాన్సర్‌కు కారణమవుతాయా, అయితే ఎంత మేరకు అనే విషయాలను తెలుసుకోవాల్సి ఉంది' అని వివరించారు.

50-70 సంవత్సరాల వయసున్న వారిలో...

1999లో దేశంలో లంగ్ క్యాన్సర్ రేటు ప్రతి లక్ష జనాభాకు 6.62 ఉంటే 2019 నాటికి అది 7.7కు పెరిగింది. మెట్రోపాలిటన్ నగరాలలో వచ్చే సంవత్సరం నాటికి కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని లాన్సెట్‌లో ప్రచురితమైన అధ్యయనం తెలిపింది. రాబోయే పది సంవత్సరా లలో పశ్చిమ దేశాలతో పోలిస్తే భారత్‌లో లంగ్ క్యాన్సర్ అనేక రెట్లు పెరుగుతుందని హెచ్చరించింది. లంగ్ క్యాన్సర్‌ను 50-70 సంవత్సరాల వయసున్న వారిలో ఎక్కువగా గుర్తిస్తున్నారు. మన దేశంలోని లంగ్ క్యాన్సర్ రోగులలో మూడింట రెండు వంతుల మంది పురుషులే. పురుషులలో 42.4 శాతం, మహిళలలో 14.2 శాతం మంది పొగాకును వినియోగిస్తున్నారు. పని ప్రదేశంలో గదుల లోపల పనిచేసే ప్రతి పది మంది పెద్దలలో ముగ్గురు పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

సెప్టెంబర్ 17 వారసులు కమ్యూనిస్టులే

(మొదటిపేజీ తరువాయి)

రైతాంగ పోరాటం వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి లోని గాంధీ పార్క్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం.కృపాసాగర్ సభకు అధ్యక్షత వహించారు.

ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. నిజాం, రజాకార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 3 వేల గ్రామాల్లో విస్తరించిందని తెలిపారు. ఈ పోరాటంలో వేలాది మంది వీరమరణం పొందారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమైన నాటి నుంచి పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, మరో ముగ్గురితో తొలి సమావేశం జరిగిందని, నిజాం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీగా 1941లో ఏర్పడిందని, ఎర్రజెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ రైతాంగం తిరుగుబాటు జరిగి ఉండకపోతే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారతదేశంలో విలీనమయ్యే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇది ఎర్రజెండా విజయమని, నాటి పోరాటం ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికీ అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓట్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17న చరిత్రలో ఏం జరిగింది.. దానికి ప్రాధాన్యత ఏమిటి, ఎందుకు ఇంత వివాదాస్పదమవుతున్నదో, ఇవన్నీ లోతుగా పరిశీలించాలని సూచించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రవి మాట్లాడుతూ.. బీజేపీ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే ప్రయత్నంలో కులవివక్షను కొనసాగించా లనే కుట్ర చేస్తున్నదని విమర్శించారు. పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ సభ్యులు జి.లక్ష్మణ్ ఆహ్వానితులను వేదిక పైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బంగారు నరసింహారావు, పి.మంగ, కొండలరావు, శ్రీనివాస్, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేజ్రీవాల్ రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

మనీశ్ సిసోడియా, రాఘవ్ చద్దా ఉదయం కలుసుకున్నారు. అలాగే సాయంత్రం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) భేటీ అయ్యింది. ఈ సమావేశంలో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై చర్చ జరిగినట్టు తెలిసింది. అలాగే పీఏసీ సభ్యులు ఒక్కొక్కరు తమ అభిప్రాయాలను కేజ్రీ వాల్‌కు తెలిపారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు కేజ్రీవాల్ నివాసంలో ఆప్ ఎమ్మెల్యేలు సమావేశమై ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఏకాభిప్రాయ అభ్యర్థి పేరును చర్చించనున్నారు.

నేడు (మంగళ వారం) శాసన సభాపక్ష సమావేశం ఉంటుందని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయం తీసుకుంటారని ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. అలాగే ఢిల్లీ మంత్రులు, పీఏసీ సభ్యుల అభిప్రాయాలను వ్యక్తిగతంగా కేజ్రీవాల్ తెలుసు కున్నారని చెప్పారు. మరోవైపు, కేజ్రీవాల్ జైలులో ఉన్న సమయంలో పార్టీ కీలక బాధ్యతలు నిర్వహిం చిన అతిషి ముఖ్యమంత్రి రేసులో ముందున్నారని ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ జైల్లో ఉన్న సమయంలో అన్నీ తానై పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ బాధ్యతలను అతిషి చక్కదిద్దారు. ప్రభుత్వంలోని మొత్తం 14 విభాగాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆమె, క్యాబినెట్ మంత్రుల్లో అత్యధిక విభాగాలను కూడా చూస్తున్నారు. విద్య, ఆర్థికం, ప్రణాళిక, పీడబ్ల్యూడీ, వాటర్, పవర్, పౌర సంబంధాలు వంటి కీలక శాఖలను అతిషి నిర్వహిస్తున్నారు. ఎడ్యుకేషన్ పై వేసిన స్టాండింగ్ కమిటీకి ఆమె చైర్‌పర్సన్‌గానూ పనిచేశారు. ఇదే సమయంలో అతిషితోపాటు సౌరభ్ భరద్వాజ్, కైలాశ్ గెహ్లాట్, గోపాల్ రాయ్, ఎంపీ రాఘవ్ చద్దా పేర్లను ఆప్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మనీష్ సిసోడియా కూడా కేజ్రీవాల్ బాటలోనే పయనిస్తున్నారు. ప్రజలు తన నిజాయితీని ఆమోదిస్తేనే తాను మళ్లీ ఉప ముఖ్యమంత్రిగా తిరిగి వస్తానంటూ తన నిర్ణయాన్ని ప్రకటించారు. గత శుక్రవారం బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్ ఆదివారం అనూహ్యంగా పార్టీ కార్యకర్తలు సమావేశంలో రాజీనామా ప్రకటన చేశారు. 48 గంటల్లో రాజీనామా చేస్తానన్నారు. సుప్రీంకోర్టు తనకు న్యాయం చేసిందని, ప్రజాకోర్టులోనూ న్యాయం జరిగిన తర్వాతే తిరిగి సీఎం సీట్లో కూర్చుంటానని చెప్పారు. ఈ ఏడాది చివరిలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఢిల్లీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

షాంఘైను తాకిన బెబింకా

వణుకుతున్న ఆర్థిక నగరం

- 75 ఏండ్ల తర్వాత తీవ్ర తుఫాన్ ఇదే

బీజింగ్ (చైనా) : చైనా ఆర్థిక నగరమైన షాంఘైను బెబింకా తుఫాను వణికిస్తోంది. సోమవారం ఉదయం 7.30గంటల సమయంలో షాంఘై నగరాన్ని తాకిన ఈ తుపాను కారణంగా అక్కడి జనజీవనం స్తంభించింది. ఏడున్నర దశాబ్దాల కాలంలో ఈ నగరాన్ని తాకిన తీవ్ర తుపాను ఇదేనని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గంటకు 151 కి.మీ. వేగంతో తుపాను షాంఘై నగరాన్ని తాకిందని స్థానిక మీడియా వెల్లడించింది. ఈ నగరాన్ని తుపాన్లు నేరుగా తాకడం అరుదు. 1949లో టైఫూన్ గ్లోరియా తర్వాత షాంఘైను



తాకిన తీవ్ర తుపాను ఇదే. ఈ కారణంగా ఆదివారం రాత్రి నుండి అక్కడి రెండు విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించా ల్సిన వందల విమానాలు రద్దయ్యాయి. పలు రైళ్లు కూడా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పలు పార్కులు, వినోద ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేశారు. షాంఘై డిస్నీ రిసార్ట్‌తో సహా నౌకలను రీకాల్ చేశారు. పర్యాటక ప్రదేశాలను ఆదివారం మూసివేశారు. తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తాయని చైనా వాతావరణ యంత్రాంగం ఆదివారం మధ్యాహ్నం టైఫూన్ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

హైనాన్ ప్రావిన్స్‌లో యాగి తుపాను

మరోవైపు చైనాలోని హైనాన్ ప్రావిన్స్‌ను యాగి తుపాను కకావికలం చేసింది. బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు కురవడంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సెల్‌ఫోనుల్లో చార్జింగ్ అయిపోవడంతో డిజిటల్ చెల్లింపులకు ప్రజలు నానాతంటాలు పడ్డారు. అంధకారంలో గడిపారు. కనీసం నిత్యావసర సరకులను కూడా కొనుగోలు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

మహిళా భద్రతపై ప్రజా చైతన్యం పెంచాలి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ: సమాజంలో మహిళల భద్రత, వారికి గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఎక్కడైనా.. ఎప్పుడైనా మహిళ అభద్రతకు లోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. "మన మహిళలు ఎన్ని అడ్డంకులొచ్చినా ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు. మన దేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతూనే ఉన్నారు. చాలా మార్పులు జరిగినా.. ఏండ్ల తరబడి పాతుకుపోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారాయి. సమాజంగా మనమంతా ఆత్మ పరిశీలన చేసుకొని పరిస్థితి మెరుగుకు ఏంచేయాలో ప్రశ్నించుకోవాల్సిన అవ సరముంది. మహిళలకు భద్రత, గౌరవం అనేది దేశ ప్రగతికి చాలా కీలకం. మహిళలకు రక్షణ, వారి మర్యాదను కాపాడుతామని మనందరం కలిసి బలమైన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే మన దేశానికి మాత హోదా ఇచ్చాం. మనం పుట్టిన ప్రదేశాన్ని తల్లిగా భావిస్తాం. మహిళలకు అత్యుత్తమ గౌరవం ఇచ్చే సంప్రదాయం ఇక్కడ ఉంది. మహిళలను దేవతలుగా పూజిస్తాం. ఒక వైపు దుష్ట సంహారం చేసే కాళీ, దుర్గగా.. మరోవైపు ఆశీర్వదించే లక్ష్మీ, సరస్వతిగా కొలుస్తాము. మహిళలు నిజమైన శక్తికి ప్రతిరూపాలు" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈ సారి షీ శక్తి కార్యక్రమం 'బ్రేకింగ్ బ్యారియర్స్' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన మహిళలు ఇందులో పాల్గొని వారి అనుభవాలను పంచుకోనున్నారు.

21న హైదరాబాద్‌లో ఏచూరి సంస్మరణ సభ

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్‌కుమార్‌గౌడ్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎం కోదండరాంతోపాటు ఇతర వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సంస్మరణ సభను జయప్రదం చేయా లని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, వామపక్ష మేధావులకు విజ్ఞప్తి చేశారు.

ఖైరతాబాద్ మహాగణపతి హుండీ ఆదాయం రూ.70 లక్షలు

- తొలిసారి సీసీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కింపు
- నేడు ఉదయం 7 గంటలకు శోభాయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ ఖైరతాబాద్ మహాగణపతి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో తొలిసారి చేపట్టిన హుండీల లెక్కింపులో రూ.70 లక్షలు ఉన్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. అలాగే హోర్డింగులు, ఇతర సంస్థల ప్రకటనల రూపంలో మరో రూ.40 లక్షలు సమకూరినట్టు తెలిపారు. అయితే గణపతి విగ్రహం వద్ద స్కానర్లు (గూగుల్ పే) ఏర్పాటు చేశారు. దాని ద్వారా వచ్చిన ఆదాయం ఇంకా తెలియాల్సి ఉంది. వచ్చే ఏడాది నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు సమాచారం.

మంగళవారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ప్రారంభం కానుంది. సోమవారం రాత్రి మహా హారతి కార్యక్రమం, కలశం పూజ నిర్వహించారు. అర్ధరాత్రి తర్వాత టస్కర్‌పైకి మహా గణపతిని ఎక్కించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం క్రేన్ దగ్గరికి ఖైరతాబాద్ గణపతిని తీసుకొచ్చి 1:30 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

నవచిత్రం



చంద్రహాస్, రిచా జోషి

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'రామ్ నగర్ బన్నీ'. విస్మయ శ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ చిత్ర టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

దర్శకుడు శ్రీనివాస్ మహత్ మాట్లాడుతూ,'ప్రభాకర్ నాకు మంచి మిత్రుడు. నేను చెప్పిన కథ నచ్చడంతో వాళ్ల అబ్బాయి చంద్రహాస్‌తో సినిమా చేయాలని ముందుకొచ్చారు. సినిమాను నేను అనుకున్న దానికంటే పెద్ద బడ్జెట్‌తో ఆయన నిర్మించారు. ఆయన నాతో ఒకటే చెప్పారు బాగా నవ్వుకోవాలి. ఫ్యామిలీ అంతా కలిసి చూడాలి. చంద్రహాస్ ఏదైనా పర్‌ఫార్మ్ చేయగలడు అనే పేరు తీసుకొచ్చే సినిమా కావాలి అన్నారు. అలా అన్ని ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులందరికీ నచ్చేలా చేశాం' అని చెప్పారు. 'ఈ సినిమా మీ ఫ్యామిలీ అందరికీ నచ్చుతుంది. మీ ఇంట్లో ఒకరు సినిమా చూశాక, నచ్చితే మిగతా అందరూ చూడండి. ఒక అమ్మగా చెబుతున్నా. మీరంతా మూవీని ఎంజాయ్ చేస్తారు' అని నిర్మాత మళయజ ప్రభాకర్ అన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ, 'చంద్రహాస్ మొదటి సినిమా సకుటుంబంగా ప్రేక్షకులు చూడాలని అనుకున్నాం. అందుకే మరో రెండు సినిమాలు ఉన్నా, ఈ సినిమానే ఫస్ట్ రిలీజ్ చేస్తున్నాం. ఇలాంటి సినిమాను మాకు ఇచ్చిన డైరెక్టర్ శ్రీనివాస్ మహత్‌కు థ్యాంక్స్. చంద్రహాస్ ఏం చేయగలడు అనేది ఈ సినిమా చూపిస్తుంది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి' అని తెలిపారు. హీరో చంద్రహాస్ మాట్లాడుతూ, 'టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. నాకు ఇంత మంచి మూవీ చేసే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ శ్రీనివాస్‌కి థ్యాంక్స్. మ్యూజిక్ మా మూవీకి మరో ఆకర్షణ అవుతుంది. ఇదొక కంప్లీట్ ఎంటర్‌టైనర్. ఈ సినిమాను ఏ భాషలో చూసినా సబ్ టైటిల్స్ వేస్తే చాలు ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాయి దుర్గ తేజ్

వరద బాధితులకు అండగా..

భారీ వర్షాలు, వరదలతో తెలంగాణలో ఎంతోమంది ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా నిలుస్తూ హీరో సాయి దుర్గతేజ్ తన వంతు సాయంగా ప్రకటించిన 10 లక్షల రూపాయల చెక్‌ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అందించారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడటం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణతో పాటు ఏపీలోనూ వరద బాధితుల సహాయార్థం 10 లక్షల రూపాయల విరాళాన్ని మంత్రి నారా లోకేష్‌కి అందజేశారు సాయి దుర్గతేజ్. అలాగే విజయవాడలోని అమ్మ అనాథాశ్రమాన్ని స్వయంగా సందర్శించి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయల విరాళం అందించి, తన గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు.

ప్రేక్షకులు మనస్ఫూర్తిగా నవ్వుకుంటున్నారు



శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియస్ థ్రిల్లర్ 'మత్తువదలరా2'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, హిలేరియస్ బ్లాక్ బస్టర్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన సక్సెస్ మీట్‌లో డైరెక్టర్స్ గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ, వివేక్ ఆత్రేయ, అనుదీప్, మహేష్ బాబు హాజరయ్యారు.

హీరో శ్రీసింహ మాట్లాడుతూ,'ప్రేక్షకులు సినిమాని చూసి హార్ట్‌ఫుల్‌గా నవ్వుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు.

'మా నిర్మాత చెర్రి, మా టీమ్ అంతా హ్యాపీగా ఉన్నారు. ఇది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా చేసిన సింహకి, సత్యకి థ్యాంక్స్' అని డైరెక్టర్ రితేష్ రానా చెప్పారు. యాక్టర్ సత్య మాట్లాడుతూ,'సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. పేరుతో పాటు సక్సెస్ వచ్చింది. అందరూ చాలా బాగా చేశానని అభినందిస్తున్నారు. ఈ సినిమాని ఇంత అద్భుతంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని తెలిపారు.

'ఈ సక్సెస్‌కి కారణమైన యూనిట్ అందరికీ కూడా థ్యాంక్స్. ఈ సినిమా బాగుందని మెసేజ్ పెట్టడంతో పాటు టికెట్లు దొరకట్లేదని మెసేజెస్ రావడం కూడా చాలా ఆనందాన్ని ఇచ్చింది. మల్టీప్లెక్స్‌లోను, సింగిల్స్ స్క్రీన్స్‌లోనూ సినిమా అద్భుతంగా ఆడుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు సినిమాని ఎంజాయ్ చేస్తున్నారు. ప్రేక్షకుల నవ్వులు చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. రితేష్ రానా చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. తనకి ఎంత కావాలో అంతే షూట్ చేస్తాడు. అలాంటి క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్ దొరకడం చాలా రేర్. కాలభైరవ తన మ్యూజిక్‌తో సినిమాని ఎలివేట్ చేశాడు. ఒక విజువల్ ఫీస్ట్‌లా ఈ సినిమాని తీశాడు డీవోపీ. ఆర్ట్ డైరెక్టర్ కూడా బ్యూటిఫుల్‌గా వర్క్ చేశారు. సత్య, సింహా కాంబినేషన్ అద్భుతంగా వర్కౌట్ అయింది' అని నిర్మాత చెర్రీ చెప్పారు.



కళింగ హిట్‌తో మరోసారి నిరూపించారు

'కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధ్రువ వాయు ఇప్పుడు 'కళింగ'తో హిట్టు కొట్టారు. దర్శకుడిగా, హీరోగా ఈ సినిమాతో అందరినీ ఆకట్టుకున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమా ఈనెల 13న విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. హీరో, దర్శకుడు ధ్రువ వాయు మాట్లాడుతూ, 'ఇప్పుడున్న పరిస్థితుల్లో నాలాంటి ఓ కొత్త వ్యక్తి వచ్చి సినిమాను తీయడం. హిట్టు కొట్టడం. హౌస్ ఫుల్స్ అవ్వడం అంటే మామూలు విషయం కాదు. మీడియా సపోర్ట్ వల్లే మా సినిమా ఇంత వరకు వచ్చింది. మౌత్ టాక్‌తో మా సినిమా అందరికీ మరింత చేరువ అవుతోంది. మా చిత్రంలోని విజువల్స్, అమ్మవారిని చూపించిన తీరు ఇలా.. ప్రతీ ఒక్క అంశం గురించి మాట్లాడుకుంటున్నారు. కంటెంట్ ఉంటే సినిమాను హిట్ చేస్తామని మరోసారి తెలుగు ప్రేక్షకులు నిరూపించారు' అని అన్నారు.

'ఈ సినిమాపై మా డైరెక్టర్‌కి ఉన్న నమ్మకమే ఇక్కడి వరకు తీసుకువచ్చింది. టెక్నికల్‌గా మూవీ అద్భుతంగా వచ్చిందని అందరూ ప్రశంసిస్తున్నారు' అని నిర్మాత దీప్తి కొండవీటి చెప్పారు. మరో నిర్మాత పృథ్వీ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని తెలిపారు.

కలి రిలీజ్‌కి రెడీ



ప్రిన్స్, నరేష్ అగస్త్య

యువ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు రచనతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ దీనికి నిర్మాత. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. కలి పాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

సీఎం పెళ్లాం



జయసుధ, సుమన్, ఇంద్రజ, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'సీఎం పెళ్లాం'.

ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. గడ్డం వెంకట రమణరెడ్డి దర్శకుడు.

త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది.

దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, 'రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తూనే ఆలోచింపజేస్తుంది. 'ఒకే ఒక్కడు' సినిమాలో ఒక్క రోజు ముఖ్యమంత్రి కావడం చూశాం. మా మూవీలో సీఎం పెళ్లాం సమాజానికి మంచి చేసేందుకు ముందుకొస్తే ఎలా ఉంటుందనేది చూపిస్తున్నాం' అని తెలిపారు.

'దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి ఒక మంచి స్క్రిప్ట్ వినిపించారు. వెంటనే మూవీ స్టార్ట్ చేశాం. రాజకీయ నేపథ్యంతో సాగే సినిమా ఇది. మహిళా సాధికారత గురించి కూడా కంటెంట్ ఉంటుంది' అని నిర్మాత బొల్లా రామకృష్ణ చెప్పారు.

సుమన్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో నేను పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ చేశాను. రొటీన్‌కు భిన్నమైన పాత్రలో కనిపిస్తా. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. డైరెక్టర్ వెంకటరమణారెడ్డి పూర్తి స్క్రిప్ట్‌తో సినిమా చేశారు' అని అన్నారు.

'సుమన్‌తో ఎన్నో మూవీస్ చేశాను. ఇందులో సీఎం భార్య పాత్రలో నటించాను. ఈ పాత్రను నేను చేయగలను అని నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు గడ్డం వెంకటరమణరెడ్డికి థ్యాంక్స్. ఇదొక ప్రత్యేకమైన సినిమా. మంచి సందేశాన్ని ఇస్తుంది' అని నటి ఇంద్రజ అన్నారు.

దేశానికి మార్క్సిస్టులే దిక్సూచి

తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- వెట్టి నుంచి విముక్తి కల్పించిందీ వారే : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి
- సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దేశ రాజకీయాలకు మార్క్సిస్టు పార్టీ దిక్సూచి అని, తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో మల్లారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను బలిదానం చేసి జాగిర్దారులు, భూస్వాముల వద్ద ఉన్న సుమారు 10 లక్షల ఎకరాల భూములను లాక్కుని పేదలకు పంచారని గుర్తుచేశారు. 3500 గ్రామాలను వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించారని తెలిపారు. సాయుధ పోరాటం వెట్టిచాకిరీ, దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమమని, తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు దోపిడీ, పీడనకు గురయ్యారని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ.. మతం పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. నాటి పోరాటస్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

లౌకిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం సీపీఐ(ఎం) రాజీ లేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ జరిగే ఉద్యమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, బి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, ప్రవీణ్, యాదగిరి, యాదవరెడ్డి, నాయకులు రాజయ్య, అశోక్, కృష్ణ, మహేష్, భూషణం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామ్‌సాంగ్‌పై చర్యలు తీసుకోవాలి

- తమిళనాడు ప్రభుత్వానికి సీఐటీయూ విజ్ఞప్తి
- శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లో కొనసాగుతున్న సమ్మె
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శితో సహా అనేక మంది కార్మికుల అరెస్టు



న్యూఢిల్లీ : జీతాల పెంపు, ఇతర డిమాండ్లతో తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో సామ్‌సాంగ్ ఇండియా ప్లాంట్‌లో కార్మికుల సమ్మె కొనసాగుతోంది. సమ్మె సోమవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. అయినా సామ్‌సాంగ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉండటంతో కాంచీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సోమవారం కార్మికులు నిరసన ప్రదర్శనకు ప్రణాళిక రచించారు. దీనిని అడ్డుకోవడానికి కార్మికులను జిల్లా శివారుల్లో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్మికులు ఆందోళనకు దిగడంతో వందకు పైగా కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. అలాగే కార్మికులకు అండగా ఉంటూ వారి సమ్మెకు సంఘీభావం తెలిపిన సీఐటీయూ తమిళనాడు ప్రధాన కార్యదర్శి ఇ.ముత్తుకుమార్‌ను కూడా సంస్థ కార్యాలయంలోనే ముందు జాగ్రత్తగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ చర్యను సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. అక్రమంగా అరెస్టు చేసిన ముత్తుకుమార్‌ను, కార్మికులను తక్షణమే విడుదల చేయాలని డిమండ్ చేసింది. అలాగే కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న సామ్‌సంగ్‌పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ జోక్యం చేసుకోవాలని కోరింది. చట్టబద్ధమైన ప్రజాస్వామిక హక్కుల ద్వారా నిరసన తెలుపుతున్న కార్మికులపైకి పోలీసులను ప్రతీకారపూరితంగా ప్రేరేపించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. మన దేశంలో ఏ బహుళజాతి విదేశీ సంస్థ కూడా మన జాతీయ చట్టాలను ఉల్లంఘించడానికి అనుమతించకూడదని తెలిపింది. అరెస్టు చేసిన కార్మికులను బేషరతుగా విడుదల చేయాలని, కార్మికుల చట్టబద్ధమైన హక్కులను రక్షణ కల్పించాలని కోరింది. అలాగే. సమ్మె చేస్తున్న సామ్‌సాంగ్ కార్మికులకు మద్దతుగా, సంఘీభావంగా మంగళ, బుధవారాల్లో గేట్, వర్క్‌ప్లేస్ స్థాయి సమావేశాలను నిర్వహించాలని తమ అన్ని యూనిట్లకు సీఐటీయూ పిలుపునిచ్చింది.ప్లాంట్‌లోని మొత్తం కార్మికులు 1723 మంది ఉండగా వీరిలో దాదాపు 90 శాతం మంది ఈ సమ్మెలో భాగస్వామ్యమయ్యారు. అయితే నో యూనియన్ పాలసీతో కార్మికుల ప్రజాస్వామ్య హక్కులన్నింటినీ కాలరాయడంలోనూ ప్రపంచంలోనే ముందుఉండే సామ్‌సంగ్ ఈ సమ్మె పట్ల కూడా అదే వైఖరితో ఉంది. కనీసం కార్మికులను చర్చలకు కూడా ఆహ్వానించలేదు. అలాగే ట్రేడ్ యూనియన్ చట్టం 1926, పరిశ్రమల వివాదల పరిష్కారాల చట్టం 1947తో సహా ఇంటర్నేషనల్ లేబర్ స్టాండర్డ్ (ఐఎల్ఎస్), ఐఎల్ఓ కన్వెన్షన్స్ నంబర్ 87, 98లను సామ్‌సంగ్ యథేచ్ఛగా ఉల్లంఘిస్తోంది. కార్మికులతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి సామ్‌సాంగ్ యాజమాన్యం విముఖత ప్రదర్శిస్తోంది. తమిళనాడులోని ప్లాంట్‌లో గృహోపకరణాలను సామ్‌సాంగ్ ఉత్పత్తి చేస్తోంది. సామ్‌సాంగ్ వార్షిక ఆదాయం 12 బిలియన్ల డాలర్లలో మూడో వంతును భారత్‌లోని ప్లాంట్ల నుంచే ఆర్జిస్తోంది. అయితే భారత్‌లోని కార్మికులపై వివక్ష ప్రదర్శిస్తోంది. ఇక్కడ కార్మికులు తీవ్ర పని ఒత్తిడికి లోనవుతారు. సుదీర్ఘ పనిగంటలలతో పాటు రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, టివి వంటి ప్రతి ఉత్పత్తిని 10 నుంచి 15 సెక్లన్లలోనే పూర్తి చేయాలి. సియోల్‌లోని సామ్‌సాంగ్ కార్మికులు సగటును రూ. 4.5 లక్షల నుంచి 6 లక్షల వరకూ ఆదాయాన్ని పొందుతుంటే భారత్‌లోని సామ్‌సాంగ్ కార్మికులు నెలకు కేవలం రూ. 20 వేల నుంచి 25 వేల వరకూ పొందుతున్నారు. సామ్‌సాంగ్ చర్యలను సీఐటీయూ తీవ్రంగా విమర్శించింది.

ఆటలు



ఫైనల్‌కు భారత్

సెమీస్‌లో కొరియాపై ఘన విజయం

వరుసగా రెండోసారి టైటిల్ పోరుకు హర్మన్‌ప్రీత్ సేన

హులున్‌బుయిర్(చైనా) : ఆసియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోకి భారత్ వరుసగా రెండోసారి ప్రవేశించింది. సోమవారం కొరియాతో జరిగిన సెమీఫైనల్లో భారత్ 4-1గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో హర్మన్‌ప్రీత్ సేన అజేయంగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం కొరియాపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన టీమిండియా.. ఆటగాళ్ల ధాటికి కొరియా డిఫెన్స్ కకావికలం అయింది. ఆరంభం నుంచి ప్రత్యర్థిని వణికించిన టీమిండియా.. అదే ఊపులో కొరియాకు చెక్ పెట్టింది. గురువారం జరిగే టైటిల్ పోరులో ఆతిథ్య చైనాతో హర్మన్‌ప్రీత్ సింగ్ బృందం తలపడనుంది. దీంతో ఒలింపిక్స్‌లో వరుసగా రెండో కాంస్యంతో నయా చరిత్ర సృష్టించిన భారత జట్టు మరో టైటిల్‌కు చేరువైంది. తొలుత ఉత్తమ్ సింగ్ 13వ నిమిషంలో మొదటి గోల్ అందించాడు. దీంతో తొలి క్వార్టర్ ముగిసేసరికి భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్(19, 45వ నిమిషంలో) రెండు గోల్స్‌తో ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఆ తర్వాత కొరియా ఆటగాళ్ల గోల్ కోసం ఎంత ప్రయత్నించినా భారత డిఫెన్స్, గోల్‌కీపర్ వాళ్ల ఆటలు సాగనివ్వలేదు. జమన్ ప్రీత్ సింగ్(32 నిమిషంలో) మరో గోల్ కొట్టడంతో కొరియా ఆశలకు తెరపడింది. ఈ మ్యాచ్‌లో భారత డిఫెండర్లు అద్భుతంగా రాణించారు. ఫార్వర్డ్‌లో అర్జీత్ సింగ్ మెరిసాడు. కొరియా తరఫున ఏకైక గోల్ మూడో క్వార్టర్‌లో నమోదైంది.

షూటౌట్‌లో పాకిస్తాన్‌కు చైనా చెక్..

ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య చైనా అదరగొట్టింది. ఈ టోర్నీ చరిత్రలో తొలిసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం జరిగిన సెమీఫైనల్లో మూడుసార్లు చాంపియన్ పాకిస్థాన్‌ను షూటౌట్‌లో చిత్తుచేసింది. ఆట ఆరంభం నుంచి పాక్ జట్టుకు ముచ్చెమటలు పట్టించిన చైనా ఆటగాళ్లు 1-1తో స్కోర్ సమం చేశారు. ఆ తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లోనూ చైనా ఆటగాళ్లు అద్భుతం చేశారు. 2-0తో ఆధిపత్యం కనబరిచి పాక్‌ను సాగనంపారు. పాకిస్తాన్‌కు ఐదుసార్లు పెనాల్టీ కార్నర్‌ల ద్వారా గోల్ కొట్టేందుకు అవకాశం లభించినా.. చైనా డిఫెన్స్ చిత్తుచేసింది. 37వ ని.లో అహ్మద్ నదీమ్ ఒక గోల్ కొట్టగా.. చైనా తరఫున ఏకైక గోల్‌ను 18వ ని.లో డ్రాగ్‌ఫికర్ యువాన్లిక్ చేశాడు. చైనా గోల్ కీపర్ సై యు వాంగ్ జట్టుకు అడ్డుగోడలా నిలిచి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో చైనా తొలిసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. పాకిస్తాన్, కొరియా జట్ల మధ్య కాంస్య పతకం పోరు జరగనుంది.

ఉమ్మడి జిల్లాల జట్లను తొలగించడం అన్యాయం

హెచ్‌సీఏ అండర్-19 ఎంపిక పోటీల్లో జిల్లా సంఘాల నిరసన

హైదరాబాద్ : హెచ్‌సీఏ అండర్-19 పోటీల్లో గ్రామీణ జిల్లాల క్రీడాకారులకు అవకాశం లేకుండా ఉమ్మడి జిల్లాల జట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించడంపై 8 జిల్లాలకు చెందిన క్రికెట్ సంఘాల అధ్యక్షులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని అజీజ్‌నగర్‌లోని న్యూమదీస్ క్రీడా మైదానంలో జరుగుతున్న పోటీలను అడ్డుకుని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అధ్యక్షులు వి. ఆగం రావు, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి కోదాటి ప్రదీప్, ఖమ్మం జిల్లా కార్యదర్శి చెకూరి వెంకటేశ్వరరావు, వరంగల్ జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, మహబూబ్‌నగర్ కార్యదర్శి యం. రాజశేఖర్, మెదక్ జిల్లా కార్యదర్శి ఏ రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. లీగ్ పోటీల్లో ఎంతో మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన బ్యాట్‌మెన్లు చేసిన సెంచరీలను, బౌలర్లు తీసిన వికెట్ల ప్రతిభను తొక్కేయడం అన్యాయమని వాపోయారు. ప్రతిఏటా జిల్లాల జట్లకు అవకాశం కల్పించేవారనీ, ఈసారి పూర్తిగా విస్మరించారని చెప్పారు. హైదరాబాదర్ పరిసర సిటీ క్రీడాకారులకే లబ్ది చేకూరేలా కేవలం ఆరు జట్లనే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. గ్రామీణ జిల్లాల క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాన్ని గట్టిగా వ్యతిరేకించారు. హెచ్‌సీఏ తీరు అడుగడుగునా ఎండగడతామని హెచ్చరించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

మహీంద్రాఇ కొత్త ఎల్‌సివి వీరో

- ప్రారంభ ధర రూ.7.99 లక్షలు

ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా లిమిటెడ్ కొత్తగా తేలికపాటి వాణిజ్య వాహనం (ఎల్‌సివి)లో వీరోను విడుదల చేసింది. డీజిల్, సిఎన్‌జిలో మూడు రకాల వేరియంట్లను సోమవారం ఆవిష్కరించింది. వీటి ధరల శ్రేణిని రూ.7.99 లక్షల నుంచి రూ.9.56 లక్షలుగా నిర్ణయించింది. ఈ సందర్భంగా మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ నక్రా మాట్లాడుతూ.. డ్రైవర్లకు ఇది అత్యంత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎల్‌సివి ఎయిర్ బ్యాగ్, ఎసి, సహా మొబైల్ సర్జింగ్, 26.03 సెంటీమీటర్ల స్మార్ట్ డిస్‌ప్లే, రివర్స్ పార్కింగ్ కెమెరా, ఉంటుందన్నారు.

డ్రైవర్ అలసిపోయినప్పుడు నిద్రించడానికి పోల్డేబుల్ సీట్‌ను డిజైన్ చేశామన్నారు. 1600 కిలోల పేలోడ్ సామర్థ్యం కలిగిన ఈ వాహనంలో డీజిల్ వేరియంట్ లీటర్‌కు 18.4 కిలోమీటర్లు, సిఎన్‌జి 19.2 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుందన్నారు. ఇందులో విద్యుత్ వాహన వేరియంట్‌ను కూడా అందుబాటులోకి తేనున్నామన్నారు. వీరోను ముఖ్యంగా పట్టణ ప్రాంత రవాణకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇది తమ కంపెనీ వాహన అమ్మకాలను మరింత పెంచనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఎఫ్‌డి ప్లాన్

హైదరాబాద్ : ప్రభుత్వ రంగ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ఖాతాదారుల నుంచి డిపాజిట్లను ఆకర్షించడానికి కొత్త ప్లాన్‌ను ఆవిష్కరించింది. 333 రోజుల కాలపరిమితితో యూనియన్ సమృద్ధి స్కీంను ప్రవేశపెట్టింది. ఇందులో కనీసంగా రూ.1,000 నుంచి రూ.3 కోట్ల లోపు డిపాజిట్ చేయడానికి వీలుంది. ఈ స్కీంపై సాధారణ ప్రజలకు 7.40 శాతం వార్షిక వడ్డీని చెల్లించనుంది. సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.15 శాతం వడ్డీని అందిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ తెలిపింది. ఎఫ్‌డి కాలపరిమితి ముగియక ముందే ఉపసంహరించుకోవడానికి వీలుంది. అయితే మధ్యంతరంగా ఎఫ్‌డిని ఉపసంహరించుకుంటే ఒక్క శాతం వడ్డీని తగ్గించుకోని చెల్లించనుంది. తమ అన్ని శాఖల్లోనూ సమృద్ధి స్కీం పథకం అందుబాటులో ఉంటుందని ఆ బ్యాంక్ తెలిపింది.

కాంగ్రెస్ నుంచి సీపీఐ(ఎం)లో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం ఆరో వార్డు సినిమా టాకీస్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బుట్టి చందుకు.. ఆ పార్టీ విధానాలు నచ్చక .. సోమవారం సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి చందుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం చేర్యాల పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బోయిని మల్లేశం అధ్యక్షతన జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడారు. పెట్టుబడిదారులు, బడా బూర్జువా కార్పొరేటు వ్యవస్థ, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం అలుపెరగకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అని చెప్పారు.

కార్మికులు, రైతులు, పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజల కష్టాలను దూరం చేయడం కోసం మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అనుసరిస్తూ పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వారిని తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు సీతారామ ప్రాజెక్ట్‌లో పడి..

- ఇద్దరు బాలురు మృతి



నవతెలంగాణ-సత్తుపల్లిరూరల్

ప్రమాదవశాత్తు సీతారామ ప్రాజెక్టులో పడి ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో సోమవారం జరిగింది. సోమవారం పాఠశాలలకు సెలవుదినం కావడంతో.. గ్రామానికి చెందిన పామర్తి కిషోర్, సుజాత కొడుకు శశాంక్ గౌడ్(10).. మడిపల్లి శ్రీను,దేవీల కొడుకు జితేంద్ర కుమార్(12)తో పాటు మరో బాలుడు శరణ్ ముగ్గురు కలసి గ్రామానికి దగ్గరలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాల్వ గట్టుకు ఆడుకోవడానికి వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు శశాంక్, జితేంద్ర కాల్వలో పడ్డారు. వెంటనే శరణ్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలిపాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు కాలువ దగ్గరికి వెళ్లి ఆ పిల్లలిద్దర్నీ బయటకు తీసి.. చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ ఇద్దరు బాలురు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కాగా, జితేంద్ర కుమార్ 4వ తరగతి, శశాంక్ 2వ తరగతి చదువుతున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

డీసీఎం చక్రాల కింద పడి బాలుడు మృతి

- రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఘటన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఆగి ఉన్న డీసీఎం వద్ద మూడేండ్ల బాలుడు ఆడుకుంటుండగా.. దాన్ని గమనించని తండ్రి.. డీసీఎం ముందుకు తీసుకొని వెళ్లడంతో చక్రాల కింద పడి బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూల్ జిల్లాకు చెందిన కృష్ణ కొంతకాలం కిందట తన కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం వచ్చి రాజేంద్రనగర్‌లోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. ఆయన స్థానికంగా సిమెంట్ ఇటుకలు తయారీ చేసే పరిశ్రమలో డీసీఎం నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే సోమవారం ఇటుక బట్టీల వద్ద డీసీఎం కింద అతని కుమారుడు విగ్నేష్(3) ఆడుకుంటున్నాడు. ఇది గమనించని తండ్రి డీసీఎం స్టార్ట్ చేసి ముందుకు వెళ్లడంతో అతని కుమారుడు చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. క్షణంలో జరిగిన ఈ ఘటనలో తన కొడుకును చనిపోవడంతో కృష్ణ కన్నీరు మున్నీరుగా రోధించాడు. బాలుడు డీసీఎం చక్రాల కింద ఆడుకుంటున్న విషయం తండ్రి గమనించకపోవడంతో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శిలీంధ్ర రహిత 'పల్లి'

- ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో అధిక సాగు
- అఫ్లోటాక్సిన్ శిలీంధ్ర రహిత వేరుశనగ దిగుబడి
- క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే పల్లి నూనె
- పాలెం పరిశోధనల ఫలితంగా వచ్చే ఏడాది సాగులోకి..



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పాలెం వ్యవసాయ పరిశోధనాలయంలో మరో కొత్త వంగడం రాబోతుంది. అధిక దిగుబడినిచ్చే వేరుశనగ విత్తనాల వంగడం వచ్చే ఏడాది రైతులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని పాలెం వ్యవసాయ పరిశోధన అధికారులు తెలియజేశారు. దీని పేరు అఫ్లోటాక్సిన్ శిలీంధ్ర రహిత వేరుశనగ వంగడం. ఇది దేశంలో ఎక్కడా లేదు. ఈ వేరుశనగ దిగుబడి ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోనే సాగవుతుంది. ఇప్పటికే క్రాసింగ్ పూర్తయి అధిక దిగుబడినిచ్చే వేరుశనగ విత్తనాలను మరో ఏడాదిలో రైతులకు అందుబాటులోకి తేబోతున్నారు. దేశంలో కాన్సర్ విజృంభిస్తున్న సమయంలో ఇలాంటి శిలీంధ్ర రహిత వంగడాలు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. వరి, జొన్న, ఆముధం, పెసర, కంది వంటి పంటల్లో అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను సిద్ధం చేసిన శాస్త్రవేత్తలు ఇప్పుడు వేరుశనగలో మరో అడుగు వేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వేరుశనగ పంట ఎక్కువగా ఎర్ర, తువ్వ ఇసుక నేలల్లో సాగు అవుతుంది. రబీలో ఆరుతడి పంటగా వేరుశనగను ఇక్కడ అధికంగా సాగు చేస్తారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలోనే రబీలో 1.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తారు. వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో సాగుచేసి దిగుబడి ఇచ్చే వేరుశనగను పరీక్షలకు పంపారు. ఇక్కడ వచ్చే దిగుబడిలో అఫ్లోటాక్సిన్ శిలీంధ్ర రహితంగా ఉందని తేలింది. ఇటువంటి వేరుశనగ నూనె వాడితే క్యాన్సర్ వంటి భయంకర రోగాలు వచ్చే అవకాశాలు లేవని నిపుణులు చెబుతున్నారు. మూడు జిల్లాల నుంచి 523 శాంపిల్స్ ఇక్రిసాట్ వారు తీసుకెళ్లి శిలీంధ్ర రహిత వంగడంగా గుర్తించారు. ఇదే క్రమంలో శిలీంధ్ర రహిత వేరుశనగను అధిక దిగుబడి ఇచ్చే వంగడంగా మార్చాలని పాలెం శాస్త్రవేత్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏడాదిపాటు శ్రమించి శిలీంధ్ర రహిత వంగడంతో పాటు అధిక దిగుబడి ఇచ్చే సంకర జాతి విత్తనాలను తయారు చేశారు. దీనిని ప్రయోగాత్మకంగా పంట వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు. ఇక్కడ విజయవంతం అయితే రైతులకు పంపిణీ చేసే అవకాశాలున్నాయి. మూడేండ్లుగా శాస్త్రవేతలు ఇదే పనిలో ఉన్నారు. పరీక్షలు విజయవంతం అయ్యి రైతు సాగు చేసేందుకు విత్తనాలు వస్తే.. అధిక దిగుబడి నాణ్యమైన విత్తనాలతో పాటు క్యాన్సర్ వంటి అతి భయంకర వ్యాధుల నివారణకు దోహదం చేయనుంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వరి, పత్తి తర్వాత అత్యధికంగా సాగయ్యేది వేరుశనగ పంట. దీన్ని ఖరీఫ్‌తో పాటు యాసంగిలో సైతం సాగు చేస్తారు. ఆహార పంటలైన జొన్న, పెసర, కందితో పాటు వాణిజ్యపంటగా వేరుశనగను సాగు చేస్తారు. వేరుశనగ దిగుబడి సమయంలో భూమి నుంచి తీయడానికి ఎక్కువ శ్రమించాల్సి ఉండేది.

ఇప్పుడు యంత్రాలు అందుబాటులోకొచ్చాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఎర్రనేల, తువ్వ, ఇసుక నేలలు ఎక్కువగా ఉన్నాయి. బోరు బావులు, రిజర్వాయర్లు, చెరువుల ద్వారా నీటిని అందించి వేరుశనగను సాగుచేస్తున్నారు. ఈ ప్రాంత భౌతిక పరిస్థితులు వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల నాణ్యమైన దిగుబడి రానుంది. అందుకే పాలెం పరిశోధనాలయంలో సాగు దిగుబడి, నాణ్యమైన వంగడాల ఉత్పత్తి తదితర అనేక అంశాలపై ఇక్కడ పరిశోధనలు జరుగుతున్నాయి.

మేలైన విత్తనాల ఎంపికలోనే సగం విజయం

రైతులు మేలు రకమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంలోనే సగం విజయముంటుంది. ముఖ్యంగా శిలీంధ్రం లేని వేరుశనగ సాగు ఆరోగ్యదాయకం. ప్రతి ఏటా మేలో విత్తన మేళా పెడతాం. రైతులు నేరుగా వచ్చి తమకు అవసరమైన విత్తనాలను తీసుకెళ్లవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ క్షేత్రంలో తీర్చుకోవచ్చు. ఒకసారి వేరుశనగ వంగడం ఉపయోగిస్తే.. మూడేండ్ల పాటు రైతులు పండించిన విత్తనాలనే సాగుకు ఉపయోగించుకోవచ్చు. అధిక వర్షాలు, వరదలు వస్తే.. నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి. ఏఓలను అడిగి సలహాలు తీసుకోవాలి. ముఖ్యంగా ఎరువులు, విత్తనాల వాడకం విషయంలో సొంతంగా, ఏజెన్సీ వ్యాపారులు చెప్పినట్టు చేయొద్దు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి.

-మల్లారెడ్డి- ఏడిఆర్- పాలెం, నాగర్‌కర్నూల్ జిల్లా

ములుగు నియోజకవర్గంలో తొలి కంటైనర్ పాఠశాల

- నేడు ప్రారంభించనున్న మంత్రి సీతక్క
- ఇప్పటికే సేవలందిస్తున్న కంటైనర్ ఆస్పత్రి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో తొలి కంటైనర్ స్కూల్ అందుబాటులోకి రానుంది. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని కన్నాయిగూడెం మండలం కాంతనపల్లి ఆవాస గ్రామమైన బంగారుపల్లిలో కంటైనర్ ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేశారు. దానిని మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రారంభించనున్నారు. ప్రస్తుతం అక్కడ గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్థకు చేరుకున్నది. అటవీ ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయ్ మండలంలో కంటైనర్ ఆస్పత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటైనర్ పాఠశాలను ప్రారంభిస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉండనున్నది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు.

అటవీ ప్రాంతంతో నిబంధనలు సడలించాలి- సీతక్క

స్థానిక ప్రజల అభివృద్ధి కోసం అటవీ నిబంధనలు సరళతరం చేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ ఆవాస గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయలను కల్పించేందుకు అనుగుణంగా అటవీ చట్టంలో మార్పులు చేయాలని కోరారు. తాగునీటికి అవసరమైన పైపులు, విద్యుత్ లైన్లు, రహదారులు, ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు అటవీ నిబంధనలు ఆటకంగా మారాయని వాపోయారు. మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం నిబంధనలను సరళతరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం నిబంధనలను సడలించకపోవడం శోచనీయమన్నారు. అటవీ ప్రాంతాల్లోని ఎస్టీ ఆవాసాలకు తాగు నీటిని సరఫరా చేసేందుకు సోలార్ విద్యుత్‌ను వినియోగించాల్సి వస్తున్నదన్నారు. కనీసం విద్యా, వైద్య సేవలు ఆదివాసీలకు అందేలా అటవీ చట్టంలో తగిన మార్పులు చేయాలని కేంద్రానికి సీతక్క విజ్ఞప్తి చేశారు.

రేపే జమ్మూకాశ్మీర్‌లో తొలి దశ ఎన్నికలు

- బహుళ అంచెల భద్రతా ఏర్పాట్లు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం తొలి దశ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. బహుళ అంచెల భద్రతాను ఏర్పట్లు చేస్తున్నట్లు కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వికె బిర్ది సోమవారం మీడియాకు తెలిపారు. బహుళస్థాయి భద్రతలో భాగంగా సెంట్రల్ ఆర్మ్‌డ్ పారామిలటరీ ఫోర్సెస్ (సిఎపిఎఫ్), జమ్మూకాశ్మీర్ ఆర్మ్‌డ్ పోలీసులు, జమ్మూకాశ్మీర్ పోలీసులను మోహరిస్తామని చెప్పారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, నిర్భయ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. జమ్మూకాశ్మీర్‌లో 10 ఏళ్ల తరువాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన తరువాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 18, ఈ నెల 25న, అక్టోబర్ 1న మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ఏఐఎఫ్‌టీవో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టీవో) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఏఐఎఫ్‌టీవో జాతీయ సాధారణ కౌన్సిల్ సమావేశాలు ఉత్తరప్రదేశ్‌లో లక్నోలో సోమవారం జరిగాయి. ఆ సంఘం ఎన్నికల్లో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన 2021 నుంచి 2024 వరకు ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో యూపీఎస్‌ను ప్రవేశపెట్టిందనీ, దాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేదాకా దేశంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఏకంచేసి పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020)లోనూ తగు మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ, నిధులు కేటాయించాలంటూ కేంద్రంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులు బి గీత, ముఖ్య సలహాదారు ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మహిళా కార్యదర్శులు కె త్రివేణిదేవి, జి విజయలక్ష్మి, ఆనందరెడ్డి, రామేశ్వర్, రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులుగా చెన్నయ్య

ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులుగా పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, సెక్రెటరీ జనరల్‌గా గోలి పద్మ, జాతీయ కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.

గాజా దాడుల్లో 20మంది మృతి

- ఇజ్రాయిల్ రక్షణ మంత్రి మార్పు ?

గాజా : గాజాలోని నుస్రత్ శరణార్థ శిబిరంలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో పదిమంది మరణించారు. అల్ మావసిలోని బేకరీలో మరో ఐదుగురు చనిపోయారు. జిటూన్, షేక్ రాడ్వాన్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడుల్లో మరో పది మంది చనిపోయారు. వీరిలో పిల్లలు కూడా వున్నారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో వాయవ్య జెరికోలోని మురజాత్ ప్రాంతంలో స్కూలుపై సెటిలర్లు జరిపిన దాడిలో విద్యార్థులు, టీచర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇదిలావుండగా, గత నవంబరులో గాజాలో మరణించిన ముగ్గురు ఇజ్రాయిల్ బందీలు తమ వైమానిక దాడుల్లోనే చనిపోయారని ఇజ్రాయిల్ మిలటరీ అంగీకరించింది. నెలల తరబడి ఈ వార్తను తిరస్కరిస్తూ వచ్చిన సైన్యం తమ దాడుల్లో వారు చనిపోయి వుండడానికి అత్యధిక అవకాశాలు వున్నాయని ఇప్పుడు అంగీకరించింది. గత 11 మాసాలుగా కొనసాగుతున్న భీకరమైన ఈ దాడుల్లో 41,226మంది మరణించగా, 95,413మంది గాయపడ్డారు.

గాజాలో మొదటి దశ పోలియో వ్యాక్సిన్ 90శాతం పిల్లలకు అందిందని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ ప్రకటించింది. సెప్టెంబరు చివరి నాటికల్లా రెండో డోస్ ఇవ్వాలన్నది తమ లక్ష్యమని ఐక్యరాజ్య సమితి అధికారి ఫిలిప్ లాజారిన్ ఎక్స్‌లో పెట్టిన పోస్టులో పేర్కొన్నారు. గత 12 రోజులుగా జరుగుతున్న పోలియో వ్యాక్సినేషన్ ప్రచారంలో 400మందికి పైగా పాలస్తీనియన్లు మరణించగా, 900మందికి పైగా గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు.

లెబనాన్‌పై దాడి విషయంలో రక్షణ మంత్రి పట్ల గుర్రుగా వున్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తక్షణమే ఆయనను మార్చాలని భావిస్తున్నారు. ఈ మేరకు ఇజ్రాయల్ మీడియా వార్తా కథనాలు ఇచ్చింది. ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్‌గాలంట్‌ను డిస్మిస్ చేసి ఆ స్థానంలో నేషనల్ యూనిటీ పార్టీ చైర్మన్ గైడన్ సార్‌ను నియమించాలని నెతన్యాహు భావిస్తున్నారు. ప్రస్తుత సమయంలో లెబనాన్‌పై పెద్ద ఎత్తున దాడి వద్దని గాలంట్ అంటున్నారు. ఈ విషయంతో సహా ఇంకా ఇతర పలు అంశాలపై ఇరువురి మధ్య గొడవ తలెత్తినట్లు మీడియా వార్తలు తెలిపాయి. కాగా గాలంట్ పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదు కానీ ఆయన స్థానంలో వేరే వారి నియామకపు వార్తలను నెతన్యాహు కార్యాలయం ఖండించింది.

ఆకేరు ఆక్రోశం.. మున్నేరు ఉక్రోషం

వరద కారణాలు అన్వేషిస్తున్న అధికారులు

- ఒకే ప్రాంతంలో కేంద్రీకరించి కురిసిన వర్షాలు
- ఆకేరు సామర్థ్యానికి రెట్టింపు స్థాయిలో ఉధృతి
- ఆ ప్రభావం మున్నేరుపై పడటం ఓ ముఖ్య కారణం
- మున్నేరుపై రెండేండ్ల క్రితం నిర్మించిన చెక్‌డ్యామ్‌తో బ్యాక్‌వాటర్ ఎఫెక్ట్
- రెండు మీటర్ల మేర పెరిగిన నీటిమట్టం..

సెప్టెంబర్ 1, 2024 ఖమ్మం నగరానికి ఓ చేదు జ్ఞాపకం. 80 ఏండ్లలో ఎప్పుడూ లేని విధంగా ఆ రోజు మున్నేరు ఉప్పొంగింది. ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం రూరల్ మండలాన్ని ముంచెత్తింది. ఈ విపత్తుకు ప్రధాన కారణాలేంటి? రెండేండ్లుగా మున్నేరు ఎందుకు ఉగ్రరూపం దాల్చుతోంది.. దీన్ని ఎదుర్కోవడం ఎలా..? మున్నేరు ముంపు వెనుక కారణాలపై అధికారులు అన్వేషణ మొదలుపెట్టారు.





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల ఒకటో తేదీ, గతేడాది జులై 27వ తేదీన మున్నేరు ఉప్పొంగి ఖమ్మం నగరంతో పాటు సరిహద్దు ఖమ్మం రూరల్ మండలంలోని ఏటి పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. 80 ఏండ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబర్ 1న ఖమ్మం పరిసరాలు ముంపునకు గురయ్యాయి. దీని ప్రభావంతో ఖమ్మం నగరంతో పాటు పాలేరు నియోజకవర్గంలోని 20 కాలనీలకు చెందిన సుమారు 9000 కుటుంబాలు, ఆకేరు పరిసరాలతో కలుపుకుంటే మొత్తంగా 15వేల కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. ఈ వరదలకు రూ.300 కోట్లకు పైగా ప్రభుత్వ ప్రయివేటు ఆస్తులు నీటిపాలయ్యాయని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. వరదల వల్ల ఒక్కో కుటుంబానికి రూ.2నుంచి 5లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆకేరు పోటెత్తడంతో దాని ప్రభావం మున్నేరుపై పడింది. తద్వారా మున్నేరు ఖమ్మం పరిసరాల్లో 32.6 అడుగుల ఎత్తుకు పైగా ప్రవహించడంతో తీరని నష్టం చోటుచేసుకుంది. ఈ వరదలకు అసలు కారణాలేంటో తెలుసుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గతేడాది జులై 27వ తేదీన 107.600 హై ఫ్లడ్ లెవల్ (హెచ్‌ఎఫ్‌ఎల్) నమోదు కాగా, ఈ ఏడాది 111.670 మ్యాక్సిమమ్ ఫ్లడ్ లెవల్ (ఎంఎఫ్‌ఎల్) నమోదవడం గమనార్హం.

ఆకేరు ఆక్రోశం

ప్రాథమిక అంచనాల ప్రకారం మున్నేరు ముంపునకు ఆకేరు పరివాహకంలో కేంద్రీకృతమై కురిసిన వర్షాలే కారణమని తెలుస్తోంది. వరంగల్ సమీపంలోని వర్ధన్నపేట పరిసరాల నుంచి మొదలయ్యే ఆకేరు.. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద మున్నేరులో కలుస్తుంది. ఆకేరు పరిసరాల్లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1న 45 సెం.మీ వర్షపాతం నమోదైంది. తద్వారా ఆకేరు గరిష్ట నీటి సామర్థ్యం 2.8 లక్షల క్యూసెక్కులు కాగా మొన్న రెట్టింపు స్థాయిలో 4 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించింది. అనేక చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయి. ఆ నీరంతా మున్నేరులో కలవడంతో నదీ సామర్థ్యానికి మించి 32.6 అడుగులకు పైగా ఎత్తుతో మున్నేరు ప్రవహించింది. ఖమ్మం సరిహద్దుల్లోని మున్నేరు పరిసరాల్లో గత పదేండ్లలో నిర్మించిన ప్రభుత్వ, ప్రయివేటు అక్రమ నిర్మాణాలే వరద బీభత్సానికి కారణమని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. దీనికి సంబంధించిన రిపోర్టును ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలుస్తోంది.

ప్రకాశ్‌నగర్ చెక్‌డ్యామే కారణం..!

రెండేండ్ల నుంచి మున్నేరు వరదలకు పరివాహక ప్రాంతాలు ముంపునకు గురవడానికి ప్రధానంగా ప్రకాశ్‌నగర్ వద్ద నిర్మించిన చెక్‌డ్యామే కారణమని అధికారులు రిపోర్టులో పేర్కొన్నట్టు సమాచారం. ఈ చెక్‌డ్యామ్‌కు తోడు మరికొన్ని ప్రయివేటు అక్రమ నిర్మాణాల కారణంగా వరద నీరు వెనక్కు తన్ని మున్నేరు పరిసరాలు ముంపునకు గురవుతున్నాయని రిపోర్టులో పేర్కొన్నారని తెలిసింది. ఈ చెక్‌డ్యామ్ ప్రభావంతో మొన్నటి వరదలకు బ్యాక్‌వాటర్ రెండు మీటర్లకు పైగా వెనక్కు తన్నిందని సంబంధిత శాఖ అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో 2021 బీఆర్ఎస్ హయాంలో రూ.8 కోట్ల వ్యయంతో 8 ఫీట్ల ఎత్తుతో నిర్మించిన ఈ చెక్‌డ్యామ్‌ను తొలగించడమో లేదంటే ఎత్తు తగ్గించడమో చేయాలని నిర్ధారించినట్టు సమాచారం. ఇప్పటికే వరద ప్రభావంతో ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి దెబ్బతిన్నది. ఖమ్మం నగరంలో మూడు బ్రిడ్జీలు ఒకే ఎత్తుతో ఉండగా ఈ చెక్ డ్యామ్ ప్రభావంతోనే ప్రకాశ్‌నగర్ బ్రిడ్జికి ముప్పు వాటిల్లిందని అధికారులు నిర్ధారించారు. ఆర్నెళ్ల పాటు ఈ వంతెనపై రాకపోకలను నిషేధించి రిపేర్ పనులు చేపడుతున్నారు.

భవిష్యత్తులో ఈ ప్రభావం మరికొన్ని బ్రిడ్జీలపై పడే ఆస్కారం ఉండటంతో ఈ చెక్‌డ్యామ్‌ను తొలగించడంతో పాటు బఫర్‌జోన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రయివేటు నిర్మాణాలైన ఫంక్షన్‌హాల్స్, అపార్టుమెంట్లు, కాలేజీలు, చర్చీలు, ఆలయాలు, శ్మశానాలు వంటి వాటిపై సైతం చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించినట్టు సమాచారం.

ఆర్‌సీసీ వాల్ ఎత్తు, విస్తరణపైనా అధ్యయనం

గతేడాది వరదలను దృష్టిలో పెట్టుకుని మున్నేరుకు ఇరువైపులా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల్లో 17 కి.మీ మేర 31 ఫీట్ల ఎత్తుతో రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ధారించారు. దీనికి రూ.650 కోట్లు కూడా మంజూరు చేశారు. టెండర్లు పూర్తయ్యి పనులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే ఈసారి వరద 31 ఫీట్లకు పైగా రావడంతో భవిష్యత్తు వందేండ్ల నగర విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మించే ఈ రిటైనింగ్ వాల్‌పై నీటిపారుదల శాఖ మరోసారి సమీక్ష చేస్తోంది. వాల్ ఎత్తు పెంచడంతో పాటు గోడగోడకు మధ్య గతంలో 300 మీటర్ల విస్తీర్ణం పెట్టారు. దాన్ని మరింతగా విస్తరించాలనే దిశగా చర్చిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరదల పరిశీలనకు వచ్చిన సమయంలో ఇంజనీర్ల అధ్యయనం తర్వాత ఆర్‌సీసీ వాల్ ఎత్తు, విడ్త్ పెంపుపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ఒకవేళ ఆర్‌సీసీ వాల్ ఎత్తు పెంచితే బ్రిడ్జీలపై ప్రభావం పడే ఆస్కారం ఉన్న నేపథ్యంలో ఇంజినీర్లు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చిస్తున్నారు.